19-10Pg1FKV.qxd:19-10Pg1FKV.qxd 1/1/02 7:46 AM Page 1


ఆదివారం
నీ సౌరంభం తప్పక వేదికే

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 258 పేజీలు: 16 వెల: 8.00



నేటి నుంచి మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన 2లో

ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా? 5లో







## పోలీసులకు బాదుడు అలవాటా?




### ఘాటుగా విమర్శించిన హైకోర్టు

### ఓ పిటిషనర్ ఇప్పటికి నడవలేక పోతున్నాడని వ్యాఖ్య

### పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని సలహా

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పౌరులను అక్రమంగా నిర్బంధించి చితకబాదటం పోలీసులకు అలవాటుగా మారిందని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. న్యాయస్థానం లా న్యూస్ బులిటిన్ నేడు తెలిపిన సమాచారాన్ని అనుసరించి 2018లో పోలీసులు కొడితే పిటీషనర్ ఇప్పటికీ నడవలేని స్థితిలో ఉన్నారని న్యాయస్థానం వెల్లడించింది. కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన జయపాల్ యాదవ్‌ను కర్నూలు సిసీఎస్ పోలీసులు చితకబాదారని న్యాయస్థానం పేర్కొంది. ఎటువంటి కేసు అయినప్పటికి పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేందుకు వీల్లేదందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టులో పనిచేసే ఓ డ్రైవర్‌పై మంగళగిరి సిఐ తాజాగా దాడి చేశారని,గుంటూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా తాము జోక్యం చేసుకుంటే ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశారని గుర్తు చేసింది. కేసు నమోదుకు జిల్లా ఎస్పీని పిలిపించి మాట్లాడాల్సి వచ్చిందని పేర్కొంది. డీజీపీతో మాట్లాడాక ఈ కేసులో దర్యాప్తు అధికారిని నియమించి,దాడికి పాల్పడిన సిఐని వీఆర్‌కు పంపారని తెలిపింది. పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది తనను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జయపాల్ యాదవ్ 2016లో పోలీసులకు ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసి యేళ్లు గడుస్తున్నా సకాలంలో తుది నివేదిక దాఖలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. తన ముందు విచారణకు హాజరుకావాలని ఆదేశించాక కర్నూలుజిల్లా ఎస్పీ, సీసీఎస్ సిఐ దిగువ కోర్టులో ఈ ఏడాది అక్టోబర్ 14న తుది నివేదిక దాఖలు చేశారని ఆక్షేపించింది. ఆ నివేదికప్రతిని జయపాల్ యాదవ్‌కు >>2

# ఉద్యోగులకు వచ్చే నెల డిఎ



### శుభవార్త తెలిపిన సిఎం చంద్రబాబు

### ఉద్యోగనేతలతో చర్చల్లో ఒక డిఎ ఇచ్చేందుకు అంగీకారం

### ప్రతి నెల రూ.160 కోట్ల అదనపు భారం

### ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతి: సిఎం

**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** దీపావళి పండుగ వేళ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ కానుక అందించింది. నవంబరు 1 నుంచి పెంచిన డీఏ చెల్లించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు, మంత్రివర్గ ఉపసంఘంతో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. దీనికి ప్రతీ నెలా రూ.160 కోట్ల వ్యయం అవుతుందని సీఎం వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసులకు సరెండర్ లీవుల్లో ఒక ఇంస్టాల్ మెంట్ క్లియర్ చేస్తాం. 2 విడతల్లో ఈ చెల్లింపులు చేస్తాం. ఈ ఏడాది నవంబరులో ఒక విడత, 2026 జనవరిలో మరో విడతను చెల్లిస్తాం. 1 సరెండర్ లీవ్ చెల్లింపుల నిమిత్తం రూ.210 కోట్లు వ్యయం అవుతుంది. ఉద్యోగుల హెల్త్ కార్డు పూర్తి స్థాయిలో అమల్లో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. దీన్ని 60 రోజుల్లోగా పూర్తి చేసేలా కెబినెట్ సబ్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ రిటైర్మెంట్ వరకు వినియోగించుకునే అవకాశం కల్పిస్తాం. చైల్డ్ కేర్ లీవ్స్ వినియోగంలో వయోపరిమితి లేదు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు క్లియర్ చేస్తాం. ఉద్యోగ సంఘాల భవనాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ మాఫీ చేస్తాం. ఉద్యోగుల అందరి గౌరవాన్ని మరింత పెంచేలా కొన్ని నామన్ క్లేచర్లను రీ డెజిగ్నేట్ చేస్తాం అని స్పష్టం చేశారు.

**గత పాలనలో ఉద్యోగులూ బాధితులే**

"గత వ్యవస్థలో రాష్ట్రంతో పాటు ఉద్యోగులు కూడా బాధితులుగా మారారు. కనీసం ఉద్యోగులు తమ అభిప్రాయాలను కూడా చెప్పుకోలేని పరిస్థితిని గత పాలకులు కల్పించారు. ఉద్యోగుల బాధలు నాకు అర్థం అయ్యాయి. విధ్వంసాన్ని పూడ్చేందుకు 20 ఏళ్లు పడుతుందని చెప్పాను. ప్రతీ నెలా 1 తేదీనే ఉద్యోగులకు వేతనం చెల్లిస్తున్నాం, పెన్షన్ చెల్లింపులు చేస్తున్నాంరూ. రూ.15,921 కోట్ల బకాయిలు ఉద్యోగులకు క్లియర్ చేశాం. గతంలో పెట్టిన బకాయిలను రూ.23,556 కోట్లను సిస్టంలో అప్ లోడ్ చేశాం. రూ.9,371 కోట్ల పాత స్కీమ్‌లకు యూసీలు ఇచ్చాం. సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తున్నాం. ఉద్యోగులకు మరింత సంక్షేమం అందివ్వాలన్న మనసు కూటమి ప్రభుత్వానికి ఉంది. మా ప్రభుత్వం ఉద్యోగులతో కలిసి పని చేస్తుంది. వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం. పీఆర్సీ విషయం నాకు వదిలిపెట్టమని ఉద్యోగులకు చెప్పాను. ఉద్యోగ సంఘాల సమస్యలపై కేబినెట్ సబ్ కమిటీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలపై నిర్ణయం తీసుకుంటాం. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఉండాలనే ప్రభుత్వ ప్రయత్నం. ఇందులో ఉద్యోగులు కూడా భాగస్వాములే. గుంతలు పడిన రోడ్లు ఇతర రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుంతల మయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో గుంతలు పూడ్చి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాం. దీపావళికి ఉద్యోగులకు శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో భేటీ అయ్యాను. రాష్ట్రానికి ప్రధాన రథచక్రాలు ఉద్యోగులే. 16 నెలలుగా అందిస్తున్న సుపరిపాలన ద్వారా మాత్రమే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తు న్నాయి. ఆర్టీసీ సహా కొన్ని శాఖల ఉద్యోగులు అందిస్తున్న సేవలు అద్వితీయంగా ఉన్నాయి. మళ్లీ ఈ రాష్ట్రం వెనుకబడకూడదనే ధ్యేయంతో పని చేస్తున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఉద్యోగులూ భాగస్వాములే**

"గత పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములుగా ఉన్న ఉద్యోగులందరికీ ఎక్కడా ఇబ్బంది కలుగ కూడదనే ప్రయత్నం చేస్తున్నాం. ఆర్థిక అంశాలపై ఎలాంటి దాపరికం లేదు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞం చేస్తున్నాం. ఉద్యోగులతో కలిసే >>2



## పిజి వైద్యవిద్యలో కొత్తగా 106 సీట్లు

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, అక్టోబరు18, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నా యని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. కిందటేడాది >>2

## ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

### మళ్లీ భారీ వర్ష సూచన

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాత వార్తప్రతి నిధి:** ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో వచ్చే మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం.. ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.ఇది ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ దక్షి ణ మధ్య బంగాళాఖాతం,పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుం డముగా బలపడే అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారఆదివారం శ్రీకా కుళం, విజయనగరం,కోనసీమ, తూర్పుగో దావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్న మయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడు గులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతాజిల్లాల్లో కొన్నిచోట్ల తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం >>2

# 359 'రూర్బన్' పంచాయతీలు



### పంచాయతీ కార్యదర్శుల్లో ఇక నాలుగంచెల వ్యవస్థ

### కార్యదర్శుల పోస్టులు పిడిఒగా మార్పు

### ఉద్యోగుల సర్వీసుల్లోనూ భారీ మార్పులు

### డిప్యూటీ సిఎం పవన్ ప్రతిపాదనలు అమలుకు సిద్ధం

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏపీ ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. పంచాయతీ కార్యదర్శుల్లో ప్రస్తుతం ఉన్న ఆరంచెల వ్యవస్థను నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేయనున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ది చేస్తామని వెల్లడించారు.గ్రామాలను అభివృద్ది చేసే సందర్భంగా వాటి పరిధి విస్తరణ, పలు సదుపాయాలకు కల్పన తదితరంశాలపై ప్రణాళిక బద్ద వ్యవహరిస్తామని వెల్లడించారు. ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల్లో నాలుగు అంచెల వ్యవస్థగా మార్పు చేసే అంశాన్ని విశ్లేషణాత్మక వివరించారు.ఆయన ప్రతిపాదన సీఎం ఆమోదం తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని 26 జిల్లాల జిల్లా పంచాయతీ అధికారుల నుంచి సమగ్ర సమాచారాన్ని కూడా ఇప్పటికే ప్రభుత్వానికి చేరినట్లు సమాచారం, వచ్చే వారంలో దీనికి సంబంధించిన తుది ఉత్తర్వులు వెలువడనున్నాయని సమాచారం. నూతన వ్యవస్థలో గ్రామీణ స్థాయిలో అర్బన్ స్థాయి కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా పరిగణిస్తారు. వీటిని రూర్బన్ (రూరల్, అర్బన్ – ఆర్ అర్బన్) పంచాయతీలుగా నిర్దేశించారు. ఈ పంచాయతీల కార్యదర్శిని రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా (ఆర్‌యుడిఒ) పిలుస్తారు. ప్రస్తుతం ఎ గ్రేడ్ పంచాయతీ కార్యదర్శులను ఆర్‌యుడిఒగా నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలంటే పది వేల జనాభాపైన ఉండి మండల పరిధిలో అత్యధిక ఆదాయం కలిగి ఉండాలి. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 359 పంచాయతీలను ఇప్పటికే గుర్తించారు. ఈ పంచాయతీల కార్యదర్శులు గెజిటెడ్ హోదా కలిగి ఉంటారు. డిప్యూటీ ఎంపిడిఒలను కూడాఈ పంచాయతీలకు కార్యదర్శులుగా నియమించడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల్లో నాలుగు స్థాయిలో కార్యదర్శులుగా పనిచేస్తున్నారు.వీరితోపాటు ఆరేళ్ల క్రితం సచివాలయాల్లో ఎంపిక అయిన పం చాయతీ కార్యదర్శులను ఐదు, ఆరు కేటగిరిలో ఉంచారు. ఆరో కేటగిరి కార్యదర్శి చాలా సచి వాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్‌గా కంప్యూటర్‌కు సంబంధించిన అంశాల్లో వినియోగిస్తున్నారు. మొత్తం ఆరెంచల వ్యవస్థను నాలుగు అంచెలుగా మారుస్తున్నారు.

**రద్దు కానున్న క్లస్టర్ విధానం:** ఈ మార్పులతో ఇప్పటి వరకు ఉన్న గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానం రద్దు కానుంది. ప్రస్తుతం ఉన్న 7,244 క్లస్టర్ పంచాయతీల విధానాన్ని రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా ఏర్పాటు >>2



## పండుగలా ధాన్యం సేకరణ

### మంత్రి నాదెండ్ల

**విజయవాడ, అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో శనివారం మంత్రి అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గత >>2




## బ్రహ్మోస్ కదిలితే పాక్ మసి

### దాయాది ప్రతి అంగుళం మన క్షిపణి రేంజ్‌లోనే

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ హెచ్చరిక

**లక్నో, అక్టోబరు 18:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ మిస్సైల్ పరిధిలోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ >>2

# ఓ కుటుంబం కులబహిష్కరణ!

### కట్టుబాట్లు తప్పి కుమారునికి పెళ్లి నిశ్చయించారని కులపెద్దల ఆగ్రహం

### జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధిత ఎంబిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్

**ఉరవకొండ, అక్టోబరు 18 ప్రభాతవార్త:** సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతూ ప్రపంచమే ఒక కుగ్రామంగా మారుతున్న ఈరోజుల్లో ఉరవకొండలో జరిగిన అనాగరిక, అమానుష ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. విద్యావంతుడైన తన కుమారుడికి మంచి చదువుకున్న అమ్మాయిను చూసి పెళ్లి చేయాలని ఆ తండ్రి నిర్ణయించి నిశ్చితార్థం చేయడమే నేరమైంది. ఉన్న ఊరు, కట్టుబాట్ల మేరకు కాకుండా బయటి ఊరికి వెళ్లి ఎలా వివాహాన్ని నిశ్చంచావంటూ సదరు కుటుంబాన్ని కుల పెద్దలు కులం నుంచి 12 సంవత్సరాలు బహిష్కరించడం సంచలనం రేకెత్తిస్తోంది. ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముంటున్న మాజీ వార్డు సభ్యులు, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ కుటుంబానికి జరిగిన అన్యాయం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితుడు తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను సైతం ఆశ్రయించడం ఆసక్తికరంగా మారింది. బాధిత జోగి వెంకటేష్ తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసముండే వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జోగి వెంకటేష్ ఎంసీఏ వరకు చదివిన తన కుమారుడికి కర్నాటక రాష్ట్రంలోని స్థిరంగా ఉండే కుటుంబంలో చదువుకున్న అమ్మాయితో వివాహం చేయడానికి నిశ్చయించారు. ఈ విషయం కులంలోని పెద్దలకు నచ్చకపోవడంతో నీవు కట్టుబాట్లు తప్పి మన గుంపులో అమ్మాయిను కాకుండా వేరే గుంపులోని సంబంధాలు కలుపుకోకూడదంటూ కులం నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఖంగుతిన్న బాధిత జోగి వెంకటేష్ నేను మన కులానికి చెందిన అమ్మాయితోనే నా కుమారుడికి పెళ్లి చేయాలనుకోవడం ఎలా తప్పవుతుందని పెద్ద మనుషులను ప్రశ్నించారు. దీంతో పెద్ద మనుషులు ఉద్యాల గ్రామంలో గత నెల 17న పంచాయతీ పెట్టి నీవు అక్కడికి రావాలని ఆదేశించగా ఆయన అక్కడికి పలువురు పెద్ద మనుషులతో కలిసి వెళ్లగా వివాహ నిశ్చయ తాంబూలాల సమయంలో తన వెంట వచ్చిన కుటుంబాలు సైతం కట్టుబాట్లు తప్పాయంటూ వారినుండి 1,200 రూపాయలు చొప్పున తప్పు కట్టించుకున్నారు. ఎవరూ తప్పు చేయకున్నా కేవలం తన వెంట వచ్చినందుకు తప్పు ఎలా వసూళు చేస్తారని తాను ప్రశ్నించగా నీవు పెళ్లి చేయాలని నిర్ణయించిన కుటుంబం జోగి కులం అని ఎలా నిరూ పిస్తావని చెప్పారని దీంతో >>2

## నాగార్జునసాగర్‌లో గవర్నర్ నజీర్ పర్యటన

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబరు 18:** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శనివారం కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ ను సందర్శించారు.వీరి రాక సందర్భంగా స్థానికంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ముందుగా వీరు స్థానికంగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్లే గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చేరుకోగానే వీరికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా >>2

19-10pg2exHMNWJQE.qxd:19-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:36 AM Page 1



## నేటి నుంచి 24 వరకు

# మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన

### ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం

### సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్‌షోలకు హాజరు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ దేశాల్లో పర్యటిస్తూ ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటిస్తూ వచ్చిన ఆయన కీలక పెట్టుబడులను సైతం సాధించగలిగారు. ఇక తాజాగా మరోసారి విదేశీ పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించబోతున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాం లో పాల్గొనాల్సిందిగా ఇటీవలే ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమీషనర్ పిలిప్ గ్రీన్ ఏపీ మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం పంపించారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా గవర్నమెంట్ ,స్పెషల్ విజిట్ ప్రోగ్రాంలో భాగస్వామ్యం కావాల్సిందిగా నారా లోకేష్ పంపిన ఆహ్వానంలో పేర్కొంది. దీంతో,రేపటి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించి. వివిధ యూనివర్సిటీలను సందర్శించనున్నారు. ఏపీ విద్యాశాఖమంత్రి...ఆయా యూనివర్సిటీల్లో ఆధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేయనున్నారు. మరోవైపు,వచ్చే నెల అంటే నవంబరు 14,15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా నిర్వహించే సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్‌షోలో పాల్గొననున్నారు. కూటమి సర్కార్ ఏర్పడిన తర్వాత విద్యాశాఖలో కీలక మార్పులు చేసిన మంత్రి నారా లోకేష్ ఈ పర్యటన తర్వాత మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అంశం ఉందనే చర్చ సాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం.



సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రం అందిస్తున్న కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

## అమీన్ పీర్ దర్గా ఉర్సుమహోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

### ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

**విజయవాడ,అక్టోబరు18, ప్రభాతవార్తప్రతినిధి:** కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హాజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో అమీన్‌పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీఖాన్,బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## హోంమంత్రి, టిటిడి ఉద్యోగుల పేరుతో భక్తులకు బురిడీ

**సేవాటిక్కెట్లు ఇప్పిస్తానని రూ.4.10లక్షలు మోసం**

**తిరుమల,అక్టోబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు, సేవా టిక్కెట్లు ఇప్పిస్తానని హోంమంత్రి,టిటిడి ఉద్యోగుల పేరుతో భక్తులను దళారీ మోసం చేస్తున్నాడు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడి నుండి ఏకంగా 4.10లక్షలు రూపాయలు గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా వసూలుచేసి ఆ తరువాత సెల్‌ఫోన్ స్విచ్చాప్ చేసేసి పరారయ్యాడని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీవారి సేవా టిక్కెట్లు ఇప్పి స్తానని దళారీ అశోక్ తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన బజ్రంగ్ ఆమన్‌గోయల్‌ను దళారీ నమ్మించాడు. నిజమేనని నమ్మిన గోయాల్ అతనికి అడిగిన 4.10లక్షలు రూపాయలు నగదును పంపాడు. చివరకు దర్శనాలు చేయించకపోగా సేవా టిక్కెట్లు ఇప్పించలేదు. దీంతో మోసపోయామని గ్రహించి టిటిడి విజిలెన్స్ వింగ్‌కు ఫిర్యాదు చేశాడు. విజిలెన్స్ ఫిర్యాదుతో తిరుమల వన్ టౌన్ పోలీసులు కేసునమోదు చేశారు. ఇలాంటి దళారీల పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి తెలిపింది.

# 359 'రూర్బన్' పంచాయతీలు

>> చేస్తారు. గ్రామ పంచాయతీలకు గ్రేడింగ్ విధానం కొత్తగా తీసుకొస్తున్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న రూర్బన్ పంచాయతీలకు రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా గ్రేడ్1 కార్యదర్శులను నియమిస్తారు. రూర్బన్ పంచాయతీలు కాకుండా మిగిలిన పంచాయతీలను మూడు గ్రేడులుగా పునర్వర్గీకరణ చేస్తారు. ఈ మేరకు పంచాయతీల్లోని ఉద్యోగులు, అధికారుల పోస్టుల అప్‌గ్రేడేషన్, పునర్వ్యవస్థీకరణకు జిల్లాల నుంచి ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదనలు స్వీకరించింది. ఆయా పోస్టులకు ప్రత్యేక స్కేల్స్ నిర్ణయించింది. అదనపు ఆర్థిక భారం లేకుండా అధికారుల పేర్లు, హోదాను మార్పు చేయనున్నారు. ఇక మీదట పంచాయతీ సెక్రటరీ పోస్టు పేరును పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (పిడిఒ)గా మార్చనున్నట్లు సమాచారం.

జూనియర్ అసిస్టెంట్ పోస్టుల అప్‌గ్రేడేషన్‌లో భాగంగా 1,097 సాంక్షన్డ్ స్ట్రెంగ్త్ నుండి 359 జూనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్‌కమ్‌బిల్ కలెక్టర్ పోస్టులను సీనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ఉద్యోగోన్నతి కల్పించి రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు ఉద్యోన్నతులకు శిక్షణ తప్పనిసరి చేసింది. ఇందులో భాగంగా ఇంటర్‌కేడర్ ఉద్యోగోన్నతులకు రెండు వారాల సంస్థాగత శిక్షణ, ఒక సంవత్సరం ఆన్‌జాబ్ శిక్షణ అవసరమని నిర్ణయించింది. వేతన స్కేలు మార్పు లేకుండా మినిస్టీరియల్ సిబ్బందికి ఫీల్డ్ అనుభవం, ఎగ్జిక్యూటివ్ సిబ్బందికి ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ ఇస్తారు. కొత్తగా డిప్యూటీ ఎంపిడిఒలను ఎంపిక చేయనున్నారు. ఇందులో భాగంగా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు ఫౌండేషన్ శిక్షణ పూర్తయిన తర్వాత కనీసం మూడు సంవత్సరాల పాటు రూర్బన్ పంచాయతీల్లో పిడిఒలుగా సేవలందించాలని, గ్రామ పంచాయతీల పర్యవేక్షణలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వీరు పాటుపడాలని నిర్ణయించారు. పంచాయతీల్లో డెడికేటెడ్ ఐటి విభాగం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సర్‌ప్లస్ డిజిటల్ అసిస్టెంట్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బందిని ఉపయోగించి గ్రామ పంచాయతీ రికార్డులను, పరిపాలనా ప్రక్రియలను డిజిటలైజ్ చేయిస్తారు. వర్క్‌ఫ్లో ఆటోమేషన్, రియల్‌టైమ్ పర్యవేక్షణకు ఒక డెడికేటెడ్ ఐటి విభాగాన్ని ఏర్పాటు చేయడానికి డిజిటల్ అసిస్టెంట్ల సేవలను వినియోగించుకుంటారు. కొత్త విధానం ప్రకారం గ్రామ జనాభా, ఆదాయానికి తగ్గ సిబ్బంది అందుబాటులో ఉండేలా పంచాయతీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించనున్నారు. వార్షికాదాయం ఆధారంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వర్గీకరించిన క్లస్టర్ విధానానికి స్వస్తి పలికారు. కొత్త విధానంలో మొత్తం పంచాయతీలను స్పెషల్‌తోపాటు మరో మూడు గ్రేడ్లుగా విభజించనున్నారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారి పీడీఓగా పేరు మార్చుతున్నారు. కొత్త విధానంలో ప్రజలకు మెరుగైన సేవలతో పాటు సిబ్బందికి ఎప్పటికప్పుడు పదోన్నతులు లభించనున్నాయి.వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 7 వేల 244 క్లస్టర్ల స్థానంలో 13 వేల 351 గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా పని చేసేందుకు వీలుగా చేసిన ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించడంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. కొత్త వ్యవస్థలో మొత్తం 13 వేల 351 మంది కార్యదర్శులు ఉంటారు. స్పెషల్ గ్రేడ్ పంచాయతీల్లో 359, ప్రథమ గ్రేడ్ పంచాయతీల్లో 3 వేల 82, ద్వితీయ గ్రేడ్ పంచాయతీల్లో 3వేల 163, తృతీయ గ్రేడ్ పంచాయతీల్లో 6 వేల 747 మంది సిబ్బంది ఉంటారు. వీరికి అనుబంధంగా స్పెషల్ గ్రేడ్‌లో 18 మంది, ప్రథమ గ్రేడ్‌లో 17 మంది, ద్వితీయ గ్రేడ్‌లో 8 మంది, తృతీయ గ్రేడ్‌లో ఆరుగురు సిబ్బంది సేవలందిస్తారు.

10 వేలకు పైగా జనాభా, కోటి రూపాయల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ విభాగంలో చేర్చనున్నారు. అలాగే 5 వేలకు పైగా జనాభా కలిగిన గిరిజన ప్రాంతం కూడా స్పెషల్ గ్రేడ్ కిందికే రానుంది. 3 వేల నుంచి10 వేల లోపు జనాభా ఉండి, 30 లక్షల నుంచి కోటి వార్షిక ఆదాయం ఉండే మండల కేంద్రంలోని పంచాయతీని ప్రథమ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. 2 వేల 500 నుంచి 5 వేల జనాభా ఉండే మండల కేంద్ర గిరిజన పంచాయతీనీఈ కేటగిరీలోకే చేర్చనున్నారు. 2 నుంచి 3 వేలలోపు జనాభా ఉండే పంచాయతీని, 15 వందల నుంచి 2 వేల 500 లోపు జనాభా ఉండే గిరిజన పంచాయతీని ద్వితీయ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. ఇక 2 వేల లోపు జనాభా కలిగిన పంచాయతీలు, 15 వందల లోపు జనాభా కలిగిన గిరిజన పంచాయతీలను తృతీయ గ్రేడ్ కేటగిరీలోకి చేర్చనున్నారు.స్పెషల్, గ్రేడ్1 పంచాయతీలను పట్టణ తరహా సేవలందించే రూర్బన్ వ్యవస్థగా తీర్చిదిద్దనున్నారు. వీటిలో పురపాలక తరహాలో పరిపాలన, గ్రామీణ ప్రణాళిక, ప్రజారోగ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, ఇంజినీరింగ్ విభాగాలు ఏర్పాటు చేస్తారు. పురపాలక తరహాలోనే ఇళ్లు, భవనాల నిర్మాణానికి అనుమతులు, అక్రమ నిర్మాణాల నియంత్రణకు పంచాయతీల్లో కంట్రీ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రణాళిక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గ్రేడ్1 పంచాయతీల్లో పనిచేస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనశ్రేణి పెంపుతోపాటు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్యాడర్‌లో పదోన్నతి కల్పించనున్నారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు. వీరితో పాటు 359 మంది జూనియర్ అసిస్టెంట్‌కమ్ బిల్ కలెక్టర్ల శ్రేణిని పెంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించనున్నారు. మినిస్టీరియల్, క్షేత్రస్థాయి సిబ్బంది పోస్టుల మధ్య పరస్పర ఉద్యోగోన్నతులకు అవకాశం కల్పించనున్నారు.

## రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతి

### పరిశీలిస్తామని హామీ ఇచ్చిన సీఎం

**అనంతపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త బ్యూరో:** ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు శనివారంమంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి, రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టమని కోరారు. జర్నలిస్టుగా 20 ఏళ్ల అనుభవం ఉండి, 58 సంవత్సరాలు పూర్తి చేసినవారు రాష్ట్రంలో 500 మందికి మించి ఉండరని తెలిపారు. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి పెద్ద ఆర్థిక భారం ఉండదని చెప్పారు. దేశంలో 19 రాష్ట్రాలలో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రిటైర్ అయిన జర్నలిస్టుల పరిస్థితిని, ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న పెన్షన్ వివరాలు, వాటికి సంబంధించిన జీవోలతో కూడిన ఒక వినతి పత్రాన్ని సీఎంకు అందజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. పరిశీలిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ గౌరవాధ్యక్షులు శిరందాసు నాగార్జున రావు, జనరల్ సెక్రటరీ జి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కాకర్ల వెంకటరత్నం, జి.రామారావు, ట్రెజరర్ ఎంపీ రామారావు తదితరులు ఉన్నారు .



నాగార్జునసాగర్ పర్యటనకు విచ్చేసిన గవర్నర్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

# చిన్నారి వరల్డ్ రికార్డు

## అలవోకగా సంస్కృత శ్లోకాల పఠనం




**శ్రీకాకుళం, అక్టోబరు 18 ప్రభాతవార్త:** సంస్కృత శ్లోకాలను రెండేళ్లు కూడా నిండని చిన్నారి అలవోకగా చెప్పేసి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. శ్రీకాకుళంజిల్లా పలాసకాశీబుగ్గకు చెందిన సీర సంజీవ్, డాక్టర్ వడిశ శాంతిల కుమార్తె సీర మయూరి (22నెలలు) అద్భుత ప్రదర్శన కనబర్చి ఏకధాటిగా 15కు పైగా శ్లోకాలను ఆలపించి నోబుల్ వరల్డ్ రికార్డ్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కైవసం చేసుకుంది. వృత్తిరీత్యా మయూరి తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. చిన్నతనం నుంచే శ్లోకాలు, పద్యాలు పాడేది. ఆమెలోని ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఆమెకు శ్లోకాల పఠనంలో తర్ఫీదు నిచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మయూరి 15 శ్లోకాలు వినిపించింది. అత్యంత పిన్నవయసులో ఈ ఘనత సాధించినందుకు గానూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకుంది. దీంతో పాటు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ ఆమె పేరు నమోదైంది. ఇటీవల ఈ చిన్నారికి నిర్వాహకులు ధ్రువపత్రాన్ని అందించారు.

# పోలీసులలకు బాదుడు అలవాటా?

>> అందచేయాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్,సీసీఎస్ ఇనస్పెక్టర్‌కు తదుపరి విచారణకు హాజరు నుంచి మినహాయింపునిచ్చారు. కర్నూలు సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్) పోలీసులు తనను అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని, భాధ్యులైన పోలీసులపై కేసు నమోదు చేసేలా ఆదేశించాలని,చిప్పగిరి గ్రామానికి చెందిన గొల్ల జయపాల్ యాదవ్ 2016లో హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఆ తర్వాత కేసు నమోదు చేసిన పోలీసులు కర్నూలు ఎస్ఐ ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకొని అది తప్పుడు కేసుగా పేర్కొంటూ 2018లో ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ బట్టు దేవానంద్...ఏ వివాలను ఆధారం చేసుకుని తప్పుడు కేసుగా తేల్చారన్న వివరాలు కోర్టు ముందు ఉంచలేదన్నారు. తుది నివేదికను దిగువ కోర్టులో దాఖలు చేయకపోవడంపై వివరణ ఇచ్చేందుకు ఎస్పీ,సీసీఎస్ ఇనస్పెక్టర్‌ను తమ ముందు హాజరుకావాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన విచారణకు వారిరువురూ హాజరయినట్లు సమాచారం, పిటీషనర్ తరపున సీనియర్ న్యాయవాది వి.రఘునాథ్ పోలీసుల తరపున జయంతి వాదనలు వినిపించారు.

# ఓ కుటుంబం కులబహిష్కరణ!

>>తమ కుల ఆచారం ప్రకారం కర్నాటక రాష్ట్రం మొలకల్‌మూర్‌లో సూగేశ్వరస్వామి మఠంలో మన కుటుంబ వివరాల గ్రంధంను పరిశీలించండని కోరానని జోగి వెంకటేష్ తెలిపారు. ఈనెల 9వ తేదీన కుల పెద్దలు మఠంకు వెళ్లి వాటిని పరిశీలించగా తాను సంబంధం కలుపుకుంటున్న వారిది కూడా జోగి కులంగా నిర్ణయించారన్నారు. అయితే చాలా సంవత్సరాలుగా మన 6 గ్రామాల కులస్థులతోనే పెళ్లి చేసుకుంటున్నాము కనుక కొత్తవారితో మన కులం అయినా సంబంధాలు కలుపుకోవద్దని చెబుతూ తన కుటుంబంతోపాటు తన వెంట వచ్చిన వారిని కూడా కుల బహిష్కరణ చేశారని బాధిత జోగి వెంకటేష్ తెలిపారు. తన ఇంట్లో పెళ్లిళ్లు, చావులకు కనీసం తన ఇంటిలో మంచినీళ్లు తాగినా, భోంచేసినా వాళ్లు ఒక లక్ష రూపాయలు తప్పు చెల్లించి 12 సంవత్సరాలు కులబహిష్కరణకు గురి కావాల్సి వస్తుందని తన కుటుంబాన్ని 12 సంవత్సరాలు బహిష్కరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈక్రమంలో బాధితుడు జోగి వెంకటేష్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈనెల 13వ తేదీన పిర్యాదు చేయగా వారు విచారణకు ఆదేశించినట్లు సమాచారం. దీపావళి పండుగ తరువాత ఈ విషయమై అధికారులు విచారణ చేసి తగిన ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.

# బ్రహ్మోస్ కదిలితే పాక్ మసి

>> సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణులకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రి నంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పండుగలా ధాన్యం సేకరణ

>> ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్ పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక శీవీశి విడుదల చేస్తామని తెలిపారు. ఎస్‌ఓపీ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులను మంత్రి తెలిపారు.. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. పీడీఎస్ కు 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షి స్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం "ఫార్మర్ ఫ్రెండ్లీ" విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో బీ!" పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ , సివిల్ సప్లై కార్పొరేషన్ జుది లీదీ ఢిల్లీ రావు వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, విజయ్ కుమార్ యాదవ్, ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పిజి వైద్యవిద్యలో కొత్తగా 106 సీట్లు

>> చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్‌ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్26, ఎనస్థీషియా 12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్‌ఎంసి మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల16, రాజమహేంద్రవరం16, విజయనగరం12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్‌ఎంసి కేటాయించింది. గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు 15, కడప 7, కర్నూల్ 4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కు కేంద్ర ప్రభుత్వంతో ఉన్న పరిచయాలు కూడా రాష్ట్రానికి అధిక సంఖ్యలో సీట్లు వచ్చేందుకు దోహద పడ్డాయి.తిరుపతి స్విమ్స్ మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

## అఫ్ఘాన్‌పాక్ యుద్ధం ఆపడంనాకో లెక్కకాదు: ట్రంప్

**వాషింగ్టన్, అక్టోబరు 18:** అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్ అఫ్ఘాన్‌పై వైమానిక బాంబు దాడులు చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. రెండుదేశాలమధ్య యుద్ధం ఆపడం దాడులు కట్టడిచేయడం తనకో లెక్కకాదని చాలా సులువు అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే డ్యూరాండ్ లైన్ వెంబడి అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు అఫ్ఘాన్ దేశవాళి క్రికెటర్లు సహా మొత్తం పది మంది మరణించారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

## వారం - వర్జ్యం

**19-10-2025, ఆదివారం**

**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం శరదృతువు, కృష్ణపక్షం**

త్రయోదశి మ.1.54

ఉత్తరఫల్గుణి సా.5.51

వర్జ్యం : రా.3.07-తె.4.52

దు.సా.4.07-సా.4.54

శుభసమయం:ఉ.6.00-7.00,సా.7.00-8.00

రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. తొందరపాటు వద్దు.

**వృషభం:**కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ివాహసౌఖ్యం.

**మిథునం:** సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :**పరిశ్రమలలో ఎదురైన ఆటంకాలు పరిష్కార దశకు వస్తాయి.

**సింహం:**క్రయ విక్రయాలలో ిలాభాలు రావు. ఉద్యోగులకు బదిలీలు.

**కన్య :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** బాధ్యతాయుతంగా ప్రవర్తించి కార్యాలయంలో గౌరవాన్ని పెంపొందించుకుంటారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామితో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి.

**ధనుస్సు:** తరచు దూర ప్రాంత ప్రయాణాలు చేయవలసి రావడం వలన శ్రమ అధికమవుతుంది.

**మకరం:** నిలకడ లేని గెలుపు కన్న దైవాన్ని బాగా నమ్మకొని లాభపడుతారు.

**కుంభం:** మిత్ర వర్గంతో కలిసి చర్చలు సాగిస్తారు, వ్యాపారానుకులత బాగుంటుంది.

**మీనం :** అధిక సర్దుబాటులు ఎంతో నేర్పుగా చేస్తారు. అనేక విషయాలలో సంయమనం పాటిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వచ్చే నెల డిఎ

>>రాష్ట్రాన్ని తదుపరి అభివృద్ధి స్థాయికి తీసుకెళ్లగలం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మరోవైపు సీఎంతో భేటీకి ఏపీఎన్జీవో, ఏపీజేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, సచివాలయ ఉద్యోగ సంఘం సహా ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. అటు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అల్పపీడనం

>> ఉందన్నారు.ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శనివారంసాయంత్రం 5గంటలకు విజయనగరం(జి) నెల్లిమర్లలో 49.7మిమీ, కృష్ణా(జి) ఘంటసాలలో 44.7మిమీ, తిరుపతి(జి) 27.7మిమీ వర్షపాతం నమోదైందని తెలిపారు.

## నాగార్జునసాగర్‌లో గవర్నర్ నజీర్ పర్యటన

>> త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్‌లు గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛమిచ్చి ఘన స్వాగతం పలికారు ఆ తర్వాత వీరు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నేరుగా స్థానిక లాంచి స్టేషన్ కు బయలుదేరి నాగార్జున కొండను సందర్శించి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత సాయంత్రం తెలంగాణ పర్యాటక శాఖ విజయ విహార్ గెస్ట్ హౌస్ లో బస చేసి తిరిగి ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బుద్ధవనాన్ని సందర్శించి మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ బయలుదేరనున్నారు.

## పిఎం కిసాన్ పక్కదారి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ కింద ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది లబ్ది పొందుతున్నారు. ఇప్పటికే 20 సార్లకు పైగా కేంద్రం ఈ నిధుల్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. కేంద్రం ఇస్తున్న డబ్బులకు తమ వంతుగా కొంత డబ్బులు జమ చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్నాయి. అయితే ఇందులోనూ అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కేంద్రం అప్రమత్తమైంది. దీంతో పీఎం కిసాన్ నిధుల లబ్దిదారుల ఖాతాల్ని పరిశీలిస్తోంది. ఇందులో 31 లక్షల ఖాతాలపై కేంద్రం అనుమానాలు వ్యక్తం చేసింది. వీటిలో తాజాగా దాదాపు 19.02 లక్షల మంది లబ్దిదారుల ఖాతాల్ని తనిఖీ చేయగా వీటిలో దాదాపు 93 శాతం ఖాతాల్లో అంటే 17.87 లక్షల మంది అనర్హత లేని భార్యా భర్తలైన లబ్దిదారులు ఇద్దరూ వేర్వేరుగా ఈ పథకం కింద వస్తున్న డబ్బుల్ని అక్రమంగా తీసుకుంటున్నట్లు తేలింది.

19-10Pg3exHMNWJQE.qxd:19-10Pg3exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1





# స్వచ్ఛతలో దేశంలోనే ఉత్తమం శ్రీకాకుళం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాకుళం కార్పోరేషన్ పరిధి అసరవల్లి నుండి ఖాజీపేట రహదారిలో స్వచ్ భారత్, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్డును ఆనుకుని మొక్కను నాటారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం మూడవ శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమం పంచాయితీ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ జరుగుతూ లక్ష్యాల సాధన దిశగా సాగుతోందని స్పష్టం చేశారు. స్వచ్ఛత మన నిజ జీవితంలో భాగం కావాలని మన ప్రతీ ఆలోచనలో కూడా స్వచ్ఛత ఉండాలని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు.నేడు వాయు కాలుష్య నివారణ థీమ్‌తో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరుగుతోందని, పట్టణీకరణ పెరిగిన నేపథ్యంలో వాయు కాలుష్యం కూడా పెరుగుతూ ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఢిల్లీ ఈ తరహా వాయు కాలుష్య ఇబ్బందితో బాధపడుతూ ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ సమస్యపై మేల్కొని కాలినడక, సైకిల్ వాడకంపై దృష్టి సారించాలని కోరారు. డస్ట్ పొల్యూషన్ కూడా వాయు కాలుష్యానికి మరో కారణం అని, నిర్మాణాలు చేపట్టే సమయంలో చుట్టూ పరదాలతో కప్పి ధూళిని నియంత్రించాలని కోరారు.తల్లి పేరుపై ఓ చెట్టు నాటాలి అనే బృహత్తర కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారనీ, మన కుటుంబాలలో జరిగే శుభకార్యాలలో సైతం పర్యావరణ హితమైన కార్యక్రమాలు చెయ్యడం అలవాటు చేసుకోవాలని కోరారు. గత సీజన్లో శ్రీకాకుళంలో ఇరవై ఐదు లక్షలలో పైగా మొక్కలను నాటడం జరిగిందని, ఇవి సమీప భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇస్తాయని స్పష్టం చేశారు. శనివారం అరసవల్లి పరిసరాల్లో స్వచ్ఛతహి సేవ కార్యక్రమం ద్వారాఇటు పర్యావరణం బాగు అవ్వడంతో పాటు మైదానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు.దేశంలోనే టాప్ 10లో శ్రీకాకుళం నిలవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్దామని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో సైక్లింగ్ ట్రాక్‌లు అందుబాటులోకి తీసుకువచ్చి ఇటు పర్యావరణానికి, అటు ఆరోగ్యానికి మేలు కలిగేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సండేను అందరూ సైకిల్‌డేగా మార్చుకోవాలని కోరారు. గూగుల్ విశాఖకు రావడం చారిత్రాత్మకం అన్న రామ్మోహన్ నాయుడు ఈ విషయంలో కొందరు విమర్శలు చేస్తుండటం బాధాకరం అని అన్నారు. ఇండస్ట్రియల్ హబ్‌గా మారడం ద్వారా పవర్ ఇండస్ట్రీ, ఫుడ్ ఇండస్ట్రీ, టూరిజం ఇండస్ట్రీలు కూడా ఏర్పాటు అవుతాయని, తద్వారా 1.88 వేల మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. అన్ని జిల్లాలకు సమాంతరంగా ఐటి విప్లవం విస్తరిస్తోందని, నా వరకు కూడా జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పలాస విమానాశ్రయ ఏర్పాటు కోసం అందరితో కలసి ముందుకు వెళ్తున్నామని అందరికీ న్యాయం చేసే అడుగు ముందుకు వేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఈఓ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు ఆలయంలో దీపావళి ఆస్థానం - ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం సోమవారం (రేపు)ఆగ మోక్తంగా నిర్వహిస్తున్నారు. దీపావళిపండుగ సందర్భంగా ఈ వైదిక కార్యక్రమం చేపడతారు. దీపావళిరోజు సోమవారం ఉదయం బంగారువాకిలిలో ఘంటా మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆస్థానంలో భాగంగా మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులు స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. ఆ తరువాత స్వామికి ప్రత్యేక పూజ,హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. సాయంత్రం ఉత్సవర్లు సహస్రదీపాలంకారసేవలోపాల్గొని ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. కాగా సోమవారం దీపావళి ఆస్థానం సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. సుప్రభాతం, అర్చన,తోమాల సేవలు ఏకాంతంగా జరుగుతాయి.

## ముద్రణాలయంలో ఆయుధపూజ




**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** దార్మికసంస్థ టిటిడి సమాచార విభాగంలో కీలకమైన ముద్రణాలయంలో శనివారం ఉదయం ఆయుధపూజ ఘనంగా జరిగింది. టిటిడి పరిపాలన భవనం ఎదురుగా ఉన్న ఈ ముద్రణాలయాన్ని అందంగా అలంకరించి అర్చకులు పూజలు చేశారు. అనంతరం డిటిపి, ఆఫ్‌సెట్; మిషన్‌సెక్షన్, ఆర్టిస్టు, బైండింగ్ విభాగాల్లోని యంత్రాలకు పూజలు నిర్వహించారు. ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓ వీరబ్రహ్మం, ముద్రణాలయం డిప్యూటీ ఇఓ విజయకుమార్, పిఆర్ఓ నీలిమ,యూనియన్‌నాయకులు శ్రీనివాసన్, వికె శ్రీనివాసులు, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. పెరటాసిమాసం చివరిశనివారం ఉదయం తిరుమలకు వచ్చిన పలువురు ప్రముఖులు కేంద్ర సహాయమంత్రి ఎల్.మురుగన్, ఎమ్మెల్యేలు కళావెంకట్రావు, జైసూర్య, కర్నాటక బెంగుళూరు ఎమ్మెల్సీ గోవిందరాజు కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దళారులను నమ్మొద్దు - అనుమానం వస్తే 155257కు చేయండి!




**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు, వసతి కల్పిస్తామని దళారులు ఎవరైనా మాయమాటలు చెప్పినా నమ్మొద్దని, అనువ ానం వస్తే 155257 టోల్‌ఫ్రీనంబర్‌కు తెలియజేయాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి ఉద్యోగులు, అర్చకులపేరుతో కొందరు దళారులు మాయమాటలు చెప్పి భక్తులను మోసం చేస్తున్నారనేది ఫిర్యాదులు అందాయన్నారు. టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు అందిన ఫిర్యాదులతో భక్తులు ఎవరూ కూడా శ్రీవారి దర్శనం, ఆర్జితసేవలు, వసతి కోసం దళారులను నమ్మిమోసపోవదద్దని కోరారు. నకిలీ వ్యక్తుల నుండి భక్తులు డబ్బులు ఇవ్వరాదని, దళారులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులు దర్శనం, వసతి,ఆర్జితసేవలకు "టిటిదేవస్థానమ్స్.ఏపి.జివొవి.ఇన్‌లోనే బుక్‌చేసుకోవాలన్నారు. తిరుమలను శుభ్రంగా ఉంచడానికి అందరూ సహకరించాలని కోరారు. ఇటీవల అశోక్ అనే దళారీ తెలంగాణ భక్తుల నుండి నాలుగులక్షలు రూపాయలువసూలుచేసి పరారైన ఉదంతంతో టిటిడి విజ్ఞప్తిచేసింది.

# కల్తీ మద్యం సూత్రధారులు, పాత్రధారులకు చుక్కలు చూపిస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యంలో సూత్రధారులు,పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి,కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు.పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా? అని ప్రశ్నించారు. గత ఐదేళ్ళు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకల చెరువు,ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్ల డించారు. సిట్ విచారణను కూడ తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేత ల ప్రోత్సా హంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరిం చాడన్నారు. ప్రభుతాన్ని అస్థిరపర్చేందుకే కల్తీ మద్యం తయా రుచేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యా నించారు. హోలోగ్రామ్,ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.

# బ్రహ్మోత్సవ బహుమానం పెంపుపై వీడని సందిగ్ధత!

## - రూ.18వేలు ఇవ్వాలంటున్న ఉద్యోగ సంఘాలు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి::** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఏడాదిలోవరుసగా తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఇటీవల దిగ్విజయంగా ముగిశాయి. అశేష సంఖ్యలో దేశం నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులకు చిన్నపాటి అసౌకర్యం, లోటు పాట్లు లేకుండా చక్కటి ఏర్పాట్లుచేసిన టిటిడి యంత్రాంగం ,ఉద్యోగులు, జిల్లా యంత్రాంగం పనితీరును స్వయంగా సిఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రశంసించారు. ఇదే సమయంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాల బహుమానం కూడా టిటిడి ఉద్యోగులకు 18వేల రూపాయలు మంజూరు చేయాలనేది టిటిడి ఉద్యోగ సంఘాల విజ్ఞప్తులు. గత ఏడాది 15,400 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం అధికారులు మంజూరుచేశారు. ఈ ఏడాది టిటిడి ధర్మకర్తలమండలి ఉండటంతో తమకందరికీ, తమ సేవలకు గుర్తింపుగా కొంత వరకు పెంచి బహుమానం ఇవ్వాలని ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, నాగార్జున, వెంకటేశ్,రవికుమార్, పవన్ తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి ఏడాడి బ్రహ్మోత్సవాల అనంతరం ఉద్యోగులకు గౌరవార్థంగా ఆన వాయితీగా బహుమానం మంజురుచేయడం జరుగుతుంది. ఈ ఏడాది తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో 16 వాహనసేవలను,మూలవిరాట్టును లక్షలాదిమంది భక్తులు ప్రశాంతంగా, సంతో షంగా వీక్షించడంలో ఉద్యోగుల సేవలు అనిర్వచనీయమనేది ఉద్యోగుల నేతలు నొక్కివక్కాణిస్తున్నారు. సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు తొమ్మిదిరోజులు పాటు 7.30లక్షల మంది భక్తులు మూలవిరాట్టును,వాహనసేవలను దర్శనం చేసుకున్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 30.51కోట్ల రూపాయలు చేకూరింది. గరుడసేవరోజుమాత్రమే మూడులక్షలమంది భక్తులు గరుడసేవను గ్యాలరీల్లోఉండి వీక్షించడం ప్రత్యేకత. 26లక్షలమందిపైగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీచేశారు.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సమష్టిగా అందరి సహ కారంతో విజయవంతంగా నిర్వహించామనేది టిటిడి బోర్డు, అధికారులు అభిప్రాయం. టిటిడిలో 6,800మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు.

# పరకామణి చోరీ కేసు వివాదం

## ఎందరికి గుదిబండో!? - సిఐడి విచారణకు దిగితే ఏం జరగనుందో!? - టిటిడి, పోలీస్, విజిలెన్స్ వర్గాల్లో అంతర్మథనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలుగా హుండీకి సమర్పించుకునే కరెన్సీ నోట్లు,నాణేలు వేరుచేసి లెక్కించే పరకామణిలో 2023లో జరిగిన చోరీ ఉదంతం ఇప్పుడు ఎందరికి గుదిబండగా మారనుందనే ఆందోళన సర్వత్రా చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో తొలినుండి అటు టిటిడి విజిలెన్స్,గత టిటిడి బోర్డుపెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి క్రిమినల్ కేసును లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం జరిపి రాజీకుదుర్చడం వెనుక పెద్ద తతంగమనే నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు వందకోట్లరూపాయలుపైగానే పరకామణిలోనుండి అమెరికా విదేశీ డాలర్లు చోరీ చేసి అక్రమంగా ఆస్తులు కూడగట్టినట్లు ఆరోపణలు వినిపించడం, ఇందులో కేవలం 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వరస్వామికివిరాళంగా అందించామని బోర్డులో తీర్మానం చేయడం వంటివి ఇప్పుడు హైకోర్టు ముందు కీలకంగా రానున్న చర్చ. ఈ బాగోతంపై హైకోర్టు న్యాయమూర్తి తీర్పు ఎలా ఉండబోతోందనేది అందరిలోనూ అంతర్మథనం మొదలైంది. సాధారణంగా దేవుని సొమ్మును కాజేసిన వాడెవడైనా చట్టప్రకారం శిక్షించాల్సిన బాధ్యత పోలీసుశాఖపై ఉంది. అయితే 2023లో తిరుమలలో విజిలెన్స్ విభాగం కూడా అప్పటి చోరీ కేసు సిసిపుటేజీలు మాయం చేశారనేది ఇప్పుడు గుప్పుమంటోంది. హైకోర్టు ఈ కేసును తిరిగి దర్యాప్తుకు సిఐడికి అప్పగిస్తే ఎవరెవరినీ విచారణ చేయనున్నారు?ఎందరి హస్తం ఉందనేది ?ఒక్కొక్కరు ఏ మేరకు నిందితుడు రవికుమార్ నుండి లాభపడ్డారనేది కూడా వెలుగుచూడనుంది.. పరకామణి కుంభకోణంపై తొలినుండి వివాదమే రగులుతున్నా గత వైసిపి ప్రభుత్వంలో, టిటిడి బోర్డులో పెద్దల అండతో ఏమీ పట్టించుకోలేదనేది ప్రధాన ఆరోపణలు. ఇటీవల కొందరు ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో పోలీసుల నుండి రికార్డులు స్వాధీనం చేసుకుని హైకోర్టుకు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశాలను పట్టించుకోకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది.

# నేటి నుంచి సీమ మీదుగా ఇంకొన్ని పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18, ప్రభాత వార్త:** ప్రస్తుత పండుగల సీజన్ లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాలకు నేటి నుంచి పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి గుల్బర్గా నుంచి ధర్మవరం యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 06204 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 19న ఆదివారం ఉదయం 09:35 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 08:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైలు యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు,ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా,యాద్గీర్, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తోంది.

**యశ్వంతపూర్‌బనారస్ ప్రత్యేక రైళ్లు:**

19,26 తేదీల్లో ఆదివారాల్లో యశ్వంతపూర్ నుంచి బనారస్ కు బయలుదేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ యశ్వంతపూర్ నుంచి ఉదయం 07:00 గంటలకు బయలుదేరి, బనారస్‌కు 05:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బనారస్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు బయలుదేరే ప్రత్యేక రైలు 22,29 తేదీల్లో బనారస్ నుంచి బయలుదేరి, బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది.

# ఎపిఎస్ఐడిసిలో 8 సబ్ డివిజన్ల మూసివేత

## ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు 18,పభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ పరిధి లోని 8 సబ్‌డివిజన్‌లను మూసివేసేందుకు వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఇందులో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బంది ఎస్‌ఈ క్యాడర్ వరకు ఉన్నవారిని, పొరుగుసేవల సిబ్బందిని జలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్ (సీఈ)లకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొవ్వూరు, రాజమహేంద్రవరం, మాచర్ల,చిలకలూరిపేట,నందిగామ,జగ్గయ్యపేట ,అనంతపురం,నందికొట్కూరు సబ్ డివిజన్లను మూసేస్తారు. ఈ కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కార్పొరేషన్‌కు బడ్జెట్ లేకపోవడంతో పాటు ఆయా పథకాలు చేపట్టే సమయంలో అందులో 15% నిర్వహణ వ్యయం కింద ఈ కార్పొరేషన్‌కు చెల్లిస్తారు. ప్రస్తుతం ఆ రూపేణా నిధులు రాకపోవడంతో సిబ్బందికి జీతాలు ఇవ్వడం కష్టమైంది. చాలా నెలలుగా వీరికి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ డివిజన్ల పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాలనూ సీఈల పరిధిలోకి తీసుకువస్తున్నారు. ఈ సిబ్బందికి అవసరమైన జీతాలు,నిర్వహణ ఖర్చులు ఏడాదికి రూ.12 కోట్లు చిన్న నీటిపారుదల విభాగం సీఈ నుంచి బడ్జెట్ కేటాయించేలా ఏర్పాటు చేసేందుకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులిచ్చారు. ఈ కార్పొరేషన్‌ను 1974లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ కింద 1,007 ఎత్తిపోతల పథకాలున్నాయి. 8.31 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఇవి నీరందిస్తాయి.

కార్పొరేషన్‌లో 22 మంది రెగ్యులర్ సిబ్బంది,మరో 155 మంది పొరుగుసేవల సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ కార్పొరేషన్ చేసే పనుల విలువలో 15% నిర్వహణ ఖర్చులకు వినియోగిస్తున్నారు.

ఈ కార్పొరేషన్ ఎండి అధ్వర్యంలో రిజిష్టర్ కార్యాలయాన్ని సంబంధిత సిబ్బందితో కొనసాగిస్తారు. 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ప్రకారం తుది విభజన జరిగే వరకు ఈ సంస్థలో సాంకేతిక, పాలనాపరమైన కార్యకలాపాలు కొనసాగుతాయి. చిన్న నీటిపారుదల, మధ్యతరహా నీటిపారుదల విభాగం చీఫ్ ఇంజినీరు వై.శ్రీనివాస్‌కు ఏజీ విజిలెన్స్ కమీషన్ లోని చీఫ్ టెక్నికల్ అధికారిగా అదనపు భాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.

# పరిశుభ్రత జీవన విధానంలో భాగం కావాలి

## - సమాచార పౌర సంబంధాల సంచాలకుడు కె ఎస్ విశ్వనాథన్



స్వచ్ఛమైన గాలిపై ప్రతిన చేయిస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుడు విశ్వనాథన్

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమౌతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగించాలన్నారు. వినియోగంలో లేని పాత కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఈ వేస్ట్ ను శాస్త్రీయ పద్దతిలో తొలగించాలన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ విధి విధానాలపై స్పష్టత - జాబ్ చార్ట్ విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,అక్టోబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ విధి విధానాలపై స్పష్టతను ఇచ్చింది.వారి పని ఒత్తిడి తగ్గించే దిశలో జాబ్ చార్ట్ విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్రస్థాయిలో ప్రజలకు 24 అందుబాటులో ఉండే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోంది. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వారికి పనులు చెబుతున్నారు. ఇది ఒత్తిడి పెంచుతోంది. దీని నుంచి వారిని బయటపడేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏఏ పనులు చేయాలనే విషయాలపై క్లారిటీ ఇస్తూ జాబ్ చార్ట్‌ను విడుదల చేసింది. అంతకు మించి పనులు ఇస్తే వాటిని రద్దు చేయొద్దని కూడా పేర్కొంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వారి వద్ద ఆ ప్రాంత డేటా ఉంటుందన్న కారణంతో అన్ని శాఖల అధికారులు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిపై ఆధారపడుతున్నారు. దీంతో వారు ఒకే సమయంలో వివిధ శాఖల పనులు చేయాల్సి వస్తోంది. ఇది వారిని మానసికంగా కుంగదీయడమే అన్నారు.

# 21 నుంచి 31 వరకు పోలీసు సంస్మరణ దినోత్సవాలు : డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

## - విజయవాడలో ఓపెన్ హౌస్ (ఎగ్జిబిషన్) పేరుతో అవగాహన కార్యక్రమాలు

**విజయవాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్తప్రతినిధి::** దేశ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అసాంఘిక శక్తులతో ప్రతి రోజూ ధైర్యంగా పోరాడుతూ తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పోలీసు సిబ్బందికి నివాళులర్పించేందుకు అక్టోబర్ 21వ తేదీని "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా నిర్వహిస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు.ఈ మేరకు ఆయన తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ దినం పోలీసు సేవలో అత్యున్నత త్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకునే రోజు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి వారు చూపిన సేవా భావానికి చిహ్నం. 1959 అక్టోబర్ 21న లడాఖ్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్స్ వద్ద భారత సరిహద్దులను కాపాడుతున్న దళిశినీ విభాగానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ కరమ్ సింగ్ నేతృత్వంలోని పెట్రోల్ పార్టీపై చైనా దళాలు ఆకస్మికంగా మెరుపుదాడి చేశాయి. ఆ సమయంలో అత్యంత ప్రతికూల వాతావరణంలో, సముద్రమట్టానికి 16,000 అడుగుల ఎత్తులో, ఆ పార్టీకి చెందిన పది మంది ధైర్యవంతమైన జవాన్లు శత్రువుతో చివరి శ్వాసవరకు పోరాడి వీరమరణం పొందారు. వారి అమరత్యాగాన్ని స్మరించుకునే సూచకంగా అక్టోబర్ 21వ తేదిని దేశం మొత్తం "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం"గా పాటించడం జరుగుతోంది. ఈ నెల21 న ప్రారంభమయ్యే సంస్మరణ కార్యక్రమాలు జాతీయ ఐక్యతా దినోత్సవం ఈ నెల 31న ముగుస్తాయి. అన్ని పోలీసు జిల్లాలు/కమిషనరేట్లు, బెటాలియన్లు మరియు శిక్షణ కళాశాలలు/కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. 2. దేశ భద్రత కోసం వారు చేసిన త్యాగాల గురించి సమాజంలో అవగాహన కల్పించేందుకు అమరవీరుల స్మారకార్థం పోలీసు సిబ్బంది ఈ రోజుల్లో వరుస కార్యక్రమాలను చేపడతారు. అక్టోబర్ 21వ తేదీన 6వ బెటాలియన్, మంగళగిరిలో స్మృతి పరేడ్ నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా దేశంలో గత సంవత్సరంలో ప్రాణాలను అర్పించిన సిబ్బంది అందరి వివరాలను చదివి శ్రద్ధాంజలి ఘటిస్తారు. స్మృతి పరేడ్ ఆవరణలో అసువులు బాసిన అమరుల చిత్రపటాలను ప్రదర్శించడంతో పాటుగా వారు ప్రజా శ్రేయస్సు కోసం




శాంతి భద్రతల స్థాపనకోసం చేసిన కృషిని కథనాల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ అధికారులు రోజువారీ విధుల్లో, రెస్క్యూ ఆపరేషన్లలో, ప్రకృతి విపత్తులలో చేసిన ఉత్తమ పనితనాన్ని కూడా ఫోటోల రూపంలో ప్రదర్శించడం జరుగుతుంది.అలాగే పోలీస్ అధికారులు తమ అధికార పరిధిలోని అమరవీరుల పోలీసు సిబ్బంది గ్రామాలు/పట్టణాలు/పాఠశాలలను సందర్శిస్తారు మరియు అక్టోబర్ 22 నుండి 30 మధ్య కాలంలో సంబంధిత పోలీస్ స్టేషన్లలో వారి ఫోటోలను ఉంచడం, అమరులయిన పోలీసుల త్యాగాలను, వారు సమాజహితం కోసం చేసిన గొప్ప పనులను స్థానిక ప్రజానీకానికి వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేస్తారు. పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేస్తూ అక్టోబర్ 22 నుండి 31 వరకు విజయవాడలో "ఓపెన్ హౌస్" (ఎగ్జిబిషన్) పేరుతో అవగాహన కార్యక్రమం.

మావోయిస్టుల కట్టడికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తనవంతుగా పోలీసు విభాగాలకు సహాయం అందించడం మరో విశేషం. ఈ విషయంలో తెలంగాణ పోలీసు తరపున మొదటి అడుగు పడగా ఆ తరువాత ఇతరరాష్ట్రాలు కూడాలబ్ధిపొందాయని చెప్పాలి. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిషా, ఛత్తీస్‌ఘఢ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా వుండగాఈ సమస్య నుంచి గట్టేందుకు ఆయా రాష్ట్రాలు అనేక ఇబ్బందులు పడ్డాయి. అయితే వై.ఎస్‌రాజశేఖర్ రెడ్డి ఉమ్మడిఏపికి సిఎంగావున్న సమయంలో జరిగిన చర్చలు, అనంతర పరిణామాల నేపథ్యంలో నక్సలైట్ల ఉనికి చాలావరకు తగ్గింది. ఇదే సమయంలో నల్లమల అడవుల్లోని అనేక



ప్రాంతాలలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో అనేకమంది మావోయిస్టుఅగ్రనాయకులు హతమవడం, ఇదే సమయంలో చాలామందిమావోయిస్టులు లొంగిపోవడం జరిగాయి. ఇలా జరగడానికి అప్పట్లో ఉమ్మడి ఏపి పోలీసు విభాగం ఉపగ్రహాల సహాయం తీసుకోవడం కారణమని హక్కులసంఘాలు వెల్లడించాయి. ఉపగ్రహాల సహాయంతో నక్సలైట్ల కదలికలపై నిఘా వుంచి వారిని మట్టుపెట్టారని ఆరోపణలు వచ్చాయి. నక్సలైట్ల కదలికలపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరించేందుకు ఇస్రోకు సంబంధించిన ఫోటోలను వాడుకోవాలని నిర్ణయించిన పోలీసు బలగాలు ఈ విషయంలో మెరుగైన ఫలితాలు అందుకున్నాయి.

# వరుస ఎన్‌కౌంటర్లు... భారీగా లొంగుబాట్లు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది” అంటూ భూమికోసం, భుక్తికోసం, పీడిత జనం విముక్తి కోసం అడవిబాట పట్టిన అన్నలపై పెరిగిన రాజ్య హింసతో అడవిలో అలజడి మొదలైంది. ప్రభుత్వం అడవుల్లో సైనిక క్యాంపులు పెట్టి డ్రోన్స్ అత్యాధునిక పద్ధతిలో ఏరివేతకు దిగడంతో ఏడాదిగా నక్సలైట్లకు వరుస దెబ్బలు తగులుతున్నాయి. వచ్చేఏడాది మార్చి నాటికి భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం ప్రకటించి అందుకు తగినట్లుగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తుండగా దీని కారణంగా ఓవైపు వరుస ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిస్తుండగా ఇంకోవైపు అంతకు రెట్టింపు సంఖ్యలో మావోయిస్టులు పోలీసులకు లొంగిపోతున్నారు. తమపై పోరాటం ఆపితే చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించగా వారికి మద్దతుగా ప్రజా సంఘాలు సైతం ఆందోళన చేసినా కేంద్రం ససేమిరా అనడంతో పోలీసుల కూంబింగ్ నిరంతరంగా కొనసాగుతూనే వుంది. ఈ క్రమంలో ఒకప్పుడు దేశంలోని అనేక రాష్ట్రాల్లో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టులు నేడు ఉనికి కోసం పోరాటం చేయాల్సి వస్తోందని నిపుణులు అంటున్నారు. ఇదే సమయంలో వేల నుంచి వందలకు పడిపోయిన నక్సలైట్ల సంఖ్య పోలీసు గణాంకాల ప్రకారం పదులకు చేరింది. మావోయిస్టు పార్టీ గురించి దేశంలో అందరికి తెలిసిందే. ఒకప్పటి పీపుల్స్ వార్‌గా వుండి ఆ తరువాత సిపిఐ (ఎంఎల్)తో కలిసి మావోయిస్టుగా ఏర్పాటయ్యాక మావోయిస్టు పార్టీ ఓ వెలుగు వెలిగింది. 2004లో మావోయిస్టు పార్టీ ఏర్పాటవగా దాని తరువాత ఆ పార్టీ దేశంలోని అనేక రాష్ట్రాలలో తమ పట్టును కొనసాగించింది. ఆ సమయంలోనే ఉమ్మడి ఏపి సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మావోయిస్టులతో జరిపిన చర్చలు దేశ వ్యాప్తంగా సంచలనం రేపడంతో పాటు తీవ్రచర్చకు దారితీసింది. 1960లో బెంగాల్‌లో చారు మజుందార్ నాయకత్వంలో నక్సలైట్ల ఉద్యమం మొదలయ్యాక అనేక మార్పులకులోనైన మావోయిస్టు పార్టీ 2004లో పటిష్టమై ఆ తరువాత ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో వరుసగా ఎదురు దెబ్బలు తినాల్సి వచ్చింది.

2004కు ముందే నక్సలైట్ల ఏరివేతకు ఏర్పాటైన గ్రే హౌండ్స్ చర్చల విఫలం తరువాత మావోయిస్టులపై వరుసగా దాడులు చేస్తూ వారి ఉనికిని ఉమ్మడి ఏపిలో నామమాత్రంగా చేయడంలో సఫలమయ్యింది. టెక్నాలజిని, ఉపగ్రహాలను వాడి పోలీసులు నక్సలైట్లపై పైచేయి సాధించారు. ఈ నేపథ్యంలోనే ఒకప్పుడు ఉమ్మడి ఏపిలో నల్లమలఅడవుల్లో పూర్తి ఆధిపత్యం కనబరచిన మావోయిస్టులు ఆతరువాత పట్టును



కోల్పోయి ప్రస్తుతం ఛత్తీస్‌ఘఢ్, ఝార్ఖండ్, మహారాష్ట్రలకు వలసవెళ్లారు. ప్రస్తుతం నక్సలైట్ల ప్రభావిత జిల్లాలు ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్, సుకుమా, నారాయణపూర్‌లకే పరిమితమయ్యాయి. 2004 తరువాత మావోయిస్టులు కొంతకాలం ఉమ్మడి ఎపిసహా పలు ఒడిషా, బెంగాల్‌లలో పోలీసులపై దాడులకు పాల్పడ్డా 2014లో ఆపరేషన్ గ్రీన్ హంట్ మొదలవడంతో నక్సలైట్లపై పోలీసులు పైచేయి సాధించారు. ఈ సమయంలోనే సిఆర్‌పిఎఫ్‌లో కోబ్రా పేరిట ప్రత్యేక బలగాన్ని ఏర్పాటు చేసినక్సలైట్ల ఏరివేతకు రంగంలో దించారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను రద్దుచేశాక ప్రస్తుతం కగార్ కొనసాగుతోంది. మావోయిస్టుపార్టీ గురించి పోలీసులవద్ద వున్న గణాంకాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్‌లోనే వారి ఉనికి వుంది. దీని తరువాత మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో కొంతమేర వుంది. ఉమ్మడి ఎపి సహా ఒడిషాలో వారి సానుభూతిపరులు కొంతమేర వున్నారు.

అయినప్పటికీ ఈ మూడు రాష్ట్రాలలో నక్సలైట్ల వ్యతిరేక విభాగం బలంగానే వుండడంతో పాటు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో నిత్యం కూంబింగ్ చేస్తూనే వున్నారు. మావోయిస్టు పార్టీ గురించి పోలీసుల వద్ద వున్న రికార్డుల ప్రకారం కేంద్ర కమిటీలో 18 మందివరకు వుండగా ఇందులో తెలంగాణకు చెందిన వారు 12 మంది వున్నారు. వీరిలో పార్టీలో ఇటీవల తీవ్రంగా విబేధించిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్, అలియాస్ భూపతితోపాటు మరో సీనియర్ నాయకుడు తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నలు తమ అనుచరులతో కలిసి ఆయుధాలతోసహా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ పోలీసులకు లొంగిపోయారు. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ దివంగత నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ సతీమణి పోతుల సుజాత సహా మరో ముగ్గురు ముఖ్య నాయకులు తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు. వీరిబాటలో మరో 200మంది నక్సలైట్లు త్వరలో లొంగిపోతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలో ప్రకటించారు. ఇక మావోయిస్టు పార్టీ ప్రస్తుత కార్యదర్శి తిప్పిరి తిరుపతి నియమితు డైనట్లు వార్తలు వచ్చినా దీనిని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు. తిరుపతి నియామకాన్ని మల్లోజుల వేణుగోపాల్ రావు వ్యతిరేకించినట్లు వార్తలు రావడంతో ఈ కారణంగానే ఆయన తన అనుచరులతో ఆయుధాలతో సహా లొంగిపోయినట్లుగా పోలీసులు చెబుతున్నారు. ఆ పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాళ్ల కేశవరావు అలియాస్ బసవరాజ్ రెండు నెలల క్రితం ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయాక ఆయన స్థానం చాలా రోజుల పాటు ఖాళీగా వుంది. గతంలో నక్సలైట్ల ఉద్యమం మొదలైన తొలినాళ్లలో పార్టీ అగ్రనేతగా వున్న చారు మజుందార్ పోలీసు కాల్పుల్లో మరణించగా ఆ తరువాత ఆ స్థాయి నాయకుడుగా వున్న బసవరాజ్ ఎదురుకాల్పుల్లో మరణించారు. మావోయిస్టు పార్టీ తెలంగాణ యూనిట్ వరకు వస్తే 72మంది వున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పార్టీలో వున్న వారి సంఖ్య 400 లోపేనని గణాంకాలు చెబుతున్నాయి. దీనిని మావోయిస్టు పార్టీఖండించడం గమనార్హం. అయితే ఛత్తీస్‌ఘడ్‌లో ఆ పార్టీ ఉనికి ఇంకా బలంగానే వుందని పోలీసులు చెబుతున్నారు. ఛత్తీస్ ఘడ్‌తో పాటు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో కొంతభాగం కలిపివున్న నక్సలైట్ల కోట అబూజ్‌మడ్‌లో పోలీసులు ఇప్పటికేచాలా భాగాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అబూజ్‌మడ్ పరిధిలో దివంగత మావోయిస్టు అగ్ర నాయకులు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ సహా అనేకమంది స్తూపాలు వుండగా వాటిని పోలీసులు బుల్డోజర్లతో కూల్చి వేశారు. ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసి వేల సంఖ్యలో పారా మిలటరీ బలగాలను మొహరించారు. ఒకప్పుడు ఇదే అబూజ్‌మడ్‌లో జనత సర్కారు పేరిట మావోయిస్టు పార్టీ దశాబ్దాల పాటు సమాంతర సర్కారు నిర్వహించడం విశేషం. ఇప్పుడు ఇదేప్రాంతంలో వారు ఉనికి కోసం పోరాటం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. అబూజ్‌మడ్‌లో నక్సలైట్ల ఏరివేతకు పోలీసులు డ్రోన్లను వాడడంతో పాటు స్థానికులతోకలిసి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రస్తుతం ఆపరేషన్ కగార్ ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్ర, ఝార్కండ్‌లో వేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి ఈ ప్రాంతంలో నక్సలైట్లు లేకుండా చేయాలని కేంద్రం నిర్ణయించడంతో దానికి అనుగుణంగా పోలీసు బలగాలు ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఓవైపు నక్సలైట్ల ఏరివేతకు కూంబింగ్ నిర్వహిస్తూనే మరోవైపు పార్టీలోవున్నకొద్దిమంది అగ్రనాయకులను కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చేలా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులచేత ఒత్తిడి తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించింది. చిన్నాచితక నాయకులకన్నా ముఖ్య నాయకులుగా వయోభారంతో వున్న సెంట్రల్ కమిటీ సభ్యులు, రాష్ట్రస్థాయి నాయకుల లొంగుబాటుకు పోలీసుశాఖ తెరవెనుక వ్యూహాలను అమలుచేయసాగింది. లొంగిపోయిన నేతలకు భారీ పునరావాసప్యాకేజి అందించడంతోపాటు అవసరమైతే వారువిదేశాల్లో నివసించేందుకు ఏర్పాట్లు చేసేందుకు కూడా కేంద్రం అంగీకరించిందని తెలుస్తోంది. మావోయిస్టు పార్టీపై ఆపార్టీకిచెందిన వారిచేత విమర్శలు చేయించడం, లొంగిపోయిన వారిచేతపార్టీ తప్పిదాలను చెప్పించడం వంటివి చేయించాలని కేంద్రంవ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది. ఈ విషయంలో పోలీసుబలగాలు ఇప్పటికే కొంతమేరవిజయం సాధించగా దీనిని మరింతగా అమలు చేసేందుకు సిద్దమవుతోంది. ●

రాష్ట్రం
బీహార్

# కింగా! మేకరా?

**ఎ.వి.వి ప్రసాద్**

ఇప్పుడు దేశంలో అందరి దృష్టి బీహార్ ఎన్నికల పైనే. అటు అధికార ఎన్డీయే కూటమి, ఇటు విపక్ష మహాఘట్ బంధన్ హోరాహోరీ పోరు నడుమ ‘జన్ సురాజ్’ అనే కొత్త పార్టీ రంగంలోకి ప్రవేశించడమే అందుకు కారణం. ఆ పార్టీ వ్యవస్థాపకుడైన ప్రశాంత్‌కిశోర్ (పికె)కు ‘ఎన్నికల వ్యూహ కర్త’ గా దేశమంతా పేరు రావడంతో ఆయన పార్టీ కూడా ‘ఆప్’ తరహాలోనే ప్రారంభంనుంచే సంచలనం సృష్టించింది. అయితే ఆయన వ్యక్తిగతంగా తెచ్చుకున్న పేరు ఎన్నికల్లో పార్టీకి ఎన్నిఓట్లు, సీట్లు సాధించగలదన్నదే ప్రశ్న. సుదీర్ఘ పాలనానుభవం గల నేతగా జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ మరోసారి సిఎం కావడానికి యధాశక్తి ప్రయత్నిస్తుండగా, మహాఘట్ బంధన్‌లోని ఆర్జేడీ నేత, లాలూ కుమారుడైన తేజస్వి యాదవ్ కూడా ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారు. అయితే ఆ కూటమిలోని కాంగ్రెస్ ఆలోచనలు భిన్నంగా కనిపిస్తున్నాయి. రాహుల్ జరిపిన ఓట్ అధికార యాత్ర తరువాత ఆ పార్టీ పరిస్థితి కొంత మెరుగుపడినట్లు కనిపించినా మొత్తంమీద గత ఎన్నికల్లో వచ్చిన19సీట్ల కంటే మించకపోవచ్చునీ, రెండు మూడు సీట్లు అదనంగా వస్తే రావచ్చునీ పరిశీలకులు భావిస్తున్నారు. ఆర్జేడీకి 75, బిజెపికి 74 సీట్లు ఉండడంతో ఈసారి కూడా అదే తరహాలో పోటీ ఉండవచ్చునుకొంటున్నారు. దానికి ముందు 2015 ఎన్నికల్లో ఆర్జేడీకి 80రాగా, జెడియుకు 71, కాంగ్రెస్‌కు 27సీట్లు లభించాయి. అదే 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, జెడియుకు సమానంగా చెరో 12 సీట్లు లభించగా, ఆర్జేడీకి 4, కాంగ్రెస్‌కు 3 మాత్రమే లభించాయి. దీనిని బట్టి చూస్తే బిజెపి, జెడియు ఒక పక్క, ఆర్జేడీ, కాంగ్రెస్ మరో పక్క తమ బలాబలాలు తేల్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు స్పష్టమవుతుంది. బిజెపి, జెడియుకు కొన్ని పర్యాయాలు సీట్లలో హెచ్చు తగ్గులు ఉన్నా స్పష్టమైన ఓటుబ్యాంకు ఉంది. అలాగే ఆర్జేడీ, కాంగ్రెస్‌కు కూడా నికరంగా లభించే ఓట్లు ఉన్నాయి. ముఖ్యంగా అధికశాతం ఉన్న యాదవ ఓట్లు ఆర్జేడీకే ఎక్కువగా లభించడం గత ఎన్నికల్లో కనిపిస్తుంది. దశాబ్దాలుగా బీహార్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఓబిసిల్లో యాదవులు అత్యధికంగా దాదాపు 15 శాతం ఉన్నారు. తర్వాత కోయిరీలు దాదాపు 5 శాతం ఉన్నారు. ముస్లింలు దాదాపు 18 శాతంతో కీలకపాత్ర వహిస్తున్నారు. 2020 ఎన్నికల్లో ముస్లిం ఓట్లను ఆర్జేడీ కూటమి 74శాతం పొందగా, ఎన్డీయే కూటమికి 5 శాతం లభించాయి. అంటే ముస్లిం ఓట్లు ఎటువంటి కీలకపాత్ర పోషిస్తున్నాయో అర్థమవుతుంది. బహుశా అందుకే కావొచ్చు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఈసారి 100 సీట్లలో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరిస్థితిలో జన్ సురాజ్ పోషించే పాత్ర ఏమిటన్నదే ప్రశ్నార్థకంగా మారింది. 18 యేళ్లుగా అధికారంలో ఉన్న నితీశ్ కుమార్‌వల్ల బీహార్ సాధించిన అభివృద్ధి ఏమీ లేదనీ, నిరుద్యోగం, వలసలు పెరిగిపోయాయనీ పికె తన ప్రచారంలో ప్రధానంగా ఆరోపిస్తున్నారు. కులం, కుటుంబ రాజకీయాల నుంచి బీహార్‌కు విముక్తి కలిగించవలసిన సమయం ఆసన్నమైందంటున్నారు. ఊరూరా పాదయాత్రలు చేస్తూసుపరిపాలన, సామాజిక న్యాయం, యువత, మహిళా సాధికారత వంటి అంశాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. ఆయన సొంత పార్టీ జన్ సురాజ్ ను స్థాపించి యేడాది మాత్రమే అయింది. గత సంవత్సరం అక్టోబర్ 2న పార్టీ ప్రారంభించినప్పటి నుంచి సామాజిక వేత్తలు, మేధావులు, మాజీ ఉన్నతాధికారులను ఏకం చేసే ప్రయత్నం చేశారు. అధికార, విపక్షాలకంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. అన్ని స్థానాలకు పోటీ చేయడంతో పాటు 150 సీట్లు తమకు కచ్చితంగా వస్తాయంటున్నారు. అభ్యర్థుల జాబితాలో వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూలు కులాల వారు ఎక్కువ. ఎటువంటి నేరచరిత్ర లేనివారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తానుపోటీ చేయడంలేదనీ, పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యమనీ అంటున్నారు. తాను ఏ పార్టీతో జతకట్టబోనని పికె ప్రకటించినా, ఆర్జేడీ, కాంగ్రెస్‌తో ఆయన లోపాయికారీగా ఒక అవగాహనకు వచ్చారనే అభిప్రాయం వినిపిస్తోంది. అదేనిజమైతే అధిక సీట్లు సాధించి కింగ్ కావడం కంటే, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమిని అధికారంలోకి తేవడానికి ప్రశాంత్ కిశోర్ కీలక పాత్ర పోషించగలరని తెలుస్తోంది. ఆయన చెబుతున్నట్లుగా జన్ సురాజ్‌పార్టీకి 150 సీట్లు వచ్చే పరిస్థితి లేకపోయినా మూడులేదా నాలుగుశాతం ఓట్లతో 20 నుంచి 25 సీట్లు సాధించగలదని అంటున్నారు. గతంలో ప్రధాని మోడీకి చాలా సన్నిహితంగా ఉన్న పికెతర్వాత విభేదాలు వచ్చినా తిరిగి చేతులుకలపడానికి కూడా అవకాశాలున్నాయి. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. పికె ఇప్పుడు సొంతపార్టీ రాజకీయవ్యూహంతో సాగుతున్నారు గనుక ఎన్నికల అనంతరం సమీకరణాలు ఎలామారినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఆర్జేడీ, బిజెపిమధ్య బలాబలాలు తేలవలసివచ్చినప్పుడు పికె ఎటు మొగ్గుచూపుతారనే అంశంపైనే కొత్త ప్రభుత్వం ఆధారపడి ఉంటుందనవచ్చు. రాహుల్ గాంధీ కూడా ఓట్ల చోరీ ప్రచారంతో కొంత సంచలనం సృష్టించినా, చెప్పిన ‘ హైడ్రో జన్ బాంబు’ ఇప్పటికీ పేల్చకపోవడంతో ఆయన మాటలపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతున్నట్లే కనిపిస్తోంది. అంటే కాంగ్రెస్ కంటే జన్ సురాజ్ పార్టీయే ఎన్నికల అనంతరం కీలక పాత్ర పోషించవచ్చునీ, పికె కింగ్ మేకర్ పాత్రకే ప్రాధాన్యమిస్తారనీ భావిస్తున్నారు. బీహార్ రాజకీయాల్లోకి వేటగానిగా ప్రవేశించాననని చెప్పిన పికె ఎంత వేటాడుతారో, లేక ఆయన్నే మిగిలిన పార్టీలు ఆడుకుంటాయో చూడాలి. బీహార్ ప్రజలు కూడా ఈసారి ఎవరిని విశ్వసించాలో తెలియని అయోమయంలో పడినట్లు కనిపిస్తోంది. ఈసారి అంచనాలకు భిన్నమైన ఫలితాలే లభించగలవని పరిశీలకులు అంటున్నారు. ●



ప్రశాంత్ కిశోర్

దేశం
పెరూ

# కొత్త అధ్యక్షుడికీ ‘జెన్‌జడ్’ సవాళ్లు!

**గన్ని మోహన్**

దక్షిణ అమెరికా ఖండంలో చిన్న దేశం అయిన పెరూలో కూడా ఇప్పుడు జన్‌జడ్ ఆందోళనలు మిన్నంటాయి. ఫలితంగా ఉన్న అధ్యక్షురాలు పరారై ఇతర దేశానికి ఆశ్రయంకోసం పోవాల్సి వచ్చింది. ప్రస్తుత అధ్యక్షుడు జోస్ జెరీ కూడా రాజీనామా చేయాలన్నఆందోళనలు జెన్‌జడ్ కొనసాగిస్తోంది. పట్టుమని పదిరోజులు కూడా కాకముందే కొత్త అధ్యక్షుడికి జెన్‌జడ్ నిరసనల సెగ తీవ్రస్థాయిలోనే ఎదురైంది. నేపాల్, ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, కెన్యా, మొరాకోల్లో భారీఎత్తున ఎగిసిపడిన ఈ జన్‌జడ్ ఆందోళనలు పెరూను కూడా చుట్టుముట్టాయి. ఆందోళనకారులు నల్ల జెండాలు ధరించి వీధుల్లోకి వచ్చి నినాదాలు ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. ఒకప్పుడు శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో చోటు చేసుకున్న ఘర్షణలు హింసాత్మక సంఘటనలే ఇప్పుడు పెరూలో కూడా నెలకొన్నాయి. సుమారు వందమందికిపైగా గాయపడ్డారు. వీరిలో 80 మందివరకూ పోలీసులు పదిమంది జర్నలిస్టులు కూడా ఉన్నారు. మంచి వేతనాలు, పింఛన్లు అమలుచేయాలని, అవినీతిని అరికట్టాలని, అవినీతిని నిర్మూలించలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ జన్‌జెడ్ యువతరం తమ ఆందోళనలు కొనసాగిస్తోంది. ఇందులో భాగంగానే దశాబ్దకాలంలో ఏడో అధ్యక్షుడు కొద్దిరోజుల క్రితమే ప్రమాణం చేసిన జోస్‌జెరీ కూడా రాజీనామా చేయాలంటూ నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అతడు ఒక మహిళపై లైంగిక దాడి చేసాడని, పదవిలో కొనసాగేందుకు ఎంతమాత్రం అర్హుడు కాదని, అలాగే సంక్షేమకారక ప్రభుత్వం దిశగా తాను పనిచేస్తానని చెప్పినా నిరసనకారులు విశ్వసించడంలేదు. ప్రమాణం చేసిన వారం రోజుల్లోపే ఆయనతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు మొత్తం దిగిపోవాలంటూ నిరసనకారులు మరింత రెచ్చిపోతున్నారు. అవినీతిని సమూలంగా నిర్మూలించే ఆరుచట్టాలను నిర్వీర్యంచేసారని తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం దిగిపోవాలంటూవారు డిమాండ్ చేస్తున్నారు. నేరాలను కట్టడిచేయాలని, తుదముట్టించేందుకు తనకు కొన్ని విస్తృత అధికారాలు కావాలని పార్లమెంటులోకూడా ప్రసంగించేందుకు వచ్చిన జోస్‌జెరీ ఆందోళనకు జడిసేది లేదని, రాజీనామా చేసే ప్రసక్తేలేదని మొండికేసారు. అయితే ఆందోళనల్లో కాల్పుల సంఘటనపై విచారణ జరిపిస్తామని హామీ మాత్రం ఇచ్చారు. చనిపోయింది హిప్‌హాప్ గాయకుడు ఎడ్యురాడో రూయిజ్ కావడంతో నిరసనలు మరింతపెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో చెలరేగిన యువతరం ఆందోళనలతరహాలోనే ఇప్పుడు పెరూలో కూడా ఉన్నాయి. ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్, ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఉన్న దేశంగా నిలిచింది. అయితే దేశంలో ప్రజ్వరిల్లిన ఈ ఉద్యమం మళ్లీ ప్రభుత్వాన్ని కుప్పకూల్చే స్థితికితెచ్చింది. బ్రెజిల్ అర్జంటీనాల తర్వాత దక్షిణ అమెరికా ఖండంలో మూడో అతి పెద్ద దేశం అయినా ఇటీవలికాలంలో చెలరేగిన హింస గతంలో ఎన్నడూ కూడా సంభవించ లేదు. కారణం ప్రభుత్వాల్లో పారదర్శకత ఉండా లని, ప్రజల సంక్షేమం, ఉపాధికల్పన వంటివి రానురాను కనుమరుగవుతున్నాయన్న ఆక్రోశం అక్కడి యువతలో పేరుకునిపోయాయి. గత అధ్యక్షురాలు డినా బోలువార్టేను పెరూకాంగ్రెస్ తొలగించి ఆయన స్థానంలో 38ఏళ్ల న్యాయవాది జోస్‌జెరీని నియమించింది. నేరాలను కట్టడి చేయడంలో డెన్ బోలువార్టే ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వంలో ఎంతమాత్రం కొనసాగేందుకు వీలులేదంటూ ప్రవేశపెట్టిన పదవీచ్యుతి తీర్మానం మెజార్టీ సభ్యులు ఆమోదించడంతో వెంటనే తొలగించడం, ఆపై జోస్‌జెరీ నియామకం చకచకా జరిగిపోయాయి. అయితే జెరీ నాయకత్వంపై జెన్‌జెడ్‌కు నమ్మకంలేదు. ఎందుకంటే దేశంలో ప్రజలను బెదిరించి దోపిడీ చేస్తున్న ఫిర్యాదులు 15,989కిపైగా వచ్చాయి. గత ఏడాదికంటే 28శాతం పెరిగిపోయాయి. రెండేళ్ల క్రితం కూడా ఇలాంటి ఉద్యమమే నడిచింది. అయితే ఆనాటి ఉద్యమాన్ని ప్రభుత్వం అణిచివేసింది. ప్రభుత్వం అధికార దమనకాండ నిర్వహించిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. 50మందికిపైగా ఆనాడు చనిపోయారు. అయితే ఇప్పటి ఆందోళన వేరుగాఉంది. అవినీతి, నేరాలను సమూలంగా కట్టడిచేసే ప్రభుత్వం కావాలని, అలాగే యువతరానికి ఉపాధి భరోసాతోపాటు పింఛన్లు కూడా కల్పించాలంటూ ఆందోళనలు కొనసాగాయి. కొత్త ఉద్యమం నెలరోజులనుంచే ప్రారంభమైనా పెరూలో కొత్తఅధ్యక్షుడికి సైతం ఈనిరసన సెగలు తగిలాయి. అందుకు కారణాలు కూడా అనేకం కనిపిస్తున్నాయి. జోస్‌జెరీదికూడా నిరంకుశ మనస్తత్వమేనని, గతంలో ఒక మహిళపై అత్యాచారం చేసారన్న ఆరోపణలున్నాయి. పెరూలో లైంగిక హింస ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తారు. అందువల్లనే ఇప్పుడు జెన్‌జడ్‌తరం ప్రస్తుత అధ్యక్షుడు కూడా దిగిపోవాలని, అసలు మొత్తంప్రభుత్వం రాజీనామాచేసి తిరిగి ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఉన్నారు. అంతేకాకుండా జోస్‌జెరీ రద్దుచేసిన చట్టాలను పునరుద్ధరించాలని, నేరాలను కట్టడిచేయాలంటే ఈచట్టాలే ముఖ్యమని ఆందోళనకారులు చెపుతున్నారు. వీటిని రద్దుచేయడంవల్ల క్రిమినల్ ముఠాలకు మద్దతిచ్చినట్లయిందని జోస్‌పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు జెన్‌జడ్ నిరసనల్లో పాల్గొంటున్న మహిళలే అధికశాతం జోస్‌ని అంగీకరించడంలేదు. రేపిస్ట్ జెరీ అని నినాదాలుచేస్తూ చప్పట్లుకొడుతూ దిగిపోవాలంటూ డిమాండ్ చేస్తుండటం కొత్త అధ్యక్షుడికి ఆదిలోనే సవాళ్లు ఎదుర్కొనక తప్పడంలేదు. కేవలం పింఛన్‌ఒక్కటే కాకుండా ఇతరత్రా ప్రజల్లో అభద్రతాభావం పెరిగింది. ప్రభుత్వ సామర్థ్యంపై అపనమ్మకం ఏర్పడింది. అవినీతిని కట్టడిచేయలేని ప్రభుత్వం మాకొద్దు అంటూ ఈయువతరం వీధుల్లోకి రావడంతో ఇపుడు పెరూ మొత్తం అసంతృప్తిజ్వాలల్లో రగిలిపోతున్నది. రాజీనామాకు మొండికేసిన కొత్త అధ్యక్షుడు జోస్‌జెరీ ఈసవాళ్లను ఎలా ఎదుర్కొంటారన్నదే ఇప్పుడు ఆదేశంలోరాజకీయ పరిశీలకులకు అంతుబట్టకుండా ఉంది. ●




జోస్ జెరీ

# బిసి రిజర్వేషన్ల రక్షణ కవచం తొమ్మిదో షెడ్యూల్

**పుల్లెంల గణేష్**

భారతీయ పౌర సమాజంలో ప్రస్తుతం అంతర్గతంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలల్లో అతిపెద్దది కుల గణనతో కూడిన జనగణన. మరీ ముఖ్యంగా చెప్పాలంటే బీసీ కులాల సమస్యలే నేడు దేశసమస్య. మరిఇంత పెద్ద సమస్యకి శాశ్వత పరిష్కార మార్గం చూపించకుండా, అగ్రకుల పాలకవర్గాలు తరతరాలుగా బీసీల స్థితిగతులను మార్చడానికి పాటుపడడం లేదు అంటే ఉద్దేశపూర్వకంగానే ఆయా రాష్ట్రాలను, కేంద్రాన్ని పాలిస్తున్న అగ్రకుల పాలక వర్గాలు పార్టీలకతీతంగా బీసీ కులాల అభివృద్ధి వ్యతిరేకులుగా నిరూపించుకుంటున్నారు కదా. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమకాలీన అంశాల్లో బీసీకులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలనే అంశం విపరీతంగా చర్చకు వస్తున్నది. అందుకు ప్రధాన కారణం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి కమిటీ తీర్మానంలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం బీసీ కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అందులో భాగంగా ముందుగా వివిధ సామాజిక వర్గం వారీగా కులగణన చేపట్టి 56 బీసీ కులాలు, 18ఎస్సీ కులాలు, 12ఎస్టి కులాలు, 15అగ్రకులాలు ఉన్నాయని లెక్కించడం జరిగింది. ఐతే భారత రాజ్యాంగంలో 50 శాతం పైబడి రిజర్వేషన్లు దాటకూడదని ఎక్కడ లేనప్పటికీ ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా తీర్పులో(1992) ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు మించకూడదని తీర్పునివ్వగా, నేడు స్థానిక సంస్థల్లో కూడా 50 శాతం రిజర్వేషన్స్ మించకూడదని ఆధునిక అనాగరిక చర్యకు నిదర్శనం. ఎందుకంటే భారతదేశం అంటేనే విభిన్న సంస్కృతుల సమ్మేళనం కాబట్టి జనాభా దామాషా ప్రకారం ప్రతి కులానికి వారి జనాభా ప్రకారం సామాజిక, రాజకీయ, ఆర్థిక ఇలా సమస్తరంగాల్లో సమాన వాట దక్కాలి. అదే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య పార్లమెంటరీ ప్రభుత్వంతో కూడిన స్వాతంత్ర, గణతంత్ర రాజ్యానికి నిదర్శనం. కాబట్టి భారతీయ కుల, మత అసమానత సమాజంలో సామాజిక రుగ్మతలని రూపుమాపడానికి సమసమాజ నిర్మాణంలో భాగంగా భారత రాజ్యాంగంలో రిజర్వేషన్స్ పొందుపరచబడం వాటి ఉద్దేశం తప్ప, ఆర్థికంగా వెనుకబడ్డారని నెపంతో రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధం, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా అగ్రకులాలని ఆకర్షించడానికి 5 శాతంకూడా లేని అగ్రకుల పేదల కోసం ఆర్థిక అంశాల పేదరికన్ని జోడించి ఈ ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకురావడం అంటే ఒక రకంగా దేశంలో తరతరాలుగా ఏ ఆధారం లేక కడు పేదరికంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్నాయి. అగ్రకులాల నుండి ఎలాంటి సామాజిక రాజకీయ పోరాటలు జరగనప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం రెండవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తదనంతరం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చి, ఒకవిధంగా అణగారిన వర్గాల రిజర్వేషన్స్ పెంచకుండా అగ్రకులాల అభివృద్ధికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు మరింత ఉపయోగకరంగా ఉండడం గమనర్హం. ఇకపోతే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్స్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసిలకి ఇస్తామని జీవో.9 ను తీసుకురవడం గమనార్హం. కానీ ఈ ఒక్క జీవో హైకోర్టులో టెక్నికల్‌గా బలపడలేక కోర్టు ఈ ఒక్క అంశంపై స్టే ఇవ్వడం జరిగింది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా అక్కడ కూడా హైకోర్టు తీర్పును సమర్థించడం అంటే, తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ బీసిల 42 శాతం రిజర్వేషన్ల పట్ల నిబద్ధతతో లేదని నిరూపించుకుంది. నిజంగా కాంగ్రెస్ పార్టీకి, అగ్ర నాయకత్వం అయిన రాహుల్ గాంధీ, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల అభివృద్ధిపట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే కేంద్రప్రభుత్వంపై సామాజిక, రాజకీయ పోరాటం చేసి పార్లమెంటు చట్టం ద్వారా 9వ షెడ్యూల్లో బీసీ




రిజర్వేషన్ల అంశాన్ని పెట్టించి శాశ్వత పరిష్కార మార్గం చూపే వజ్రకవచం లాంటి రక్షణ చట్టాన్ని తేవాల్సి ఉండే, కానీ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం, రాష్ట్ర నాయకత్వం బీసీల అభివృద్ధి పట్ల నిబద్ధతో లేదని స్పష్టంగా నిరూపితం అవుతున్నది. అదేవిధంగా రాష్ట్రంలో సామాజిక, రాజకీయ పోరాటం చేసే బీసీ సంఘాలు, నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకి 42 శాతంరిజర్వేషన్స్ ఇవ్వాలనే అంశంపై దృష్టి పెడుతున్నారు తప్ప, విద్యా, ఉద్యోగ అంశాల్లో కూడా సమాజంలో 56 శాతం ఉన్న బీసీలకు కనీసం 42శాతం ఐన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంపై పోరాటం చేయకపోవడం రాష్ట్రంలో బీసీ సమాజంలో సరైన అవగాహన, చైతన్యం లేదని చెప్పడానికి నిదర్శనం. నాడు స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా అంబేద్కర్ వెంట ఎస్సీ, ఎస్టీలు ఉండబట్టి రాజ్యాంగబద్ధ విద్యా, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కాయి. కానీ అంబేద్కర్ వెంట నడవకుండా, అగ్రవర్ణ నాయకుల పెత్తనం ఉండే కాంగ్రెస్‌లోని పెద్దల మాయలోపడి నాడు బీసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు సాధించుకోలేకపోయారు. తర్వాత మండల కమిషన్ ఉద్యమంలో బీసీలు అధికంగా పాల్గొని జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించుకోలేకపోయారు. గతంలో మండల కమిషన్ సిఫారసులని అమలు చేయాలని మాన్యశ్రీ కాన్షీరాం దాదాపు రెండు నెలల పాటుపార్లమెంట్ ముందు టెంట్ వేసుకొని ధర్నా చేయడం మూలంగా వి.పి.సింగ్ ప్రభుత్వం ఓబిసిలకి విద్య, ఉద్యోగాల్లో 27 రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టం చేయడం గమనించడం. అందులో భాగంగానే ఆయా రాష్ట్రాల్లో ఉన్న బీసీకులాలకు తగిన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఇవ్వగలుగుతున్నాయి. కానీ ఒక తమిళనాడు రాష్ట్రంలో మాత్రం ఆ రాష్ట్రంలో ఉన్న సామాజిక, రాజకీయ చైతన్యం మూలంగా పార్టీలకతీతంగా నాటి ముఖ్యమంత్రి ఐన జయలలిత కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బీసీల కోసం 69 శాతం రిజర్వేషన్స్ సాధించుకొని రక్షణ కవచం లాంటి 9వ షెడ్యూల్లో పెట్టించుకోవడం గమనార్హం. తమిళనాడు రాష్ట్రం మాదిరిగా తెలంగాణలో కూడా 9 వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్స్ అంశాన్ని పెట్టించి బలమైన రక్షణ కవచం తీసుకురావాలని కొందరు పెద్దలు 42 శాతం రిజర్వే షన్స్ సాధన సమితి పేరుతో బలమైన సామాజిక, రాజ కీయ పోరాటలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కానీ బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతంరిజర్వేషన్స్ సాధించడం కోసం పార్టీలకి అతీతంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం అంటే అగ్రకుల పార్టీలలో ఉండే ఆధిపత్య పాలక వర్గాల మధ్య ఉండే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక స్వార్థ స్వభావం ఏవిధంగా ఉందో బహిర్గతంగా నిరూపణ కబడుతున్నది. కానీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకి, బిఆర్‌ఎస్ నాయకులకు, బిజెపి నాయకులకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత ఉంటే ఎందుకు కేంద్ర ప్రభుత్వంపై బలమైన సామాజిక రాజకీయ పోరాటాలుచేసి బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్స్ సాధించలేకపోతున్నారు. ఇందులో ఉన్న సత్యాన్ని గ్రహించి 56 శాతం ఉన్న బీసీ సమాజం అగ్రకుల నాయకులకు అభిముఖంగా స్వశక్తిగా, స్వధర్మంతో స్వీయ రాజకీయ వేదికతో పోరాటం చేసి బీసీ సమాజమే తమ హక్కులను సాధించుకోవాలి తప్ప, అగ్రకుల పార్టీ నాయకులపై ఆధారపడడం అంటే, బలమైన జనబలాన్ని కలిగిఉండి, తమశక్తిని తాము తెలుసుకోకపోవడం అంటే బీసీలు స్వీయ పరీక్ష చేసుకోవాలి. ఇకనైనా బిసి సమాజం ఈ అగ్రకుల పాలక వర్గాలైన రెడ్డి, వెలమ, కమ్మ భూస్వామ్య రాజకీయ, పెట్టుబడిదారుల క్షుద్ర రాజకీయాలను గమనిస్తూ స్వీయ రాజకీయ పార్టీ వేదికగా స్వశక్తి, స్వధర్మ రాజకీయాలు చేస్తూ.. ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు వంటి బీసీ నాయకత్వం కలిగిన ప్రభుత్వాలని ఆదర్శంగా తీసుకొని తెలంగాణరాష్ట్రంలో కూడా బీసీ కులాల ఆధ్వర్యంలో బలమైన నాయకత్వాన్ని నడిపిస్తూ, రాష్ట్రంలో అగ్రకులాలకి అభిముఖంగా బీసీలసామాజిక, రాజకీయ, సాంస్కృతిక చైతన్యాన్ని, ఐక్యతని ప్రదర్శించి రాష్ట్రం, కేంద్రంలో బీసీల నాయకత్వాన ప్రభుత్వాలనిఏర్పా టు చేసినప్పుడే ఒక్క బీసీలవే కాదు, ఎస్సీ, ఎస్టీల అణగారిన వర్గాల తరతరాల సకల సమస్యలకి శాశ్వత పరిష్కార మార్గం చూపబడుతాది అనే చారిత్రక సత్యాన్నిఅందరూ గ్రహించాలి. ●


# మీరు రగిలించిన నిప్పు.. మీ ఇంటినే కాలుస్తోంది!

## పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్ర విమర్శలు



**కాబూల్, అక్టోబరు 18:** పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్ మధ్య ఘర్షణలు మళ్లీ భగ్గుమన్నాయి. అఫ్ఘాన్‌లోని పాక్టికా ప్రావిన్స్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ముగ్గురు యువ క్రికెటర్లుసహా పలువురు మృతి చెందారు. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీంమునీర్‌పై అఫ్ఘాన్ మాజీ ఎంపి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్ ఎగదోస్తున్న ఉగ్రవాదం అనే మంట.. ఆయన ఇంటినే (పాక్‌ను ఉద్దేశిస్తూ) కాల్చేస్తోందని వ్యాఖ్యానించారు. తాజా దాడులపై అఫ్ఘాన్ మాజీ ఎంపి మరియం సోలైమాంఖిల్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాక్‌ది పిరికిచర్య అంటూ దాడులను తీవ్రంగా ఖండించారు. భారత్, అఫ్ఘాన్‌లపై పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, దాని సైన్యం దశాబ్దాలుగా ఇదే హింసకు పాల్పడుతోందన్నారు. వాళ్లు చేసే దాడుల్లో యువ క్రికెటర్లు, చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకరమన్నారు. ఈ క్రమంలోనే ఆమె పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఉగ్రవాదుల్ని పెంచి, వారిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. 'మీరు ఎగదోసిన మంటే..

మీ సొంత ఇంటిని కాల్చేస్తోందని గుర్తు పెట్టుకోండి' అని వ్యాఖ్యానించారు. ఇక, అఫ్ఘాన్‌కు భారత్ మద్దతును ఆమె ప్రశంసించారు. ఇటీవల అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి ఆమీర్ ముత్తాఖీ ఇక్కడ పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్‌కు అఫ్ఘాన్ దగ్గరవ్వడాన్ని పాక్ సహించలేకపోతుందని విమర్శించారు. మా ఇరుదేశాల మధ్య శాంతిని చూడలేకపోతుందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా తీవ్రవాద భావజాలానికి వ్యతిరేకంగా భారత్-అఫ్ఘాన్ మధ్య బలమైన సహకారం ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) ప్రకటించింది. 48 గంటపల కాల్పుల విరమణ పూర్తయిన వెంటనే ఈ దాడులు జరగడం గమనార్హం.



# అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులు

**- ముగ్గురు క్రికెటర్లతో సహా 8 మంది మృతి - మరో ఏడుగురికి గాయాలు - పిరికిపంద చర్యగా అభివర్ణించిన అఫ్ఘాన్ - భారత్ సహా ప్రపంచ దేశాలు ఖండన - దాడులు మా పనే: పాక్ అంగీకారం - తీరుమారని పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ - భారత్‌పై మళ్లీ అణు బెదిరింపులు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్, అఫ్ఘన్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. ఈస్టర్న్ పాక్టికా ప్రావిన్స్‌పై శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు అఫ్ఘన్ క్రికెటర్లు ఉన్నారు. ఆ ముగ్గురిని కబీర్, సిగ్బతుల్లా, హరూన్‌లుగా గుర్తించినట్లు అఫ్ఘన్ క్రికెట్ బోర్డు తెలిపింది. పాక్ సరిహద్దులోని తూర్పు పాక్టికా ప్రావిన్స్‌లోని షరానా నుంచి ఉర్గున్‌కు తిరిగొచ్చి సమావేశమై ఉండగా దాడి జరిగిందని అఫ్ఘన్ అధికార వర్గాలు వెల్లడించాయి. పాక్ దాడిని పిరికిపంద చర్యగా తాలిబన్ ప్రభుత్వం అభివర్ణించింది. భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయి. ఈ దాడికి నిరసనగా, పాకిస్థాన్‌తో జరగాల్సి న త్రైపాక్షి క టీ20 సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్లు అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు(ఎసిబి) ప్రకటించింది. అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సి న ఈ ట్రైసిరీస్ అనిశ్చితిలో పడింది. అయితే, అఫ్ఘన్ సరిహద్దుల్లోని టీటీపీ అనుబంధ సంస్థ అయిన హఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని కచ్చితత్వంతో కూడిన వైమానిక దాడులు చేశామని పాక్ అంగీకరించింది. ఈ ఘటనపై అఫ్ఘన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక పాకిస్తాన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాక్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన పేర్కొన్నారు. పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషమని, పాకిస్థాన్ చట్టవిరుద్ధమైన చర్యలతో మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిందంటూ ఫైర్ అయ్యాడు. ఈ మానవ హక్కుల ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని రషీద్ ఖాన్ డిమాండ్ చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో తోక ముడిచిన పాక్ ఇప్పటికీ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తాజాగా మరోసారి భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు. కాకుల్‌లోని పాకిస్థాన్ మిలటరీ అకాడమీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. అణ్వాయుధ ప్రపంచంలో పోరాటాలకు తావులేదని అంటూనే భారత్‌పై విషం కక్కారు. భారత్ నుంచి రెచ్చగొట్టే చర్యలు చిన్నగా ఉన్నా పాకిస్తాన్ ఊహించని విధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఇస్తుందని అన్నారు. పాక్ తన శక్తి సామర్థ్యాలను పెంచుకుంటోందని, భారత భౌగోళిక భద్రతను దెబ్బతీయగలమని అన్నారు. యుద్ధం తర్వాత పరిణామాలకు భారత్ బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. భారత్ ఏదైనా రెచ్చగొట్టే చర్యకు పాల్పడితే తమ నుంచి నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. పాక్‌లో ఉంటున్న అఫ్ఘనిస్తానీలు వెంటనే దేశాన్ని వీడాలని పాక్ రక్షణ శాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. పాక్ భూభాగం, ఇక్కడి వనరులు 250 మిలియన్‌ల మంది పాక్ పౌరులకేనని స్పష్టం చేశారు. ఆత్మగౌరవం ఉన్న ఏ దేశం విదేశీ భూమి, వనరులపై ఆధారపడదని అన్నారు. అఫ్ఘనిస్తానీల కోసం కాబుల్‌లో ఇస్లామిక్ ప్రభుత్వం ఒకటి ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఇప్పుడు పాకిస్తాన్- అఫ్ఘనిస్తాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో లంచ్ సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. పాక్ దాడి చేసిందో లేదా అఫ్గాన్ నుంచి దాడి జరుగుతుందో నాకు అర్థమైంది. నేను గానీ దానిని పరిష్కరించాల్సి వస్తే, దాన్ని పరిష్కరించడం నాకు సులభం అని వ్యాఖ్యానించారు.



# ట్రంప్‌తో భేటీ వేళ పుతిన్‌ను అరెస్టు చేస్తారా?

**వాషింగ్టన్, అక్టోబరు 18:** అమెరికా రాష్ట్రం అలాస్కాలో భేటీ తర్వాత.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధాన్ని ముగించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోన్న ట్రంప్.. ఈసారి ఐరోపాకు చెందిన హంగరీ దేశంతో పుతిన్‌తో భేటీ కానున్నారు. దీనికి సంబంధించి ఇంతవరకు తేదీలు ఖరారు కాలేదు. ఈ సమావేశం వేళ.. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) జారీ చేసిన వారెంట్ కింద పుతిన్‌ను అరెస్టు చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి. ఐసిసికి ప్రత్యేకంగా పోలీసు దళం అంటూ ఏదీ లేకపోవడంతో సొంతంగా అరెస్టులు చేయలేదు. అరెస్టు వారెంటును అమలు చేయడానికి సభ్య దేశాలపై అధారపడుతుంది. దీని ప్రకారం.. రష్యా అధ్యక్షుడి విమానం తమ గగనతలంలోకి ప్రవేశించగానే హంగరీ, దాని పొరుగు దేశాలు సెర్బియా, రొమేనియా ఆయనను అరెస్టు చేసేందుకు వీలుంటుంది. దీనికి సంబంధించి జర్మనీ నుంచి హంగరీకి రిక్వెస్ట్ కూడా వచ్చింది. ఐసిసిలో హంగరీ సభ్యదేశమే అయినప్పటికీ.. ఆ సభ్యత్వాన్ని వదులుకోవాలని ప్రధాని విక్టర్ ఒర్బన్ నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్‌లోనే దానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. అయినాసరే, అరెస్టు చేయడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఒర్బన్ చిరకాల మిత్రుడు. అదే సమయంలో రష్యాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ రక్షణకు హంగరీ హామీ ఇస్తోంది.

# ప్రశాంత్‌కిశోర్‌కు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ప్రశంసలు!

**పాట్నా, అక్టోబరు 18:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో జన్ సూరజ్ పార్టీ అధినేత, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌పై రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ చేపట్టిన ఉద్యమం రాష్ట్ర రాజకీయాలపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని, ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ కచ్చితంగా కొన్ని స్థానాలను గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. హరివంశ్ మాట్లాడుతూ, ప్రధాన రాజకీయ పక్షాలు పట్టించుకోవడం మానేసిన కీలకమైన ప్రజా సమస్యలను ప్రశాంత్ కిశోర్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. అయితే, ఈ సమస్యలకు పరిష్కారం దొరకడానికి చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. పీకే లేవనెత్తుతున్న అంశాలను ప్రస్తుతం ఇతర పార్టీలు కూడా ప్రస్తావిస్తున్నప్పటికీ, వాటికి తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ రాజకీయ విధానాన్ని ఆయన ప్రముఖ సోషలిస్టు నేతలు జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియాలతో పోల్చారు. 1967 నాటికి ఆ నేతలు లేవనెత్తిన ప్రజా సమస్యలు రాజకీయాలను ఎలా ప్రభావితం చేశాయో గుర్తుచేశారు. అదేవిధంగా, ప్రశాంత్ కిశోర్ ప్రస్తావిస్తున్న అంశాలు కూడా భవిష్యత్తులో బీహార్ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయని ఆయన అంచనా వేశారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు.

# రిజర్వుబ్యాంకు బంగారం నిల్వలు రూ.9 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** భారత రిజర్వ్ బ్యాంక్ పెద్ద ఎత్తున బంగారం కొనుగోళ్లు జరుపుతోంది. ఇప్పుడు చరిత్రలో తొలిసారి భారత్‌లో బంగారం నిల్వలు 100 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించాయి. చరిత్రలో ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఈ మేరకు ఆర్బీఐ ఇటీవల విదేశీ మారకపు నిల్వలకు సంబంధించిన డేటా విడుదల చేసింది. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతుండటం వల్ల కూడా ఆర్బీఐ గోల్డ్ కొనుగోలు చేస్తోంది. మొత్తం భారత్‌లో బంగారం నిల్వలు ఇటీవల వారం వ్యవధిలోనే 3.595 బిలియన్ డాలర్లు పెరిగి విలువ అక్టోబర్ 10 నాటికి 102.365 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఏకంగా రూ. 9 లక్షల కోట్లకుపైనే ఉంటుంది. అయితే ఇక్కడ బంగారం నిల్వలు పెరిగినా ఓవరాల్‌గా విదేశీ మారకం నిల్వలు మాత్రం తగ్గాయి. ఇది 2.18 బిలియన్ డాలర్లకుపైగా తగ్గి 697.784 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మొత్తం ఫారెన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్‌ల్లో బంగారం నిల్వలు 14.7 శాతానికి చేరగా 1996-97 తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం. గత దశాబ్ద కాలంలో భారత్.. బంగారం నిల్వల్ని వేగంగా పెంచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో విదేశీ మారకంలో అప్పుడు 7 శాతంగా ఉండగా ఇప్పుడు రెట్టింపు చేస్కొని ఏకంగా 15 శాతానికి పెంచుకోవడం విశేషం. ఇది కేంద్ర బ్యాంక్ బంగారం కొనుగోలు చేయడాన్ని ధరల పెరుగుదలను ప్రతిబింబిస్తుందని చెప్పొచ్చు. ఏదేమైనా గతేడాది కంటే ఈ సంవత్సరం.. ఆర్బీఐ బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేయలేదు.

# ప్రపంచ మార్కెట్లను శాసించే సత్తా భారత్‌కే

## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన వరల్డ్ సమ్మిట్‌లో ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి.

# 27 నెలలుగా జీతాలే లేవు..

## పంచాయితీ ఆఫీసు ముందే వాటర్ మ్యాన్ ఆత్మహత్య!



**కాలాబురాగి, అక్టోబరు 18:** 27 నెలలుగా జీతం రావడం లేదన్న మనస్తాపం ఓపక్క.. అధికారుల వేధింపులు మరోపక్క. తాళలేక ఓ వాటర్ మ్యాన్ తాను పనిచేస్తున్న పంచాయతీ కార్యాలయం ముందే ఆత్మహత్య చేసుకున్నాడు. కర్ణాటకలోని చామరాజనగర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. హుంగనూరు గ్రామ పంచాయతీలో 2016 నుంచి వాటర్ మ్యాన్‌గా పనిచేస్తున్న చికూస నాయక అనే వ్యక్తి, తనకు రావాల్సి న జీతాల కోసం ఏళ్లుగా పోరాడుతున్నాడు. తన ఆవేదనను వివరిస్తూ రాసిన సూసైడ్ నోట్‌లో పలు కీలక విషయాలను వెల్లడించాడు. నాకు 27 నెలలుగా జీతం రాలేదు. ఈ విషయంపై పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ), గ్రామ పంచాయతీ అధ్యక్షురాలికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. చివరికి జిల్లా పంచాయతీ సీఈఓను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేగాక పీడీఓ రామే గౌడ, పంచాయతీ అధ్యక్షురాలి భర్త మోహన్ కుమార్ తనను మానసికంగా తీవ్రంగా వేధించారని చికూస నాయక ఆరోపించాడు. సెలవు అడిగితే నా స్థానంలో వేరే వ్యక్తిని చూసుకుని వెళ్లమనేవారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆఫీసులోనే ఉండమని బలవంతం చేసేవారు. వారి వేధింపుల వల్లే నేను చనిపోతున్నాను. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూసైడ్ నోట్‌లో కోరాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సూసైడ్ నోట్ ఆధారంగా పీడీఓ, గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు, ఆమె భర్తపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. ఘటన జరిగిన వెంటనే జిల్లా పంచాయతీ సీఈఓ స్పందించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పీడీఓ రామే గౌడను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దురదృష్టకర సంఘటనపై కర్ణాటక బీజేపీ, సిద్ధరామయ్య ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆత్మహత్యల భాగ్యంలో మరో ప్రభుత్వ ఉద్యోగి బలి అయ్యాడు.



# ఉక్రెయిన్ అధ్యక్షుడితో అమెరికా అధ్యక్షుడి భేటీ!

## అందంగా ఉన్నారంటూ జెలెన్‌స్కీకి ట్రంప్ కితాబు

**వాషింగ్టన్, అక్టోబరు 18:** గాజాపై హమాస్ ఇజ్రాయెల్‌లమధ్య ఒప్పందం పూర్తిచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఉక్రెయిన్‌రష్యా యుద్ధంపై పూర్తిగా దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ భేటీ అయ్యారు. తోమహాక్ క్షిపణులు, ఇతర ఆయుధాల కోసం జెలెన్‌స్కీ అమెరికా చేరుకున్నారు. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. క్యాబినెట్ రూమ్‌లో జరిగిన లంచ్ మీటింగ్‌కి జెలెన్‌స్కీ స్టైలిష్ షూట్ ధరించి వచ్చారు. ఆ సూట్ అధ్యక్షుడి దృష్టిని ఆకర్షించింది. జాకెట్ నిజానికి చాలా స్టైలిష్‌గా ఉంది. ఇందులో మీరు చాలా అందంగా కనిపిస్తున్నారు అంటూ అధ్యక్షుడు కితాబిచ్చారు. అక్కడితో ఆగకుండా అవును, చాలా అందంగా అంటూనే ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

# స్వదేశీ పరిజ్ఞానంతో శ్వాసకోశ వ్యాధులకు ఔషధం తయారీ

## కొత్త యాంటీ బయాటిక్ 'నాఫిథ్రోమైసిన్' అభివృద్ధి

**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** వైద్య పరిశోధన రంగంలో భారత్ ఒక కీలక మైలురాయిని అందుకుంది. దేశంలోనే తొలిసారిగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'నాఫిథ్రోమైసిన్' అనే కొత్త యాంటీబయాటిక్‌ను అభివృద్ధి చేసినట్టు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ శనివారం ప్రకటించారు. మొండిగా మారిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఈ యాంటీబయాటిక్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఒక వైద్య సదస్సులో ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా క్యాన్సర్ రోగులు, మధుమేహం అదుపులో లేని వారికి ఈ కొత్త ఔషధం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ ఔషధానికి సంబంధించిన ఆలోచన, అభివృద్ధి, క్లినికల్ ప్రయోగాలు అన్నీ పూర్తిగా భారత్‌లోనే జరగడం ఫార్మా రంగంలో ఆత్మనిర్భరతకు నిదర్శనమని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో, హీమోఫిలియా వ్యాధికి జన్యు చికిత్సలో కూడా భారత్ చరిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి వెల్లడించారు. దేశీయంగా నిర్వహించిన తొలి క్లినికల్ ట్రయల్ విజయవంతమైందని, ఈ చికిత్స ద్వారా 60 నుంచి 70 శాతం వరకు వ్యాధిని సరిదిద్దగలిగామని ఆయన చెప్పారు. ప్రయోగాల ఫలితాలను ఖిన్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌ఖిలో ప్రచురించారని, వైద్య పరిశోధనల సత్తాను ప్రపంచానికి చాటిందని అన్నారు.

# మొజాంబిక్ తీరంలో పడవ బోల్తా

## ముగ్గురు భారతీయులు మృతి




**మపుటో, అక్టోబరు 18:** మొజాంబిక్‌లోని బీరా పోర్టు తీరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారతీయులతో ప్రయాణిస్తున్న ఒక బోటు బోల్తా పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఈ దురదృష్టకర సంఘటనను మొజాంబిక్‌లోని భారత హైకమిషన్ అధికారికంగా ధ్రువీకరించింది. అసలేం జరిగిందంటే సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మంది భారతీయులతో ఒక బోటు బయలుదేరింది. బీరా పోర్టు సమీపంలో ఈ సిబ్బంది బదిలీ ప్రక్రియ జరుగుతుండగా, అనుకోని రీతిలో బోటు నీటిలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

# సంక్షిప్తంగా..

## విమానం గాలిలో ఉండగా లగేజీలో మంటలు

**బీజింగ్, అక్టోబరు 18:** విమానం గాల్లో ఉన్న సమయంలో ఓ ప్రయాణికుడి లగేజీలో మంటలు చెలరేగిన ఘటన చైనాలో చోటుచేసుకుంది. లగేజీలోని బ్యాటరీ పేలడంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. విమానంలో పొగ చేరడంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎయిర్ చైనా విమానయాన సంస్థకు చెందిన విమానం శనివారం తూర్పు చైనాలోని హాంగ్‌జౌ నుంచి కొరియాలోని సియోల్ సమీపంలోని ఇంచియాన్‌కు బయల్దేరింది.



విమానం గాలిలోకి లేచిన కొంత సేపటికే ఓ ప్రయాణికుడి లగేజీలోని లిథియం బ్యాటరీ పేలడంతో మంటలు అంటుకున్నాయి. మంటలు ఓవర్‌హెడ్ బిన్ నుంచి బయటకు రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.

## సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి రూ.20 వేలు జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఐఆర్ఎస్ ఆఫీసర్, మాజీ ఎన్సీబీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే కేసులో కేంద్రానికి 20 వేల జరిమానా విధించింది ఢిల్లీ హైకోర్టు. సమీర్ వాంఖడే ప్రమోషన్‌కు చెందిన కేసులో దాఖలు చేసిన పిటీషన్‌లో కొన్ని వాస్తవాలను దాచిపెట్టిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఫైన్ వేసింది. జస్టిస్ నవీన్ చావ్లా, మధు జైన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. అభ్యర్థన దాఖలు చేయడానికి ముందు కేంద్రం అన్ని అంశాలను వాస్తవికంగా చెప్పాలని ధర్మాసనం పేర్కొన్నది. షారూక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను ఓ రేవ్ పార్టీ కేసులో అరెస్టు చేసిన సమయంలో సమీర్ వాంఖడే అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం సమీర్ వాంఖడే ఆర్థిక శాఖకు చెందిన రెవెన్యూ డిపార్టమెంట్‌లో అదనపు కమిషనర్‌గా చేస్తున్నారు. షారూక్ కుమారుడిని అరెస్టు చేసిన సమయంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోలో ముంబై జోనల్ డైరెక్టర్‌గా చేశారు. ఒకవేళ అర్హుడైతే వాంఖడేను జాయింట్ కమిషనర్‌గా ప్రమోట్ చేయాలని కేంద్రానికి క్యాట్ ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 29వ తేదీన తన తీర్పులో సమర్థించింది.

## శబరిమలై ఆలయ ప్రధాన పూజారిగా ఇడి ప్రసాద్



**పతనంతిట్ట, అక్టోబరు 18:** కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ప్రధాన పూజారిగా ఈడీ ప్రసాద్ ఎంపికయ్యారు. ఆయన స్వగ్రామం త్రిసూరు జిల్లాలోని చాలకుడి. సంప్రదాయ పద్ధతిలో డ్రా విధానంలో మేల్‌సంతిని ఎంపిక చేశారు. ఇవాళ ఉదయం 8 గంటలకు సన్నిధానంలో ప్రధాన పూజారి ఎంపిక ప్రక్రియ జరిగింది. ప్రస్తుతం ఆరేశ్వరం శ్రీ ధర్మ శాస్త ఆలయంలో ప్రసాద్ పూజారిగా చేస్తున్నారు. పాండలం రాచ కుటుంబానికి చెందిన కశ్యప వర్మ ఆధ్వర్యంలో శబరిమల మేల్‌సంతి డ్రా జరిగింది. శబరిమల మేల్‌సంతి ఎంపిక ప్రక్రియను పాందలం రాచ కుటుంబీకుల చిన్నారులతో చేపట్టాలని 2011లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం డ్రా నిర్వహించారు. కశ్యప్ ప్రస్తుతం అయిదో గ్రేడ్ చదువుతున్నాడు. నెదర్లాండ్స్‌లోని అల్మేర్‌లో ఆ పిల్లోడు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.

## మంటల్లో చిక్కుకున్న గరీబ్‌రథ్‌కోచ్



ఫతేఘర్‌సాహిబ్, అక్టోబరు 18: అమృత్‌సర్ సహర్సా గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీకి హటాత్తుగా మంటలు అలుముకున్నాయి. సమీపంలోని సిర్‌హింద్ రైల్వేస్టేషన్‌కు సమీపంలో ఈ మంటలు ఉన్న బోగీ దగ్ధం అవుతుండటంతో ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రైల్వేబోర్డు వివరాలప్రకారం ఒక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతున్నట్లు రైల్వేబోర్డు ప్రకటన విడుదలచేసింది. ఉదయం 7.30 గంటలకు మంటలు అలుముకున్నాయి. అమృత్‌సర్‌నుంచి వస్తున్న ఈ రైలు సిర్‌హింద్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. జిఆర్‌పి పోలీసులు మాత్రం ఒక ఎసి కోచ్‌నుంచి పొగరావడాన్ని గమనించామని చెప్పారు ప్రయాణీకుడు ఒకరు అలారమ్ చైన్ లాగారు. దీనితో ప్యాసింజర్లు అందరూ సురక్షితంగా కోచ్‌నుంచి బయటపడ్డారు.

19-10pg6exHMNWJQE.qxd:19-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:36 AM Page 1





## 21న కేదారగౌరీ వ్రతం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కేదారగౌరీ వ్రతాన్ని మంగళ వారం నిర్వహించనున్నట్లు ఆలయాధికారి డి.బాపిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పూజలు మహిళల మనోభావాలకు అనుగుణంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సూచనలతో అధికారులు, అర్చకులు, వేదపండితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏర్పాట్లకు సంబంధించి దిశా నిర్దేశం చేసారన్నారు. సామూహిక కేదారగౌరీ వ్రతాన్ని రాయలవారి మండపంలో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇళ్ళలో నిర్వహించుకోలేని వారు ఆలయం లో పాల్గొంటున్నారు. ఈ వ్రతంలో పాల్గొనే మహిళలకు ఆలయం తరఫున వాయనాలు అందించటమే కాకుండా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసామన్నారు. ఆలయంలో నిర్వహించే సేవలు, రాహుకేతు దోష నివారణ పూజలు యథావిధిగా జరుగుతాయని వివరించారు. ఈ నెల 25న నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు.

## మోడీపై పొగడ్తలు ఆపి ఎపికి నిధులు తెండి

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాని నరేంద్రమోడీ మాటలతో బురిడీ కొట్టిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడం లేదన్నారు. మోడీ రాష్ట్రంలో సభలకు వచ్చినప్పుడల్లా రూ.200ల నుంచి రూ.300కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇటీవల జిఎస్‌టి సభ పేరుతో ఏపీ ప్రభుత్వం రూ.300 కోట్లు ఖర్చు చేసినా రాష్ట్రానికి రూపాయి పెట్టుబడి ప్రకటించలేదన్నారు. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో పేదలను దోచుకుని పెద్దలకు రాయితీలు ఇస్తున్నారని, ఇటువంటి విధానాలను ప్రజలు అంగీకరించరని, తిరగబడతారని హెచ్చరించారు. విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డితో కలిసి శ్రీనివాసరావు మాట్లాడారు. బిజెపి నాయకులు చెప్పే అభివృద్ధి బూటకం, రాయలసీమ డిక్లరేషన్ నాటకం అన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు జిఎస్‌టి పేరుతో సభలు జరుపుతున్నారని పేర్కొన్నారు. జిఎస్‌టి వల్ల పెద్దగా మిగిలేదేమీ లేదని, మనిషికి రూ.1600 మాత్రమేనని అన్నారు. రూ.5000 కోట్లు పెడితే మెడికల్ కళాశాలలు పూర్తవుతాయని, అయినా చేయకుండా గూగుల్‌కు రూ.22 వేల కోట్లు మినహాయింపులు ఇచ్చారని ప్రపంచ చరిత్రలో ఇంత పెద్దమొత్తంలో సబ్సిడీ ఇచ్చింది లేదన్నారు. బిజెపి అధికారంలోకి ఉండి రాయలసీమ డిక్లరేషన్ అమలు చేయకపోవడంపై ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ పొగడటం మాని రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టాలని సూచించారు.

# నకిలీ మద్యం నిరోధంలో దూకుడు

● ఎక్సైజ్ సురక్ష యాప్‌కి విశేష స్పందన ● 79వేల మందికి పైగా డౌన్‌లోడ్ ● 1,81,738 స్కాన్లు... 174,687 లేబుల్స్ నిజమైనవిగా గుర్తింపు ● 3,152 స్కాన్ల పరంగా డ్యామేజ్ లేబుల్స్... ఆ మద్యం వెనక్కి ● స్కాన్ చేసిన తరువాతే మద్యం విక్రయాలు: ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ, అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం నియంత్రణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ, ఎక్సైజ్ శాఖ చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఇటీవల ప్రారంభించిన ఏపీ ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ ప్రజల్లో విశేష ఆదరణ పొందింది. ఈ యాప్ ద్వారా వినియోగ దారులు తమకు అందిన మద్యం బాటిల్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి దాని ప్రామాణికతను నిర్ధారించునే అవకాశం కలిగింది. మరోవైపు స్కాన్ చేసిన తరువాతే మద్యం విక్రయాలు జరపాలని ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 13 నుండి 18 వరకు యాప్‌ను 79 వేల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ కాలంలో మొత్తం 1,81,738 స్కాన్లు జరగగా, వాటిలో 1,74,687 లేబుల్స్ నిజమైనవిగా తేలాయి. మిగిలిన 3,152 స్కాన్ల పరంగా డ్యామేజ్ లేబుల్స్, తప్పు అక్షరసంఖ్య కోడ్లు వంటి కారణాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటిని వియోగదారులకు విక్రయించ కుండా వెనక్కి పంపించారు.

ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, యాప్ ద్వారా సేకరించిన సమాచారం నకిలీ మద్యం కదలికలను గుర్తించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోంది. ఈ యాప్ వినియోగదారుల ద్వారా వచ్చిన నివేదికలను విశ్లేషిస్తూ, అధికారులు ప్రతి ప్రాంతంలో లేబుల్స్ ను ధృవీకరిస్తున్నారు. నకిలీ లేదా చెల్లని కోడ్ కనుగొనబడిన వెంటనే సిస్టమ్ స్వయంచాలకంగా అలర్ట్ ఇస్తుందని అధికారులు పేర్కొన్నారు. యాప్



స్కాన్ చేసి చూస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర(ఫైల్ ఫొటో)

పారదర్శకతను పెంచడమే కాకుండా, వినియోగ దారుల అవగాహనను కూడా పెంచుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం దందా నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 5000 శాంపిల్స్‌ను ఎక్సైజ్ శాఖ తనిఖీ చేసింది. అన్ని సక్రమంగానే ఉన్నట్లు గుర్తించారు. మొలకల చెరువు, ఇబ్రహీంపట్నంకు సంబంధించి గుంటూరులోని ప్రయోగశాలకు 45 మద్యం శాంపిళ్లను పంపించింది. ల్యాబ్‌లో నిర్వహించిన రసాయన పరీక్షల్లో కొన్ని నమూనాలు నాణ్యత ప్రమాణాలు అందుకోలేకపోయినట్లు తేలింది. ఆల్కహాల్ శాతం తక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించారు. ఈ ఫలితాల ఆధారంగా మరింత లోతుగా పరిశోధనలు కొనసాగుతాయని, నాణ్యత ప్రమాణాలు ఉల్లంఘించిన తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని శాఖ ప్రకటించింది.

అధికారికంగా సీల్ చేయబడిన బాటిల్స్ మాత్రమే కొనుగోలు చేయాలని, అనుమానాస్పద బాటిల్ కనిపించినప్పుడు వెంటనే సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేయాలని సూచించింది. నకిలీ లేదా చెల్లని కోడ్ గుర్తిస్తే దాన్ని వెంటనే తిరస్కరించాలని ప్రజలను కోరింది. నకిలీ మద్యం తయారీ, నిల్వ, సరఫరా లేదా అమ్మకాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పారదర్శకతను పెంచే దిశగా ఎక్సైజ్ శాఖ తీసుకున్న ఈ చర్య రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది. సురక్ష యాప్ ద్వారా ప్రజల భాగస్వామ్యం పెరగడం, వ్యవస్థపై నమ్మకం మరింత బలపడడం మద్యం నియంత్రణలో పెద్ద ముందడుగుగా పరిగణించబడుతోంది.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

**మంత్రులు అచ్చెం నాయుడు, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు, అక్టోబరు 18 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతాంగానికి, ప్రజలకు మేలు జరిగేలా వ్యవసాయ మార్కెట్ కమిటీకి సెస్ ద్వారా వచ్చే ఆదాయం పాలకవర్గాలే నిర్ణయం తీసుకోవడంతో పాటు స్వయంప్రతిపత్తి కలిగేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తద్వారా పాలకవర్గాలకు గౌరవం పెరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పీతల సుజాత, కుడిపూడి సత్తిబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, వలవల బాబ్జి, పొత్తూరి రామరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఉన్నమట్ల కబర్ది తదితరులు పాల్గొని మాట్లాడారు. ముందుగా కమిటీ పాలకవర్గ అధ్యక్షునిగా కోడి విజయభాస్కర్, ఉపాధ్యక్షునిగా రాపాక రత్నంరాజు, డైరెక్టర్లతో మంత్రి రామానాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి అచ్చెం నాయుడు మాట్లాడుతూ వచ్చే 26వ తేదీ నుంచి రబీ ధాన్యం కొనుగోలు మొదలవుతాయని, 24 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలన్నిటిని అమలు చేసామన్నారు. రాష్ట్రాన్ని చిన్నా భిన్నం చేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రావడం, ఆయనకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మోడీ ఈ ముగ్గురి కలయిక రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. మరో మంత్రి సుభాష్ మాట్లాడుతూ బీసీలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా మేలు జరిగిందంటే టిడిపిలో మాత్రమే అన్నారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చరిత్రలో మొట్టమొదటిసారిగా బలహీనవర్గాలైన బీసీలకు చైర్మన్ పదవి కట్టబెట్టడం బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్నా నిబద్ధత అని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 50శాతం రాయితీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందిస్తే గత ప్రభుత్వంలో కనీసం బరకం ముక్క కూడా ఇవ్వలేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో మళ్లీ రాయితీతో యాంత్రికరణ పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే రైస్ మిల్లుల వద్ద రెండు మూడు రోజులు పడిగాపులు పడడంతో పాటు ధాన్యం సొమ్ము అందేది కాదు. నేడు ఆ పరిస్థితి లేదు. రైతులు తమకిష్టమైన రైస్ మిల్లు వద్ద అమ్ముకోవడంతోపాటు 24 గంటల్లోపు ధాన్యం సొమ్ము జమ జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా మేలు జరిగే కార్యక్రమాలతోనే ముందుకు వెళుతుందన్నారు. సభలో చైర్మన్ విజయభాస్కర్, ఇతర పాలకవర్గ సభ్యులను మంత్రులు సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున మంత్రి అచ్చం నాయుడు, సుభాష్, పితాని సత్యనారాయణ తదితరులను మంత్రి రామానాయుడుతో కలిసి విజయభాస్కర్ సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఓ పండుగ వాతావరణం లో సాగింది. వేలాది మంది రైతులతో పాటు టిడిపి జనసేన, బిజెపి శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నలుమూలల నుంచి పాల్గొన్నారు.

# చేతిలో చిల్లిగవ్వ లేదు.. పండగ ఎలా జరుపుకునేది?

**సామాన్యుడి బతుకు దుర్భరం**



వర్షంతో వెలవెలబోతున్న బాణాసంచా దుకాణాలు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** చేతిలో చిల్లి గవ్వ లేదు. అప్పు అడుగదామంటే అప్పు ఇచ్చే దాత కరువయ్యాడు. మరి పండగ ఎలా చేసుకోవాలి? మార్కెట్లో చూస్తే ధరల దరువు దడ పెట్టిస్తుంది. ఈ పరిస్థితిలో పండగలు ఎలా జరుపుకోవాలనే మీమాంశంలో సామాన్యుడు కొట్టుమిట్టాడుతున్నాడు. ఇక గ్రామాల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మూడు రోజులుగా ఎడతెరపిలేని వానలతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితి. ఈ స్థితిలో పండగ ఏం చేసుకుంటామనే నిరాశ నిస్ప్రహలు చోటు చేసుకున్నాయి. దాంతో పండగలకు రద్దీగా కళకళ లాడే దుకాణాలు జనం లేక వెలవెల బోతున్నాయి. ఇక టపాసుల ధరలు ఆకాశాన్ని అంటాయి. దాంతో టపాకాయల చిటపటలు కూడా వినబడటం లేదు. దీపావళి చిటపటలు దేవుడెరుగు నిత్యావసర సరకుల ధరలు దడపుట్టిస్తున్నాయి. నూనెల ధరలు తగ్గినట్లు అనిపిస్తుండగా అనుకున్న స్థాయిలో తగ్గలేదు. దీపావళి పండగను చేసుకోవాలనే తపన ఉన్నా పనుల్లేక తల్లడిల్లుతున్నారు. దాంతో దీపావళి, నోములు ఏం చేసుకోవాలని మధనపడుతున్నారు. పండగలంటే చేతి నిండా డబ్బులుంటే ఉత్సాహం కానీ చిల్లి గవ్వ లేకుండా ఏం చేస్తారు?

**మార్కెట్‌లో ధరల మాయాజాలం**

మార్కెట్‌లో ధరల మాయాజాలం సామాన్యుల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. వారం రోజుల క్రితం, రెండు రోజుల క్రితం ఉన్న ధరలు ప్రస్తుతం లేదు. దాంతో కొనుగోలు దారుడు ఏం చేయాలో తెలియక తికమక పడుతున్నారు. వారం క్రితం ఉన్న ధరలకు నేటి ధరలకు ఎంతో వ్యత్యాసం చోటుచేసుకుంది. ముఖ్యంగా నిత్యావసరంగా ఉపయోగించే వస్తువుల ధరలు పెరుగుతుండటంతో పండగలు, పబ్బాలు, వివాహాలు, శుభ కార్యక్రమాల్లో నిరాశ నిస్ప్రహాలు చోటు చేసుకుంటున్నాయి. అప్పులు చేసి సంబరాలు చేయాలన్నా భరించలేక చివరకు 'క్యాటరింగ్ వైపు' దృష్టి మరల్చుతున్నారు. మార్కెట్లో ధరలు కంటనీరు తెప్పిస్తున్నాయి.



బాధిత కుటుంబాలకు చెక్కు అందజేస్తున్న కెనరా బ్యాంక్, రైల్వే అధికారులు

## రైల్వే కార్మిక కుటుంబాలకు కెనరా బ్యాంక్ చేయూత

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 18 ప్రభాతవార్త:** దక్షి ణ మధ్య రైల్వేలో పనిచేస్తూ మృతి చెందిన రైల్వే సిబ్బంది కుటుంబాలకు రైల్వే, కెనరా బ్యాంకు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని అధైర్యపడకుండా ఆత్మస్థైర్యంతో నిలబడాలని ప్రిన్సిపల్ సిపిఓ సిద్దార్థ్ కట్టి, డిప్యూటీ సిపిఓ ఎం.బాల మురళీధర్, కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ దిబ్యలోచన్ స్వరం, రైల్ నిలయం శాఖ మేనేజర్ రాధికలు భరోసా ఇచ్చారు. రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఈఏడాది జనవరి 8న సహజంగా మృతి చెందిన సీనియర్ మాలీ ఖాన్ జహాంగీర్ బేగం కుటుంబానికి రూ.10 లక్షలు, అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి 22న ప్రమాదంలో అకాలమరణం గావించిన పిఎఫ్‌ఏ జోనల్ ప్రధాన కార్యాలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న దుర్గేశ్వరరావు కుటుంబానికి రూ.1.04 కోట్లు చెక్కులను వారు ఈసందర్భంగా బాధిత కుటుంబాలకు అందజేశారు.

రైల్వే సిబ్బంది కెనరా బ్యాంకులో ఎలాంటి బీమా పథకాలు తీసుకోకపోయినా, కేవలం కెనరా బ్యాంకులో ఖాతా కలిగి ఉండి, రైల్వే సాలరీ ప్యాకేజీ పథకంలో ఉన్న రైల్వే సిబ్బంది ప్రమాదవశాత్తు మరణిస్తే కోటి రూపాయలు బీమా, సహజ మరణము గావించిన వారికి పదిలక్షల రూపాయల బీమా పథకాన్ని కెనరా బాధిత కుటుంబాలకు చెల్లిస్తుందని వెల్లడించారు. బాధిత రైల్వే కుటుంబాలకు రైల్వేశాఖ చెల్లించే సెటిల్మెంట్ బకాయిలకు ఇది (కెనరా బ్యాంక్ ఇన్సురేన్సు పథకం) అదనం అని రైల్వే అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షి ణ మధ్య రైల్వే, కెనరా బ్యాంక్ అధికారులు బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణిరేవులో యువకుడి మృతదేహం లభ్యం

**డ్రోన్ కెమెరాల గాలింపుతో ఫలించిన వ్యూహం**



**పలమనేరు, అక్టోబరు 18 ప్రభాత వార్త:** చిత్తూరు జిల్లా పలమనేరు రూరల్ మండలం కాలువపల్లె వద్ద అటవీ ప్రాంతంలోని కల్యాణిరేవులో గల్లంతైన యువకుడు యూనస్ (23) మృతదేహం లభ్యమైంది. మూడో రోజు డ్రోన్ కెమెరాలతో గాలించడంతో రెండు కి.మీల దూరంలో బండల మధ్య చిక్కుకున్న మృతదేహం బయటపడింది. పలమనేరు పాతపేటకు చెందిన యూనిస్ తన స్నేహితులతో కలిసి ఈ నెల 16న సాయంత్రం కల్యాణి రేవులో ఈతకు వెళ్ళడం, ప్రవాహం ఉధృతంగా ఉండడంతో స్నేహితులు తిరిగి రావడం, యూనస్ ప్రవాహంలో దూకి గల్లంతు కావడం తెలిసిందే. విషయం తెలుసుకున్న సిఐ మురళీమోహన్, ఎస్ఐ లోకేష్ సిబ్బందితో వెళ్ళి అదే రోజు సాయంత్రం గాలించారు. అయితే చీకటిపడడంతో తిరిగి రెండో రోజు ఈనెల 17న ఉదయం పోలీసులు, అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఉదయం నుండి నుండి సాయంత్రం వరకు గజ ఈతగాళ్ళలతో గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో చివరి ప్రయత్నంగా మూడో రోజు శనివారం డ్రోన్ కెమెరాలతో గాలింపు చేపట్టారు. దీంతో సంఘటనా స్థలం నుండి రెండు కిలో మీటర్ల దూరంలో బండల మధ్య చిక్కుకున్న మృతదేహం బయటపడింది. అతికష్టం మీద మృతదేహాన్ని వెలికి తీసి శవపరీక్షకు అంబులెన్స్‌లో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

**కుప్పం, అక్టోబరు 18 ప్రభాతవార్త:** గ్రామాల్లో కారులో రెక్కీ నిర్వహించి ఇళ్లల్లో ఎవరూ లేరని గుర్తించి చోరీలకు పాల్పడే ఓ అంతర్ రాష్ట్ర దొ ంగను అరెస్ట్ చేసినట్లు కుప్పం డిఎస్పీ పార్థసారథి పేర్కొన్నారు. శనివారం కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్‌తో కలసి స్థానిక డిఎస్పీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం ఆంబూరు తాలూకా ఉదిఎందిరం గ్రామంకు చెందిన గోడి ్యన్ మోసెస్ రాజే ం ద్రన్ (32)కు వివాహమై భార్య ఉందన్నారు. అయితే చోరీలకు అలవాటు పడిన ఇతను ఇంటికి కూడా వెళ్లక దొంగతనాలకు పాల్పడేవాడని చెప్పారు. ఇప్పటికే ఇతనిపై తమిళనాడులో 30 కేసులు నమోదై ఉన్నాయ న్నారు. ఈనెల 11వ తేది రామకుప్పం మండలం చెల్దిగానిపల్లిలో ఓ ఇంట్లో ఎవరూలేని సమయంలో చోరీ జరిగిందన్నారు. ఈ విషయంగా కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో తమ బృందాలు దర్యాప్తు చేసు ్తం డగా శుక్రవారం మధ్యాహ్నం విజలాపురం సంతమిట్ట జంక్షన్‌లో రాజేంద్రన్ అనుమానాస్పదంగా కన్పించడంతో అతన్ని అదుపులో తీసుకుని విచారించాం. చెల్దిగానిపల్లితో పాటు వి.కోట మండలంలో సైతం ఓ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడన్నారు. నిందితుడి నుంచి 125 గ్రాముల బంగారంతో పాటు ఓ కారు, కత్తి, ఇనుప రాడ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం కేసును ఛేదించిన రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు వెంకట మోహన్, నరేష్, శ్రీనివాసులు, సిబ్బందికి డిఎస్పీ క్యాష్ రికార్డులు అందజేశారు. ప్రజలు కూడా తమ ఇళ్లల్లో విలువైన నగలు, నగదు ఉంచకుండా బా ్యంకు లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. ఇళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకుంటే నిందితుల్ని త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.

# జిఎస్‌టి వెసులుబాటుతో ప్రజలకు భారీ ఊరట

**రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**ఆత్మకూరు (నెల్లూరు), అక్టోబరు 18 ప్రభాతవార్త:** ప్రభుత్వం జిఎస్‌టి తగ్గించడం ద్వారా ప్రజలకు భారీగా ఊరట లభించిందని, ధరలు అధికంగా తగ్గాయని, నిత్యావసర సరుకులపైనే రూ.2 వేల వరకు ఆదా అవుతుందని, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రయోజనకరమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులో జిఎస్టీ సంస్కరణల వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు జిఎస్‌టి, రవాణాశాఖల ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీని మంత్రి ఆనం ప్రారంభించారు. అనంతరం స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగించారు. జిఎస్‌టి ప్రవేశపెట్టేముందు ఆర్థికశాఖ మంత్రిగా తాను కూడా అధ్యయనం కోసం పలుదేశాల్లో పర్యటించానని ఆయన గుర్తుచేసుకున్నారు. జిఎస్‌టి 2.0తో అన్నివర్గాలకు మేలు చేకూరుతుందని, ప్రతి కుటుంబానికి 2వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ప్రభుత్వాలు చేసే మంచిని ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే నిత్యావసర సరుకులపై జిఎస్‌టి 18నుండి 5శాతానికి తగ్గినందున ధరలు బాగా తగ్గాయన్నారు. మందులపై, రైతులకు ఉపయోగపడే పరికరాలపై శాతానికి తగ్గిందన్నారు. ప్రధానంగా రవాణారంగంలో జిఎస్టీ సవరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ఒక్కో వాహనంపై ఎనిమిది వేల నుండి 2లక్షల రూపాయల వరకు తగ్గుతుందన్నారు, ప్రతి ఇంటికి జిఎస్‌టి ఫలాలు అందేలా, ప్రతి కుటుంబంలో ఆనందం నింపిన ప్రధాని నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రామనారాయణరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని ట్రాక్టర్ల, స్కూటర్ల షోరూమ్‌లను మంత్రి ఆనం సందర్శించారు. జిఎస్‌టి తగ్గింపు వలన ధరలు తగ్గిన వాహనాల వివరాలను షోరూమ్ యజమానులనడిగి మంత్రి ఆనం తెలుసుకున్నారు. నూతనంగా స్కూటర్లు, ట్రాక్టర్లు కొనుగోలు చేసిన వినియోగదారులకు మంత్రి ఆనం చేతులమీదుగా తాళాలు అందజేశారు. ఒక్కో ట్రాక్టర్ ధరలో 40వేలరూపాయలు తగ్గిందని, తమకెంతో మేలు జరిగిందని యజమానులు మంత్రి ఆనంకు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆర్డీవో భూమిరెడ్డి పావని, జిఎస్‌టి జాయింట్ కమీషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ ఉపకమీషనర్ చందర్, మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, కేతా వేణుగోపాల్‌రెడ్డి, సుంకర పెంచలచౌదరి, కౌన్సిలర్లు, పలువురు నాయకులు, ప్రజలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిబద్ధత, చిత్తశుద్ధితో వృత్తికి వన్నె తేవాలి

● నేటి పరిస్థితులకు అనుగుణంగా వార్తాంశాలను కొత్తగా తెలియజేయాలి ● రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**అనంతపురము, అక్టోబరు 18 ప్రభాతవార్త బ్యూరో:** జర్నలిస్టులు నిబద్ధత, చిత్తశుద్ధితో వృత్తికి వన్నె తేవాలని, తద్వారా జర్నలిస్టుకు విలువ ఉంటుందని, ప్రతి పౌరుడు పాత్రికేయుడవుతున్న నేటి ఆధునిక యుగంలో సామాజికాంశాలను కొత్తగా, సమాజానికి ఉపయోగపడే విధంగా రాయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో సిఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహించిన "గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు" శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభకు కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పాత్రికేయులకు వృత్తి ధర్మంలో విశ్వసనీయత ముఖ్యమని, అది ఒక్కరోజులో వచ్చేది కాదని, నిరంతరం శ్రమించడం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు నైపుణ్యంతో ఎదగాలని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అందుకు బాగా దోహదపడతాయని అన్నారు. పాత్రికేయులకు అక్రిడిటేషన్ ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య పథకం, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ వంటి వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, సంబంధిత సమాచార శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా అందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి కొండప్ప, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు ఏచూరి శివ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జర్నలిస్టులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కాలవ శ్రీనివాసులు

19-10-25 Tera page-8.qxd OK:19-10-25 Tera page-8.qxd 1/1/02 7:03 AM Page 1



## తెర




### ‘ఎల్లమ్మ ’హీరోయిన్ ఫిక్స్.. దేవీశ్రీ ప్రసాద్‌కి జోడీగా మహానటి

టాలీవుడ్ మ్యూజిక్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఇప్పుడు నటుడిగా మారుతున్నారు. బలగం ఫేమ్ వేణు ఎల్దండి దర్శకత్వంలో తెరకెక్కనున్న ‘ఎల్లమ్మ’సినిమాలో ఆయన కథానాయకుడిగా పరిచయం కానున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్‌రాజునిర్మించనున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ నటించనున్నట్టు సమాచారం. దేవిశ్రీ గతంలో ఎన్నో ఆఫర్లు వచ్చినా, ఇప్పటివరకు అంగీకరించలేదు. కానీ ‘ఎల్లమ్మ’కథవినగానేఆయనఒప్పుకున్నారని తెలిసింది. సంగీతాన్ని కూడా స్వయంగా దేవిశ్రీ అందించనున్న ఈ చిత్రం త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

# ‘జటాధర’వందశాతం థ్రిల్ ఇస్తుంది :ఈవెంట్‌లో హీరో సుధీర్



నవ దళపతి సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ సూపర్‌నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్‌జటాధార నవంబర్7న థియేటర్లలోకి రానుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ప్రేక్షకులకు టెర్రిఫిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. పురాతన కాలంలో సంపదను దాచడానికి ‘పిశాచ బంధనం’ అనే ఘోర మంత్రాన్ని ఉపయోగించేవారు. ఇదిఆ సంపదను కాపాడేందుకు రాక్షసాత్మల్ని ఆహ్వానించే మంత్రం. భూతాలులేవని నిరూపించాలను కునే ఒక స్కెప్టిక్ ఘోస్ట్ హంటర్, ఒకరి లోభం కారణంగా ఈ బంధనాన్ని భంగం చేస్తాడు. దీంతో ‘ధనపిశాచ’ అనే శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. ఒకచిన్నారి బలి జరగబోతోందన్న భయంకర కలతో, ఆ హంటర్ ఒక దుష్ట శక్తిని అడ్డుకోవడానికి బయలుదేరు తాడు. ఈ అల్లకల్లోలానికి అర్థంకానిదశలో ప్రారంభమవు తుంది శివుడు, సృష్టి వినాశనానికి ప్రతిరూపమైన ఆ దివ్య శక్తి. ట్రైలర్‌లో భూతపిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలు కళ్ళుతిప్పుకోలేని విధంగా చూపించారు. ముఖ్యంగా సుధీర్ బాబు నేలపై వున్న రక్తం త్రాగుతూ తపస్సులోకి వెళ్ళే సన్నివేశం గూస్ బంప్స్ తెప్పించింది. పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అద్భుతంగా వుంది. సోనాక్షి సిన్హా ధన పిశాచిగా అదరగొట్టింది. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ పాత్రలు ఆసక్తి రేకెత్తిస్తున్నారు. వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హారర్ ఎలిమెంట్స్ తో పాటు భారతీయ పురాణ వైభవాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ గ్రాండ్‌గా వుంది. రాజీవ్‌రాజ్ సంగీతం ప్రతిరీచువలసీన్‌లోనూటెన్షన్, థ్రిల్‌ని పెంచింది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా (ఎంటర్‌టైన్‌మెంట్) సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం, డివోషనల్ ఫాంటసీ హారర్ జానర్‌ని రిడిఫైన్ చేసేలా వుంది. ట్రైలర్ సినిమాపైబజ్ మరింతగా పెంచింది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోహీరో సుధీర్‌బాబు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ట్రైలర్ లాంచ్ చేసిన మహేష్ బాబుకి థాంక్యూ. చిన్నప్పుడు విన్న ఓ స్త్రీ రేపు రా, లంకె బిందెలు కదలి విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీల్ అవుతాం. వెంకట్‌వచ్చికథ చెప్పినప్పుడు అంతేగా థ్రిల్ అనిపించింది. ఆడియన్స్ కూడా థియేటర్స్‌లో అదే త్రిల్ ఫీల్ అవుతారు. ఈ సినిమాలో అద్భుతమైన కథఉంది. చాలామంచి ఎమోషన్స్ ఉంటాయి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు. సినిమా అద్భుతంగా రావడానికి కారణమైన టీమ్ అందరికీ థాంక్యు. సోనాక్షి చేసిన పెర్ఫార్మెన్స్ ఇంకెవరు కూడా మ్యాచ్ చేయలేరు. ధన పిశాచి పవర్ ఫుల్ రోల్. సోనాక్షి మరింత పవర్‌ని యాడ్ చేశారు. డైరెక్టర్ వెంకట్ అభిషేక్ కి ఇది ఫెంటాస్టిక్ డెబ్యూ. క్లాస్ మాస్ అందరికీ కనెక్ట్ స్క్రిప్ట్ ఇది. పక్కాగా తెలుగు హిందీలో రిలీజ్ అవుతుంది. శిల్పా క్యారెక్టర్ ఇందులో చూస్తే భయమేస్తుంది. సినిమా ఒక దమ్ బిర్యానిలా తయారైంది. ఆడియన్స్ మనీ టైం కి వాల్యూ ఇచ్చినప్పుడు ఆ సినిమా 100 బ్లాక్ బస్టర్. జటాధర కూడా 100 బ్లాక్ బస్టర్. నవంబర్ 7న ఇంట్లో ఉన్న అందరిని తీసుకెళ్లండి. ఈ సినిమా చూసి వాళ్లంతా మిమ్మల్ని పొగుడుతారు. హీరోయిన్ సోనాక్షి సిన్హా మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా, చాలా స్పెషల్. ఇంత అద్భుతమైన టీం తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంది. మీ అందరి సపోర్ట్‌కు ధన్యవాదాలు. జటాధర సినిమాని తప్పకుండా థియేటర్స్ చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. సుదీర్ బాబు తో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ధన పిశాచి లాంటి రోల్ ఇప్పటివరకూ చేయలేదు. డైరెక్టర్స్‌కి థాంక్యూ. ఒక యాక్టర్‌గా ఇలాంటి క్యారెక్టర్ చేయడం చాలాఆనందాన్ని ఇచ్చింది. శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తెలుగులోకి రావడం చాలా ఆనందంగా ఉంది. బ్రహ్మా నా ఫస్ట్ తెలుగు రిలీజ్. మళ్లీ జటాధరతో రావడం చాలా హ్యాపీగా ఉంది. ప్రతి ఒక్కరు మీ ప్రేమ సపోర్ట్ ని అందిస్తారని కోరుకుంటు న్నాను. మహేష్ బాబు ట్రైలర్ లాంచ్ చేసి బెస్ట్ విషెస్ చెప్పారు. ఇండస్ట్రీలోకి మళ్ళీ వెల్కం చేశారు. అది మాకు చాలా స్పెషల్. నిర్మాత ఉమేష్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీ మాకు చాలా స్పెషల్. ట్రైలర్ ఇక్కడలాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది.ఎ. తప్పకుండా ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా ఉన్నాము..నిర్మాత శివిన్‌నారంగ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. సుధీర్ బాబు సినిమాలంటే చాలా ఇష్టం. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి థాంక్యూ. ఇది బ్లాక్ బస్టర్ స్క్రిప్ట్. తప్పకుండా సినిమా మీ అందరికీ నచ్చుతుంది. దర్శకులు వెంకట్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ మాట్లాడుతూ... ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసాం. సినిమా ట్రైలర్‌కి మించి ఉంటుంది. కొత్తకాన్సెప్ట్‌తో వస్తున్నాం. ఇది 100గ్యారంటీ. మాకు ఈ అవకాశం ఇచ్చిన సుదీర్ బాబుకి నిర్మాతలకి థాంక్యూ సో మచ్. ఈ ఏడాదికి ఇది ఫెంటాస్టిక్ ఫిల్మ్ అవుతుందని నమ్మకం ఉంది .




## దీపాల వెలుగుల్లో రకుల్.. ఎంత అందంగా ఉందో!

ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పొడుగు కాళ్ళ సుందరి పంజాబీ బ్యూటీ అయినటువంటి రకుల్ ప్రీత్ సింగ్ కి పేరు ఉండేది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ మిరమిట్లు గొలుపే వెలుగుల కాంతిలో ఓ తారాజువ్వలా వెలిగిపోతోంది. దివాళి పండగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది హీరోయిన్లు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఫ్యాషన్ కి అనుగుణంగా ఉండే లేటెస్ట్ డ్రెస్ ధరించి ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడమే ఫీలింగ్ లైక్ ఏ పటాకా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ కి సంబంధించిన ఈ తారాజువ్వలాంటి ఫోటోలు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ లోకి వచ్చేసాయి

## దుమ్మురేపిన ‘డ్యూడ్’ ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్



యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ దీపావళి బ్లాస్ట్ డ్యూడ్. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అయ్యారు. మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకొని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ డ్యూడ్ దివాళి బ్లాస్ట్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

డ్యూడ్ దివాళి బ్లాస ప్రెస్ మీట్ లో హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. డ్యూడ్ ని ఇంత అద్భుతంగా రిసీవ్ చేసుకున్న ఆడియన్స్ కి కృతజ్ఞతలు. మీరందించిన ప్రేమ మర్చిపోలేనిది. డ్రాగన్ కంటే నాలుగైదు రెట్లు ఎక్కువ కలెక్షన్స్ డ్యూడ్ చేసిందని మా నిర్మాతలు చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీనికి కారణం మా నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. తెలుగు లో అద్భుతంగా రిలీజ్ చేశారు. నన్ను యాక్సెప్ట్ చేసిన తెలుగు ఆడియన్స్ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. లవ్ టుడే డ్రాగన్ సినిమాలకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇప్పుడు అంతకుమించిన ఆదరణ అభిమానం డ్యూడ్ సినిమాకి చూపించారు. తమిళనాడులో కూడా నా గత సినిమాలు కంటే ఎక్కువ రెస్పాన్స్ కలెక్షన్స్ డ్యూడ్ సినిమాకి వస్తున్నాయి. సినిమాని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. థియేటర్స్ లో ప్రేక్షకుల ఆనందం చూస్తుంటే చాలా జాయ్ ఫుల్ గా ఉంది. నాకు ఇంత మంచి సినిమా ఇచ్చిన డైరెక్టర్ కీర్తికి థాంక్యూ. సాయి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంత అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు. నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమా విజయం పట్ల మాకు చాలా ఆనందంగా ఉంది. మాకు మంచి దివాళి గిఫ్ట్ ఇచ్చినందుకు హీరో ప్రదీప్ గారికి, డైరెక్టర్ కీర్తి, టీం అందరికీ తథాంక్ యూ. సినిమాకి ఎక్స్ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తుంది. ప్రదీప్ గత సినిమాలతో పోల్చుకుంటే కొన్ని ఏరియాల్లో నాలుగు ఐదు రెట్లు ఎక్కువ చేస్తోంది. ఫస్ట్ డే వరల్డ్ 22 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన నెంబర్స్ వస్తున్నాయి. ఇది దివాళి బిగ్ విన్నర్. కీర్తి అద్భుతమైన కథ రాసుకొని అద్భుతంగా చేశాడు. ప్రదీప్ గారు నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లారు. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ మాకు ఇచ్చినందుకు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్ లో సినిమా చూడండి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు.

## టీజర్ విడుదల చేసిన ఎన్టీఆర్.. కథానాయకుడిగా శింబు



వెట్రిమారన్ దర్శకత్వంలో వి క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ తమిళ నిర్మాత కలైపులి ఎస్ థాను ఓ సినిమా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్‌అనిరుధ్ రవిచందర్‌సంగీతం అందిస్తు న్నారు. ఈచిత్రానికి తమిళంలో ‘అరసన్’, తెలుగులో సామ్రాజ్యం టైటిల్ ఖరారు చేశారు. ‘మ్యాన్ ఆఫ్ మాసెస్’ ఎన్టీఆర్ చేతుల మీదుగా సోషల్ మీడియాలో తెలుగు ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. చిత్ర బృందానికిబెస్ట్ విషెష్ అందించారు. శింబు బెస్ట్ ఇంకా తెరపైకి రావాల్సి ఉందని, వెట్రిమారన్ కంటే వెండితెరపై అతడిని ఇంకెవరు బాగా చూపిస్తారని” ఎన్టీఆర్ పేర్కొన్నారు. ప్రోమో లేదా టీజం‘రెండుమూడునిమిషాల నిడివిలో ఉంటాయి. అందుకు భిన్నంగా ఐదున్నర నిమిషాల వీడియో విడుదల చేసింది ‘సామ్రాజ్యం’ చిత్ర బృందం. సామ్రాజ్యం ప్రోమో ప్రారంభంలో విజువల్స్ ప్రారంభం కావడానికి ముందు వచ్చే అనిరుధ్ నేపథ్య సంగీతం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. కోర్టు బయట తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌కు ఓ వ్యక్తి కథ చెబుతున్న దృశ్యంతో ప్రోమో ప్రారంభమైంది. సార్... నేను చెప్పబోయే మ్యాటర్ మొత్తం రియాలిటీ. నరికినోళ్లు, చచ్చినోళ్ళు, స్థలం, పేరు, టైం, ఊరు... మొత్తం రియాలిటీనే. కానీ మీరు అలా చూపించకండి. ఈ సినిమాలో వచ్చేదంతా ఉట్టి భూటకం అని కార్డు వేస్తారు కదా! అలా వేయండి అని శింబు చెబుతుంటారు. ఆ పాత్రలో ఎన్టీఆర్ అయితే అదరగొడతారని చెబుతారు. ఆ తర్వాత కోర్టులో వాయిదాకు సమయం కావడంతో వెళతారు. ముగ్గురు మనుషుల్ని అత్యంత కిరాతకంగా నరికి చంపిన కేసులో ఆయన ముద్దాయి. అయితే తాను ఎవరినీ చంపలేదని, తనపై అన్యాయంగా కేసు బనాయించారని న్యాయమూర్తి ముందు ఆవేదన వ్యక్తం చేస్తారు శింబు. ప్రోమోలో రెండు భిన్నమైన గెటప్పుల్లో ఆయన కనిపించారు. కోర్టు సన్నివేశాల్లో కాస్త నెరిసిన గడ్డంతో, ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాల్లో యువకుడిగా ఉన్నారు. ఆ కేసు ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. ధనుష్ హీరోగా వెట్రిమారన్ దర్శకత్వం వహించిన ‘వడచెన్నై’ విమర్శకులతో పాటు ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. ‘వడ చెన్నై’ ప్రపంచంలో ఎవరికీ చెప్పని కథ అంటూ ప్రోమో చివర్లో వేశారు. సురేష్ ప్రొడక్షన్స్ సంస్థతో కలిసి తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. వి క్రియేషన్స్ అధినేత కలైపులి ఎస్ థాను. ఫస్ట్ షెడ్యూల్ చిత్రీకరణ పూర్తి అయ్యింది. త్వరలో రెండో షెడ్యూల్ స్టార్ట్ చేయనున్నారు.‘

## మిస్టికల్ థ్రిల్లర్‘శంబాల’థియేట్రికల్‌రిలీజ్ డేట్‌అనౌన్స్‌మెంట్..

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన సూపర్ నేచురల్ థ్రిల్లర్ ‘శంబాల’: ఎ మిస్టికల్ వరల్డ్. ఇప్పటికే ‘శంబాల’ మీద ఉన్న అంచనాల గురించి అందరికీ తెలిసిందే. పోస్టర్లు, గ్లింప్స్, మేకింగ్ వీడియో, టీజర్‌తో సహా ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌తో‘శంబాల్ల’పై ట్రేడ్ సర్కిళ్లలో భారీ డిమాండ్ నెలకొంది. ఆడియెన్స్‌లోనూ ఈ చిత్రంపై మంచి పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌తో సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించారు. ఈ మూవీ డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా తెరపైకి రానుంది. క్రిస్మస్ సెలవుల్లో బాక్సాఫీస్ రేసులో ప్రధాన పోటీదారులలో ఒకటిగా‘శంబాల్ల’ నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఆది కనిపించిన తీరు, పోస్టర్‌లో కనిపించిన ఓ కుక్క, వెనకాల పొగతో ఏర్పడిన ఓ ఆకారం ఇవన్నీ చూస్తుంటే మూవీపై మరింత క్యూరియాసిటీ పెరిగేలా ఉంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ఆకాశన్నంటే హైప్ క్రియేట్ అయింది. ఈ అంచనాలు శంబాల మార్కెట్ విలువను మరింతగా పెంచేస్తోంది. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. రాజశేఖర్ అన్న భీమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్, రాజీలేని నిర్మాణంతో సినిమాను ఎంతో క్వాలిటీతో రూపొందిస్తు న్నారు. విజువల్ వండర్‌గా ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తు న్నారు. ప్రస్తుతం పోస్ట్



ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి.

## ‘రామ్‌గోపాల్ వర్మపై రాజమండ్రిలో కేసునమోదు



రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు హిందూ దేవుళ్ల, ఆర్మీని కించపరిచారని ఆరోపణఆర్జీవీతో పాటు ఇంటర్వ్యూ చేసిన యాంకర్‌పైనా కేసు న్యాయవాది మేడా శ్రీనివాస్ ఫిర్యాదుతో చర్యలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఫిర్యాదులో ఆరోపణవివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాను ఆయనతో పాటు సదరు కార్యక్రమ యాంకర్‌పై కూడా రాజమండ్రిలో కేసు నమోదైంది. హిందూ ఇతిహాసాలు, దేవతలు, భారత సైన్యంతో పాటు ఆంధ్రులను కించపరిచేలా వర్మ మాట్లాడారని ఆరోపిస్తూ ఈ ఫిర్యాదు దాఖలైంది. వివరాల్లోకి వెళితే, రాజమండ్రికి చెందిన న్యాయవాది, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్.. రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా యాంకర్ కూడా ఉద్దేశపూర్వకంగానే వర్మను వివాదాస్పద ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారని ఆరోపించారు. వర్మ చేస్తున్న ఇలాంటి పనుల వెనుక విదేశీ టెర్రరిస్టుల హస్తం ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## ‘కరావళి’తో ఆకట్టుకున్న దర్శకుడు



ఒకప్పుడు నవలల్ని సినిమాగా తెరపైకి తీసుకు వస్తుండేవారు. కానీఇప్పుడు వాటి సంఖ్య తగ్గిపోయింది. కానీ ప్రముఖ రచయిత పూర్ణచంద్ర తేజస్వి ప్రసిద్ధ నవల జుగారి క్రాస్‌ను సినిమాగా రూపొందిస్తున్నారు.‘ కరావళి’ తోఅందరినీ ఆకటు కోనున్న దర్శకుడు గురుదత్త గనిగ ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేశారు. ‘కరావళి’ టైటిల్, టీజర్ అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందేకరావళిలో రాజ్ బి. శెట్టి ప్రముఖ పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీ విడుదలకు ముందు గురుదత్త గనికి, రాజ్ బి.శెట్టి కాంబోలో మరో చిత్రం ప్రారంభమైంది. ఇక జుగారి క్రాస్‌కు సంబంధించిన ప్రకటన కోసం రిలీజ్ చేసిన టైటిల్ ప్రోమో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అద్భుతమైన విజువల్స్, గూస్ బంప్స్ తెప్పించే బీజీఎంతో టైటిల్ ప్రోమో దుమ్ములేపేసింది. ఇక ఇందులో చూపించిన పుర్రెలు, పారే రక్తం, మారణాయుధాలు చూస్తుంటే భారీ యాక్షన్ చిత్రంగా రానున్నట్టు కనిపిస్తోంది. రాజ్ బి. శెట్ తన పాత్రల ఎంపిక విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటున్నారో అందరికీ తెలిసిందే. ఎల్లప్పుడూ ప్రత్యేకమైన, అసాధారణమైన పాత్రలను చేస్తూ విజయాన్ని అందుకుంటున్నారు. చివరగా ‘సు ఫ్రమ్ సో’లో గురూజీగా ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక త్వరలోనే ‘కరావళి’లో మరో అద్భుతమైన పాత్రతో మెప్పించబోతోన్నారు. ఈ మూవీ విడుదల కాకముందే ఈ దర్శకుడు, రాజ్ బి. శెట్టి కలిసి ఇప్పుడు ‘జుగారి క్రాస్’ అనే శక్తివంతమైన ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు. రాజ్ బి.శెట్టి, గురుదత్త గనిగ మధ్య ఇలానే మున్ముందు మరిన్ని చిత్రాలు వస్తాయని, వారిద్దరి మధ్య సహకారం ఇలానే కొనసాగుతుందని టీం చెబుతోంది. టైటిల్ ప్రోమో ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది. ‘కరావళి’ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం గురుదత్త ఇప్పుడు ‘జుగారి క్రాస్’ కోసం సిద్ధమవుతూనే ‘కరావళి’ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లోనూ బిజీగా ఉన్నారు. దర్శకత్వంతో పాటు గురుదత్త గనిగ గురుదత్త గనిగ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## దీపావళికి ఓటీటీకి వచ్చిన..40 సినిమాలు,సిరీస్‌లు

దీపావళి పండుగ సందర్భంగా టాలీవుడ్ లో సినీ సందడి మొదలైంది. ఈసారి ఫెస్టివల్ సీజన్ ని క్యాష్ చేసుకోడానికి 4 సినిమాలు వచ్చాయి. ‘మిత్ర మండలి’, ‘తెలుసు కదా’, ‘డ్యూడ్’, ‘రీర్యాంప్’ వంటి చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేశాయి. ఓవైపు థియేటర్లలో కొత్త సినిమాలు నడుస్తుంటే, మరోవైపు ఓటీటీలో సరికొత్త కంటెంట్ స్ట్రీమింగ్ కు రెడీ అయింది. ఈ వీకెండ్‌లో బ్లాక్ బస్టర్ సినిమాలు, ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీసులు ఓటీటీ ప్రియులను అలరించడానికి సిద్ధంగా ఉన్నాయి.
బెల్లంకొండ కిష్కింధపురి..బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా‘కిష్కింధపుర్తి. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజైన ఈ హారర్ థ్రిల్లర్ బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి వచ్చేసింది. ప్రస్తుతం జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. మంచు వారి దక్ష.. మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘దక్ష’. ఇందులో మంచు మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. వంశీ కృష్ణ మల్లా దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. ఇటీవలే థియేటర్‌లోకి వచ్చిన ఈ మూవీ పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి వచ్చింది. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దగ్గుబాటి వారి ఆనందలహరి. సురేష్ ప్రొడక్షన్స్ మినీ సమర్పణలో రూపొందిన రొమాంటిక్ కామెడీ సిరీస్‘ఆనందలహరి. ఇందులో అభిషేక్ బొడ్డేపల్లి, భ్రమరాంబికా టుటిక ప్రధాన పాత్రల్లో నటించారు. సాయి వనపల్లి దర్శకత్వం వహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. దీపావళి కానుకగా తెలుగు ఓటీటీ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో..
# సంధుకు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఏథెన్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల ట్రాప్‌లోజోరావర్ సింగ్ సంధు కాంస్యం గెలుచుకున్నాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లోని మలకాసా షూటింగ్ రేంజ్‌లో శనివారం తొలి జూనియర్ ప్రపంచ ఛాంపియన్, తొలి సీనియర్ ప్రపంచ టైటిల్‌ను సాధించిన ఈ భారత ఆటగాడు 50 షాట్‌ల ఫైనల్‌లో మొదటి 40 లక్ష్యాలలో 31 లక్ష్యాలను చేధించాడు. గత రెండు రోజులుగా జరిగిన మొదటి నాలుగు రౌండ్ల అర్హతలో 100 లక్ష్యాలలో ఒక లక్ష్యాన్ని మాత్రమే కోల్పోయాడు. అతను ఏడవ లక్ష్యాన్ని తప్పిపోయినా మొదటి 22లో 21 సాధించి, 23వ లక్ష్యాన్ని కోల్పోయి ఐదవ, చివరి రౌండ్‌కు 23 పాయింట్లు సాధించాడు. ఐదు రౌండ్లలో మొత్తం 122 (24,25,25,25,23) పాయింట్లు దక్కించుకున్నాడు. జోరావర్ గార్సియా మరియు ఫ్రెంచ్‌కు చెందిన ఆంటోనిన్ డెజర్ట్‌తో త్రీవే షూట్‌ఆఫ్‌లోకి వెళ్లి మొదటగా మిస్ అయ్యాడు. ఆ తర్వాత ఫైనల్‌లో సంధు మొదటగా గోల్ చేయడంలో తప్పిదానికి పాల్పడినా, తన రెండవ లక్ష్యాన్ని చేధించాడు. మొదటి 10లో తొమ్మిది గోల్స్ చేసి ప్రారంభ దశలో ఐదవ స్థానంలో నిలిచాడు. జోసిప్ మొదటి గోల్స్ 12వ గోల్స్‌ను మిస్ చేశాడు, మరియు మూడు రోజుల పాటు గోల్స్ మిస్ కాకుండా ఉన్న ఆంటన్ మొదటి 15 గోల్స్ తర్వాత నాలుగు గోల్స్ చేశాడు. ఈ దశలో వర్షం ప్రారంభం కావడంతో మైదానంలో గోల్స్ మిస్‌అయి జోరావర్ 13 హిట్‌లతో రెండవ స్థానంతో సరిపెట్టాల్సి వచ్చింది. భారత ఆటగాడు తరువాతి 10 హిట్‌లలో వరుసగా మూడు గోల్స్ మిస్ అయ్యాడు, కానీ హింటన్ 25 టార్గెట్‌ల తర్వాత మొదట నిష్క్రమించడంతో అతను బయటపడ్డాడు.



## ఆర్చరీ ప్రపంచకప్
## తొలి మహిళా పతక
# విజేత జ్యోతి
### షాంఘై ప్రపంచ కప్‌లో మధుర ఓటమి

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్-2025 ఫైనల్‌లో భారతదేశపు తొలి మహిళా కాంపౌండ్ పతక విజేతగా వెన్నం జ్యోతి సురేఖ నిలిచింది. నాన్జింగ్‌లో శనివారం జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్‌లో జ్యోతి చరిత్ర సృష్టించి భారతదేశపు తొలి మహిళా కాంపౌండ్ పతక విజేతగా నిలిచింది. గత రెండు ఎడిషన్ల నుండి వరుసగా రెండు క్వార్టర్ ఫైనల్ నిష్క్రమించగా, ఈసారి మహిళల కాంపౌండ్‌వ్యక్తిగత విభాగంలో ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకుంది. 9 సార్లు ప్రపంచ పతక విజేత అయిన ఈమె కాంస్యపతక పోరులో తనప్రతిభను ప్రదర్శించి, గ్రేట్ బ్రిటన్‌కుచెందిన ప్రపంచ నం.2ఎల్లాగిబ్సన్‌ను 150/150 తో ఓడించింది. క్వార్టర్ ఫైనల్లో భారీ వర్షంలో చాలా గాలులతో కూడిన పరిస్థితుల్లో యుఎస్ఎ కి చెందిన అలెక్సిస్ రూయిజ్ పై 143-140 తేడాతో జ్యోతి విక్టరీతో ప్రారంభించినా, సెమీఫైనల్లో అధిగమించలేకపోయింది. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ మెక్సికోకు చెందిన ఆండ్రియా బెకెరాపై 143-145 తేడాతో వెనుకబడింది. అయితే కాంస్య పతక పోటీలో అద్భుతమైన స్కోరును సాధించి ఎల్లా యొక్క 145 పాయింట్లను సులభంగా అధిగమించి తన చారిత్రాత్మక పతకాన్ని నిర్ధారించింది. మరోవైపు షాంఘై ప్రపంచ కప్ ఛాంపియన్ మధుర ధమన్ గోంకర్ క్వార్టర్ ఫైనల్‌లో మెక్సికోకు చెందిన మరియానా బెర్నాల్ చేతిలో ఓడిపోయింది. 25 ఏళ్ల ఆమె ఫైనల్‌లో నెమ్మదిగా ఆరంభించింది, మొదటి తొమ్మిది షాట్‌లలో 83 స్కోరు చేసింది. కానీ ఆమె అరంగేట్రంలోనే బెర్నాల్ చేతిలో 142-145 తేడాతో ఓడిపోయింది.



## ప్రపంచ ఛాంపియన్‌షిప్..
# స్వర్ణ పోరుకు తన్వి
### సెమీస్‌లో చైనా టాప్ సీడ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025, భారత్ బ్యాడ్మింటన్ స్టార్ తన్వి శర్మ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఈ ఘనత సాధించిన మూడవ భారతీయ మహిళగా నిలిచింది. గౌహతిలోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శనివారం జరిగిన వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్లో 15-11, 15-9 తేడాతో చైనాకు చెందిన లియు సి యాను ఓడించి 16 ఏళ్ల టాప్ సీడ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత బాలికల సింగిల్స్ విభాగంలో భారత్‌కు తొలిసారి పతకం ఖాయమైన తన్వి ఇప్పుడు స్వర్ణ పతక పోరులో థాయిలాండ్‌కు చెందిన రెండవ సీడ్ అన్యాపట్ ఫిచిత్‌ప్రీచాసక్‌తో తలపడనుంది. మరో సెమీఫైనల్లో అన్యాపట్ 10-15, 15-11, 15-5 తేడాతో యాటవీమిన్ కెట్క్లియెంగ్‌ను ఓడించింది. తొలినుంచే తన్వి పూర్తి నియంత్రణలో కనిపించింది. లియు బ్యాక్‌హ్యాండ్ వైపు నైపుణ్యంతో కూడిన ఫ్లిక్‌లు, పదునైన క్రాస్‌కోర్ట్ పుష్‌లతో దాడి చేసింది. ఆమె ప్రారంభ గేమ్‌లో 7-3 ఆధిక్యాన్ని సంపాదించింది. తన ట్రేడ్‌మార్క్ క్రాస్‌కోర్ట్ స్మాష్‌తో తన్వి మొదటి గేమ్‌ను కేవలం 13 నిమిషాల్లోనే ముగించింది. రెండవ గేమ్‌లో, తన్వి తన పూర్తి అటాకింగ్ రేంజ్‌ను ప్రదర్శించి 12-4 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. క్విక్ డ్రైవ్‌లు మరియు డౌన్‌ది లైన్ స్మాష్‌ల కలయికతో తన ప్రత్యర్థిని కోర్టు అంతటా తిరిగేలా చేసింది. కొద్దిసేపు తప్పిదాలు చేసిన లియుకి కొన్ని పాయింట్లు లభించినా కానీ లియు ఫోర్‌హ్యాండ్ డ్రైవ్ వైడ్‌గా వెళ్లడంతో తన్వి తిరిగి నియంత్రణ సాధించి మ్యాచ్‌ను ముగించింది.

# ఆసిస్‌తో నేడే తొలివన్డే
## భారత్ ప్లేయింగ్ ఎలెవన్ ఫైనల్
### రోహిత్, కోహ్లీ ఎంట్రీ.. కొందరు బెంచ్‌కే పరిమితం



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాను ఎదుర్కోవడానికి సిద్ధమైంది. ఈ రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌లో తొలి మ్యాచ్ ఈ నెల 19న పర్త్‌లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. గిల్ కెప్టెన్సీలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. తొలి వన్డేలో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీంతో యువ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్‌కు తొలి మ్యాచ్‌లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్‌లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే వీలుంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడనున్నాడు. ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్‌ను తొలి వన్డేకు బెంచ్‌కే పరిమితం చేయనున్నారు. గాయం కారణంగా హార్దిక్ పాండ్యా జట్టుకు దూరంగా ఉండగా, రవీంద్ర జడేజాను జట్టు నుంచి తొలగించారు. దీంతో ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ ఆరో స్థానంలో ఆడవచ్చు.

అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు. అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్‌ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ పార్ట్‌టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు. స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి రానున్నారు. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చు. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు, కాబట్టి పేస్ బౌలర్లుగా మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడవచ్చు. పర్త్ పిచ్‌పై సిరాజ్ ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంది. హర్షిత్ రాణాకు తొలి వన్డేలో చోటు దక్కకపోవచ్చు.




# రంజీ ట్రోఫీలో ఆంధ్రపై ఉత్తరప్రదేశ్‌దే పైచేయి

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీలో భాగంగా ఎలైట్ గ్రూప్ ఎలో ఆంధ్ర జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్‌దే (యుపి) పై చేయి అయింది. కాన్పూర్ వేదికగా శనివారం టాస్ గెలిచిన ఆంధ్ర తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్, వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ (142), వన్‌డౌన్ బ్యాటర్ రషీద్ (136) భారీ శతకాలతో సత్తా చాటారు. ఈ క్రమంలో ఆంధ్ర జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో 143 ఓవర్లలో 470 పరుగులకు ఆలౌట్ అయింది. యుపి బౌలర్లలో విప్రజ్ నిగమ్ 4 వికెట్లు, అకీబ్ ఖాన్ 2, శివం మావి, విపం శర్మ, కెప్టెన్ కరణ్ శర్మ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం తొలి న్నింగ్స్ మొదలుపెట్టిన యుపి శుభారంభమే అందుకుంది. ఓపెనర్లలో అభిషేక్ గోస్వామి (24) నిరాశపరచగా, మాధవ్ కౌశిక్ (54), వన్‌డౌన్ బ్యాటర్ ఆర్యన్ జుయాల్ (66) అర్ధ శతకాలతో రాణించారు.

అయితే కెప్టెన్ కరణ్ శర్మ (2) విఫలం కాగా, లోయర్ ఆర్డర్‌లో ప్రియమ్ గార్గ్ (18), ఆరాధ్య యాదవ్ (17) ఇలా వచ్చి అలా వెళ్లారు. ఇలాంటి దశలో ఐద నంబర్ బ్యాటర్ రింకూ సింగ్ పట్టుదలగా క్రీజులో నిలబడ్డాడు. మొత్తంగా 273 బంతులు ఎదుర్కొని 13 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 165 పరుగులు సాధించి ఆఖరి వరకూ అజేయంగా నిలిచాడు. అతడికి తోడుగా విప్రజ్ నిగమ్ 42, శివం శర్మ 38, శివం మావి 20 (నాటౌట్) రాణించారు.

ఫలితంగా 169 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి యుపి 471 పరుగుల సాధించింది. శనివారం ఆఖరిరోజు ఆటకావడంతో ఫలితం తేలకుండానే మ్యాచ్ ముగిసిపోయింది. అయితే తొలిఇన్నింగ్స్‌లో ఆంధ్రకంటే ఒక్కపరుగు ఆధిక్యం సంపాదించిన ఉత్తరప్రదేశ్ 3 పాయింట్లు ఖాతాలో వేసుకుంది. మరోవైపు ఆంధ్రకు ఒక పాయింట్ దక్కింది.

# బంగారం,వెండి ధరలకు కళ్లెం
## ధన్‌తేరాస్‌రోజు పసిడిప్రియులకు ఊరట




**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా కళ్లెం పడింది. శనివారం బులియన్ మార్కెట్లో పసిడి, వెండి రేట్లు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా ఇటీవల రికార్డులు సృష్టిస్తూ సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరిన వెండి ధర, అనూహ్యంగా ఒక్కరోజే కిలోపై ఏకంగా రూ. 13,000 తగ్గడం గమనార్హం. ఈ పరిణామంతో పండగ సీజన్‌లో కొనుగోళ్లు చేయాలనుకుంటున్న వారికి పెద్ద ఊరట లభించింది. హైదరాబాద్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు ఇలాఉన్నాయి. హైదరాబాద్ మార్కెట్లో శనివారం నాటి ధరలను పరిశీలిస్తే, కిలో వెండి ధర రూ. 13,000 పతనమై రూ. 1,90,000 వద్ద స్థిరపడింది. శుక్రవారం ఈ ధర రూ. 2,03,000గా ఉంది. ఇక, బంగారం ధరలు కూడా వెండి బాటలోనే నడిచాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములపై రూ. 1,910 తగ్గి రూ. 1,30,860కి చేరింది. అదేవిధంగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం తులంపై రూ.1,750తగ్గి రూ. 1,19,950కి దిగొచ్చింది. ఈ ఆకస్మిక ధరల పతనానికి అంతర్జాతీయ పరిణామాలు, ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. చైనాపై విధించిన దిగుమతి సుంకాలు తాత్కాలికమేనని, త్వరలో ఆ దేశ అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో చర్చించి ఒక గొప్ప ఒప్పందం కుదుర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న అనిశ్చితి తొలగిపోయి, సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండిపై డిమాండ్ తగ్గింది. పెద్ద ఎత్తున అమ్మకాలు జరపడంతో మార్కెట్లో ఒక్కసారిగా సప్లై పెరిగి ధరలు కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్లో కూడా స్పాట్ గోల్డ్ ఔన్సుపై 100 డాలర్లకు పైగా తగ్గగా, వెండి ధర దాదాపు 3 డాలర్ల వరకు పతనమైంది. రానున్న రోజుల్లో ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు ధంతేరస్‌ను ధనలక్ష్మి మని ఆరా ధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూ జించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుం దన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొను గోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ఈ క్రమంలో నేడు బంగారం ధరలు తగ్గడంతో ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. మరోవైపు మార్కెట్లో బంగారం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి.

# క్షేత్రస్థాయికి జిఎస్టీ కుదింపు ప్రయోజనాలు
## కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, పియూష్ గోయల్, అశ్విని వైష్ణవ్‌లు వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబరు 18:** జిఎస్టీ హేతుబద్ధీకరణ ఫలితాలు దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయికి వెళ్లాయని, అన్నివర్గాలకు అందుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జిఎస్టీ రేట్‌కట్‌వల్ల ఇపుడు సామాన్య మధ్యతరగతి ప్రజలకే కాదని, అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరిందన్నారు. కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, ఐటిశాఖమంత్రి అశ్వినివైష్ణవ్‌లతో కలిసి మీడియామీట్‌లో మాట్లాడిన సీతా రామన్ ప్రభుత్వం మొత్తం 54కీలక వస్తువులను మరింత నిశితంగాపరిశీలిస్తోందని, ఈపన్న ప్రయోజనాలు వినియోగదారునికి చేరుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క వస్తు వును తాను స్వయంగా పరిశీలించానని, ప్రజల దైనందిన జీవితంలో జీఎస్టీ బాగం అయిందని, అందు వల్లనే రేట్‌కట్‌ప్రయోజనాలు వారికి చేర్చాలన్నదే మా లక్ష్యమని ఆమె అన్నారు. హైఎండ్ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ అనూహ్యంగా ప్రయోజనాలిచ్చిందన్నారు. వినియోగారులకు తక్కువధరలకే అందాయని అన్నారు. తాజా జిఎస్టీ తగ్గింపులు 12నుంచి ఐదుశాతం, 28 నుంచి 18శాతానికి మార్చడంవల్ల 90శాతం వస్తువు లన్నీ ఈ కేటగిరీలకిందకే వచ్చాయ న్నారు. స్వాతంత్ర్యం జరిగిన తర్వాత జరిగిన అతిపెద్ద పన్నుల సంస్కరణ జిఎస్టీ హేతు బద్ధీకరణ అని వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్ అన్నారు. ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్‌మాట్లా డుతూ 20నుంచి 25శాతంఅధిక విక్రయాలు జరిగా యని, మొబైళ్లు, ఎయిర్‌కండిషనర్లు, వాషింగ్ మెషిన్లు, సెట్ టాప్‌బాక్సులు అత్యధికంగా అమ్ముడయ్యాయన్నారు. దేశంలో రెండో సెమి కండక్టర్ ప్లాంట్ గతవారం నుంచే పనిచేస్తోందని, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగం రెండంకెల వృద్ధిని సాధిస్తోందన్నారు.

## బ్యాంకు కస్టమర్లకు హాలీడే బ్రేక్..

**ముంబయి, అక్టోబరు 18:** దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 18 నుండి అక్టోబర్ 23 వరకు బ్యాంకులకు వరుస సెలవులు ఉంటాయి. ఈ సెలవులు ప్రాంతాన్ని బట్టి వ . దీపావళి పండుగ మొదటి రోజున ధంతేరస్ సందర్భంగా గౌహతి వంటి నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. అయితే ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, జైపూర్ వంటి ఇతర ప్రధాన నగరాలలో బ్యాంకులు తెరిచే ఉంటాయి. ఆదివారం సహజంగానే బ్యాంకులకు సెలవు. సోమవారం 20వ తేదీ దీపావళి, లక్ష్మీ పూజ దీపావళి పం డుగ యొక్క ప్రధాన రోజు సందర్భంగా దేశంలోని అత్యధిక నగరాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, జైపూర్, అగర్తల, పాట్నా, రాయ్‌పూర్, రాంచీ, తిరువనంతపురం వంటి నగరాల్లో బ్యాంకులు క్లోజ్ ఉంటాయి. కేవలం బేలాపూర్, భువనేశ్వర్, ఇంఫాల్, జమ్మూ, ముంబై, నాగ్‌పూర్, శ్రీనగర్ వంటి కొన్ని నగరాల్లో మాత్రమే బ్యాంకులు తెరిచిఉంటాయి. మంగళవారం21వ తేదీ అమావాస్య, దీపావళి రెండోరోజు. ఈ రోజున ముంబై, నాగ్‌పూర్, భోపాల్, భువనేశ్వర్, గ్యాంగ్‌టక్, ఇంఫాల్, జమ్మూ, శ్రీనగర్, బేలాపూర్ వంటి నగరాల్లో బ్యాంకులకు సెలవు. అయితే ఈ రోజు హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, జైపూర్,విజయవాడ, మిగిలిన అనేక నగరాల్లో బ్యాంకులు తెరిచే ఉంటాయి. బుధవారం22న గోవర్ధన పూజ/అన్నకూట్, ఈ రోజు గోవర్ధన పూజ,గుజరాతీ నూతన సంవత్సరం. ప్రధానంగా అహ్మదాబాద్, ముంబై, నాగ్‌పూర్, జైపూర్, లక్నో, కాన్పూర్, డెహ్రాడూన్, బేలాపూర్ వంటి నగరాలలో బ్యాంకులకు సెలవు ఉంటుంది. మిగిలిన నగరాల్లో బ్యాంకులు సాధారణంగా తెరుచుకుంటాయి. గురువారం 23వ తేదీ భాయ్ దూజ్‌సోదర సోదరీమణుల బంధాన్ని జరుపుకునే భాయ్ దూజ్ పండుగ సందర్భంగా అహ్మదాబాద్, కోల్‌కతా, ఇంఫాల్, లక్నో,కాన్పూర్, సిమ్లా వంటి నగరాలలో బ్యాంకులు క్లోజ్ చేసిఉంటాయి. ఆర్బీఐ జాబితా ప్రకారం మిగిలిననగరాల్లో బ్యాంకులు తెరిచి ఉంటాయి. బ్యాంకు సెలవురోజులలో కూడా నెట్ మొబైల్,ఎటిఎం సేవల అందుబాటులో ఉంటాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 19, అక్టోబర్ 2025




# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'జనవాణి'

## అక్కడికక్కడే వివిధ సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

స్థానిక 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ ఆధ్వర్యంలో శనివారం వార్డు పరిధిలోని ఏవీఎన్ కాలేజీ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన 'జనవాణి' కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని.. ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా 10వ పేజీలో

### స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహిస్తూ..

# విశాఖలో హ్యాక్ ఏపీ హ్యాక్ థాన్

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి




=విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నిర్వహించే 'హ్యాక్ ఏపీ హ్యాక్ థాన్' కార్యక్రమం నవంబర్ లో విశాఖపట్నం వేదికగా జరుగునుందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఈ మేరకు ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం లో సంస్థ డైరెక్టర్లతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో ఏపీఈపీడీసీఎల్ ద్వారా నెలకొల్పబడిన ఏపీ సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (సీ ఈ ఈ టీ), క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్స హించేందుకు "హ్యాకథాన్"ను నిర్వహించనున్నామని సీఎండీ తెలిపారు. ఈ హ్యాకథాన్‌లో విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు పాల్గొనవచ్చని తెలిపారు. హ్యాకథాన్‌లో ఎంపికైన స్టార్టప్‌లు తమ పరిష్కారాలను రాష్ట్ర విద్యుత్ రంగ ప్రముఖుల సమక్షంలో ప్రదర్శించే అవకాశం పొందడంతోపాటు, విజేతలకు పైలట్ ప్రాజెక్టులు, మూడు డిస్కామ్‌లలో పూర్తి స్థాయి ప్రాజెక్టులను అమలు చేసుకునే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ హ్యాకథాన్‌ను ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్ పీడీసీఎల్ మూడు డిస్కామ్‌లు సంయుక్తంగా నిర్వహించనున్నాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం, రిజిస్టర్ చేసుకోవడానికి https://electronvibe.com/hackap-hackathon వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. అక్టోబర్ 22వ తేదీ రాత్రి 12గంటల వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని, స్టార్టప్ సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎండీ పృథ్వీతేజ్ సూచించారు. సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, సీజీఎం డి.సుమన్ కళ్యాణి, పాల్గొన్నారు.

# 'డ్రెడ్జ్ గోదావరి' ప్రారంభోత్సవం





## కొచ్చిన్ షిప్ యార్డ్‌లో ప్రారంభించిన విశాఖ పోర్ట్ చైర్మన్
## -ప్రపంచంలోనే తొలి 12,000 ఎంట బీగల్ సిరీస్ డ్రెడ్జర్ నిర్మాణం

విశాఖపట్నం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త చైర్ పర్సన్ డా.అంగముత్తు కొచ్చిన్ పోర్ట్ చైర్మన్‌తో కలిసి డ్రెజ్జర్ ను శనివారం కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో లాంఛనంగా ప్రారంభించారు. భారతదేశంలోని అగ్రగామి డ్రెడ్జింగ్ సంస్థ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 10వ పేజీలో

# బ్రాండిక్స్‌లో దీపావళి సంబరాలు

## సిబ్బందికి బహుమతులు అందజేత


10లో

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

బ్రాండిక్స్ ఇండియా సంస్థలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సంస్థలో ఆనందోత్సాహంగా బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులతో పాటు హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ, గార్డెనింగ్, ఖలాషీ, డ్రైవర్స్ వంటి విభాగాల్లో పనిచేస్తున్న 14 వేల మందికి పైగా సిబ్బందికి దీపావళి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి మాట్లాడుతూ, "బ్రాండిక్స్ విజయానికి ప్రతి ఉద్యోగి కృషి మూలస్థంభం.. వారి సేవలు, నిబద్ధతకు గుర్తింపుగా, మరపురాని గుర్తుగా ఈ బహుమతులు అందజేయడం మాకు ఆనందంగా ఉంది" అని అన్నారు. ఉద్యోగుల శ్రమను గుర్తించి ప్రోత్సహించే ఈ కార్యక్రమం సంస్థలో సానుకూల వాతావరణాన్ని సృష్టించిందని ఆయన అన్నారు. ట్రంప్ 50 శాతం అదనపు టారిఫ్ విధింపుల నేపథ్యంలో సంస్థ కష్టకాలంలో ఉన్నప్పటికీ సిబ్బందిలో మానసిక ధైర్యాన్ని నింపేవిధంగా బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీపావళి ఉత్సవ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని, సంతృప్తిని నింపింది. సిబ్బంది బ్రాండిక్స్ సంస్థ, దొరస్వామి ఆత్మీయతకు, కృతజ్ఞతలు తెలిపారు.

# అనధికార మద్యంపై పటిష్ఠ నిఘా ఉంచాలి

## గ్రామ, వార్డులలో మత్తు మందుల అమ్మకాలను పసి గట్టండి
## : అధికారులకు కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఆదేశం


10లో

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా..

# గాజువాకలో వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ ప్రారంభం


10లో

### జీఎస్టీ స్లాబ్‌లు తగ్గింపుతో

# పునరుత్పాదక రంగానికి సూపర్ గిఫ్ట్

## విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ స్లాబ్ రేట్ల తగ్గింపుతో సౌరశక్తి, వాయు శక్తి, బయోగ్యాస్ వంటి రంగాలకు మరింత ప్రోత్సహించినట్లైందని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వివరించారు. జీఎస్టీ 2.0 ద్వారా పునరుత్పాదక శక్తి పరికరాలపై జీఎస్టీ రేటు 12 శాతం నుంచి తగ్గించి.. ఐదు శాతం చేయడం జరిగిందని వివరించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచారంలో శనివారం సూర్యబాగ్ సమీపంలోని జీవీఎంసీ జోన్ 4 సమావేశమందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇది సౌరశక్తి, వాయు శక్తి, బయోగ్యాస్ వంటి రంగాలకు పెద్ద ప్రోత్సాహకమని తెలియజేశారు. ఈ జీఎస్టీ 2.0 కారణంగా వినియోదారులకు పదివేల రూపాయలు ఆదా అవుతుందని ఆయన తెలియజేశారు. అలాగే బయో గ్యాస్ యూనిట్ ధరలో రూ. 10,000/-, 5హెచ్‌పి సౌర పంపు ధర జీఎస్టీ 2.0 ద్వారా రూ.29,000/- ఆదా అవుతున్నాయని వినియోగదారులకు తెలియజేశారు. ప్రతీ ఒక్క గృహ వినియోగదారులు 'జీఎస్టీ 2.0, పీఎం సూర్యఘర్' లబ్ధి పొందాలని, రూఫ్ టాప్ పై సౌర పలకాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా జీరో బిల్లు పొందటమే కాకుండా పర్యావరణ హితమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించేందుకు, విశాఖ నగర కాలుష్యం తగ్గించడానికి కారకులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ జోన్ 1 కార్యనిర్వాహక ఇంజనీరు పి. శ్రీనివాసరావు, జి.వి.ఎం.సి. జోన్-4 జోనల్ కమీషనర్ మల్లయ్య నాయుడు, కార్పొరేటర్లు కె. నాగరాజు, సాదిక్, స్టేట్ ఆర్య వైశ్య డైరెక్టర్ రూప, బిజెపి నేత దామోదర్, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, జీఎస్టీఓ ఉమా, సోలార్ వెండర్లు, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక గ్రూపు సభ్యులు పాల్గొనడం జరిగింది.

### ఏసీఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ చైర్మన్‌గా

# డా.జి.సాంబశివరావు ఎన్నిక



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎయిర్ కార్గో ఫోరం ఇండియా (ఏ సీ ఎఫ్ ఐ), ఆంధ్రప్రదేశ్ చాప్టర్ చైర్మన్‌గా డాక్టర్ జి సాంబశివరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి అనే నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉన్నాయని, అవి ఎయిర్ కార్గో కార్యకలాపాలకు అపారమైన సామర్థ్యాన్ని అందిస్తున్నాయని వివరించారు. ఔషధాలు, సముద్ర ఉత్పత్తులు (రొయ్యలు మరియు చేపలు), పువ్వులు, మొక్కలు, పారిశ్రామిక మరియు ఓడ విడిభాగాల ఎగుమతులకు, అలాగే బంగారం, వెండి దిగుమతులకు ప్రధాన అవకాశాలు ఉన్నాయని సాంబశివరావు అన్నారు. ఏ పీ ఎస్ ఈ జెడ్ హైదరాబాద్, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాల ద్వారా మళ్లించబడుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ కార్గో కనెక్టివిటీని బలోపేతం చేయడం వల్ల పరిశ్రమలు, ఎం ఎస్ ఎం ఈ లు, మహిళా వ్యవస్థాపకులు, స్టార్టప్‌లకు, ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో బలమైన ఎయిర్ కార్గో పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, ఏ సి ఎఫ్ ఐ రాష్ట్రంతో కలిసి పనిచేస్తుంది.

# రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన శ్రీ ప్రకాష్ విద్యార్థులు




(ప్రభాతవార్త -విశాఖపట్నం)

ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ నిర్వహించిన భారత్ కో జానో క్విజ్ పోటీల లో ప్రాంతీయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికై శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్ చిన్నారులు తమ సత్తా చాటుకున్నారు. ఈ నెల 10న విశాఖపట్నం బ్రాంచ్ స్థాయిలో జరిగిన భారత్ కో జానో క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో 8వ తరగతి చదువుతున్న సి. సాకేత్, శ్రీ విష్ణు, బి.రుత్విక్ జూనియర్ కేటగిరీలో ప్రథమ స్థానం కైవసం చేసుకొని, రాజమండ్రి కొవ్వూరులో ప్రాంత స్థాయిలో జరిగిన 10వ పేజీలో

### ప్రజలు గుణపాఠం చెప్పినా..

# వైసీపీ నేతల బుద్ధి మారలేదు..

## టీడీపీ సీనియర్ నేత బైరెడ్డి పోతన రెడ్డి

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త :

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల తీరుపై టిడిపి జోన్ 1 మీడియా కోఆర్డినేటర్, విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం టిడిపి ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతనరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ, నాశనం చేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి బ్యాచ్ పనిచేస్తుందని మండిపడ్డారు. ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పిన వైసీపీ నేతల బుద్ధి మారక పోవడాన్ని ఒక ప్రకటనలో తప్పుపట్టారు. కోడుగుడ్డు అమర్నాథ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకంటూ పప్పు గుత్తి తిప్పుకుంటున్న నిక్కర్ మంత్రి లోకేష్ అని వైసిపి 10వ పేజీలో



## ఘనంగా బోయిన శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

### మధురవాడ కళింగ వైశ్యులకు బోయిన శ్రీనివాసరావుల సేవలు ఎనలేనివి: పొట్నూరు మురళీ మోహనరావు మాష్టారు

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మధురవాడ కళింగ వైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ కళింగ వైశ్యులు బోయిన శ్రీనివాసరావుల సేవలు ఎనలేనివని ఆ సంఘం గౌరవ సలహాదారు మురళీ మోహనరావు మాష్టారు అన్నారు. బోయిన శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మధురవాడ కళింగ వైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ సభ్యులు పొట్నూరు నవీన్ ఆధ్వర్యంలో మధురవాడ కొమ్మాది జంక్షన్ ఈటర్స్ స్పాట్ రెస్టారెంట్‌లో జరిగిన ఈ జన్మదిన వేడుకలకు ఆ సంఘం గౌరవ సలహాదారు మురళీ మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాల్లో కళింగ వైశ్యుల అభివృద్ధికి బోయిన శ్రీనివాసరావు ఎనలేని కృషి చేస్తున్నారని వారి సహాయ సహకారాలు మన సంఘానికి ఎంతో అవసరం ఉందని అన్నారు. అనంతరం బోయిన శ్రీనివాసరావు సంఘసభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికి కేకులు స్వీట్లు పంచిపెట్టారు. మధురవాడ కళింగ వైశ్య సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోగి సాంభశివరావు, సంఘం అధ్యక్షులు కిల్లంశెట్టి రంగారావు, సెక్రెటరీ పొట్నూరు గణేష్, ట్రెజరర్ వైశ్యరాజు శ్రీలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ సకల భక్తుల సతీష్, ఉపాధ్యక్షులు గెంబలి కిషోర్, జాయింట్ సెక్రెటరీలు సకల భక్తుల శ్రీనివాసరావు, బోయిన కృష్ణారావు, కోరాడ వెంకట రమణ, ఇప్పిలి జనార్దన్, శనసపూరి శంకర్రావు, సింహాద్రి రాము, బోయిన రవీందర్, పెంట బాబ్జి,కాశీ విశ్వనాధం, సంఘ సభ్యులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్తీక దీపారాధనతో పాపాల నుంచి విముక్తి

ఆనందపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



కార్తీక దీపారాధనతో పాప విముక్తి పొందవచ్చని హరే కృష్ణ మూవ్ మెంట్ అధ్యక్షుడు అంబరీష దాస తెలిపారు. గంభీరంలో ఉన్న హరే కృష్ణ వైకుంఠం, శ్రీ రాధా మదన మోహన్ మందిరంలో దామోదర దీపోత్సవంలో భాగంగా శనివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబరీష దాస మాట్లాడుతూ ఎవరైతే శ్రీహరి ఆలయంలో కార్తీక మాసంలో కొద్దిసేపైన దీపారాధన చేస్తారో అలాంటి వారికి వేయి యుగాల పాప ఫలితం నుంచి విముక్తి లభిస్తుందని చెప్పారు. ధన త్రయోదశి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లయబద్ధంగా శ్రీ దామోదర అష్టకాన్ని ఆలపిస్తూ శ్రీ కృష్ణ భగవానునికి నెయ్యి దీపాలతో హారతినిచ్చారు. శ్రీ యదురాజు దాస దామోదర మాసం ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు.

## అక్రమ బాణాసంచా నిల్వలపై టాస్క్ ఫోర్స్ దాడులు

### ఒకరు అరెస్ట్ ..రూ. 70 వేలు విలువజేసే బాణసంచా సామాగ్రి స్వాధీనం -నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు విశాఖ నగర వ్యాప్తంగా బాణాసంచా తయారీ కేంద్రాలు, అక్రమ బాణాసంచా నిల్వలపై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు, అప్పలనాయుడుల నేతృత్వంలో ఎస్సై భరత్ తమ సిబ్బందితో కలిసి శనివారం మధ్యాహ్నం ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి సూరి కిషోర్(42 ) అనే వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. అతని నుండి రూ.70 వేలు విలువ గల అక్రమ బాణా సంచాను స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం అతనిని ఆరిలోవ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

### నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే ..

బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే సమాచారం ఉంటే నేరుగా డయల్ –100/112కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## పొడుగుపాలెంలో సామూహిక కుంకుమ పూజ

ఆనందపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



ఆనందపురం పంచాయితీ పొడుగుపాలెం శ్రీ అయ్యప్ప స్వామి పీఠంలో శనివారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. గురుస్వామి శ్రీను స్వామి మంత్రోచ్చారణల మధ్య ధన త్రయోదశిని పురస్కరించుకొని 50 మంది స్వాములు సామూహిక కుంకుమ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## పీ.ఎస్.ఓ.లు(గన్ మెన్), ఎస్కార్ట్ సిబ్బంది వెయిటింగ్ హాల్‌ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆఫీస్ ఆవరణలో పోలీసు ఉన్నతాధికారులకు రక్షణగా ఉన్న పీ.ఎస్.ఓలు (గన్ మెన్), ఎస్కార్ట్ సిబ్బంది, ఇతర పోలీసు అధికారుల పి.ఎస్.ఓలు వేచి ఉండుటకు ఒక హాలును నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ప్రారంభించారు. గతంలో పీ.ఎస్.ఓలు, ఎస్కార్ట్ సిబ్బంది వెయిటింగ్ హాల్ లేక వరండాలలో నిలబడి ఉండేవారు, వారి ఇబ్బందిని గమనించిన సీపీ చొరవ తీసుకొని, ఈ వెయిటింగ్ హాలును నిర్మాణము చేయించారు. ఈ కార్యక్రమం నందు డిసిపి–02 మేరీ ప్రశాంతి, అదనపు డీసీపీలు, ఆర్మడ్ రిజర్వ్ అధికారులు, పీ.ఎస్.ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### - సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో సీపీ శంఖబ్రత భాగ్చి

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ప్రతి ఒక్కరూ ఇళ్ల మధ్య సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలను, నేరాలను నివారించవచ్చని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం కంచరపాలెం, ఇందిరానగర్ సామాజిక భవనంలో స్థానిక జై భారత్ యువజన సేవా సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన 24 సిసి కెమెరాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సీపీకి మంగళ హారతులతో నీరాజనాలు పలుకుతూ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్థానికులను ఉద్దేశించే మాట్లాడుతూ ప్రతి ఒక్క సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని తెలిపారు. స్వచ్ఛందంగా యువత ముందుకొచ్చి నేరాలు నివారణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మేరకు స్థానికులతో పోలీస్ కమిషనర్ కాసేపు ముచ్చటించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏసీపీ పృధ్వి తేజ్, కంచరపాలెం సిఐ కె రవికుమార్, ట్రైనీ ఎస్ ఐ లు అజయ్, అరుణ, యువజన సేవా సంఘం సభ్యులు నీలి రవి, రాజాన చినబాబు, కందికుప్ప త్రినాధ్, లక్ష్మీపతి, సురేష్, ఎర్ర శ్రీను, మాధవ, అనసూయ, మణి, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## అనధికార మద్యంపై పటిష్ట నిఘా ఉంచాలి

విశాఖపట్నం: అక్టోబర్ 18, ప్రభాతవార్త:

గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో అనధికార మద్యం అమ్మకాలు జరగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అన్నారు. అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న గ్రామ,వార్డు సచివాలయ కార్యదర్శులు వీఆర్వో, వీఆర్ఏలు, శానిటేషన్ సిబ్బంది ఎక్సైజ్ శాఖకు సహకరించి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. శనివారం కలెక్టరేట్లో ఎక్సైజ్, తాసిల్దార్లు ఎంపిడిఓలు, జోనల్ కమిషనర్లతో కలెక్టర్ అక్రమ మద్యం అమ్మకాల గుర్తింపు, నిరోధం పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పనిచేసే వీఆర్వోలు, వీఆర్ఏలు వార్డులలో ఎక్కడ అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో పసిగట్టి సమాచారం ఇవ్వాలన్నారు. అనధికార మద్యం అమ్మకాలు నిరోధించ డానికి క్రింది స్థాయిలో గ్రామ వార్డు కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ఎలాంటి మాదక ద్రవ్యాలు అమ్మకం జరిగినా పసి గట్టాలన్నారు. స్థానికంగా మద్యం తయారీ కానీ ,బయట ప్రాంతం నుండి తీసుకొచ్చి అమ్మడం గాని జరక్కుండా చర్యలు చేపట్టాలన్నారు. కల్తీ మద్యం వల్ల ప్రమాదాలు జరిగి చనిపోవడం జరుగ కుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. లేబుల్ లేని బాటిల్స్ అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు .ప్రభుత్వం బ్రాండెడ్ మద్యం మాత్రమే సరఫరా చేస్తుందని తక్కువ రేటుకు వస్తున్నాయి కదా అని నాసి రకం మద్యం తాగవద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. అనుమతి లేని, లైసెన్సులు లేకుండా,లైసెన్సులు రద్దు అయిన షాపులు, బార్ లలో, థాబాలలో మద్యపానం జరక్కుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఇతర మాదక ద్రవ్యాలైన గంజాయి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గంజాయి చాక్లెట్లు అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు. స్వయం శక్తి సంఘాల మహిళలకు అక్రమ మద్యం నిరోధంపై అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో పురుషులు నాసిరకం మద్యం తాగడానికి అలవాటు పడకుండా మహిళలు జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాలకు ఉండే పాత భవనాలు, చీకటి ప్రదేశాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో,శ్మశాన వాటికల వద్ద మద్యపానం జరక్కుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సూపర్డెంట్ ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ బెల్ట్ షాపుల సమాచారం ఇవ్వాలని, ఎక్సైజ్ సిబ్బంది చర్యలు తీసుకోకపోతే నేరుగా తన దృష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రభుత్వం అక్రమ మద్యం గుర్తించటానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకొచ్చిందని, లేబుల్ ను స్కాన్ చేస్తే అది ఏ మద్యం దుకాణం నుంచి అనేది గుర్తించడానికి వీలు ఉంటుందన్నారు. ప్రతి బాటిల్ ను స్కాన్ చేసిన తర్వాత మాత్రమే అమ్మాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా పరిషత్ సీఈవో నారాయణ మూర్తి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి ఉషారాణి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్లు, జోనల్ కమిషనర్లు, తాసిల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ప్రజలు గుణపారం చెప్పినా..

9వ పేజీ తరువాయి ..

ఎక్స్‌లో పోస్ట్ చేయడంపై నిప్పులు చెరిగారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ తో పాటు అనేక కంపెనీలు విశాఖకు రావడాన్ని వైసిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో పయనిస్తుందని చెప్పారు. ఎందరో పారిశ్రామికవేత్తలు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రం రాబోయే రోజుల్లో పారిశ్రామిక, ఐటి రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించడం ఉందని పోతన రెడ్డి తెలిపారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని, రాష్ట్రంలోని వ్యవస్థలను, అభివృద్ధిని నాశనం చేశారని విమర్శించారు. వైసిపి అధికారంలో ఉండగా ఆ పార్టీ మంత్రులు, నేతలు రాష్ట్ర ప్రజలను ప్రజాధనాన్ని నిలువు దోపిడీ చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమలు తీసుకురాక పోగా ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా చేసిన దొంగల ముఠా నాయకులన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి వేలకోట్ల రూపాయలు సంపాదించిన గరుడ గట్టిన ఆర్థిక నేరస్తుడని విమర్శించారు. జైలు జీవితం గడిపిన జగన్ రెడ్డి చరిత్రను ఎక్స్ లో పెట్టి ప్రజలకు తెలియజేయాలని వైసీపీ నేతలకు సూచించారు. ప్రజలు జగన్ చరిత్ర మర్చిపోకుండా వైసీపీ నేతలు వారి అవినీతి అక్రమాలను తరచూ పోస్ట్ చేస్తూ ఉండాలని పోతన రెడ్డి అన్నారు. ఆస్తుల కోసం కన్న తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని పోతనరెడ్డి గుర్తు చేశారు. వైసీపీ అధినేత జగన్ ఆ పార్టీ నేతల గురించి రోజుకి 100 చొప్పున పోస్టులు చేసిన ఏడాది పాటు చేయవచ్చునని పోతనరెడ్డి అన్నారు. వైసీపీ నేతలు తమ పార్టీ నేతలకు భంగం కలిగే విధంగా పోస్టులు పెడితే తాము కూడా పెడతామని వైసీపీ శ్రేణులను గట్టిగా హెచ్చరించారు. జగన్, ఆ పార్టీ నేతల అవినీతి, అరాచకాలపై పై బహిరంగ చర్చకు రావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పోతనరెడ్డి సవాల్ విసిరారు.

## 'డ్రెడ్జ్ గోదావరి' ప్రారంభోత్సవం

9వ పేజీ తరువాయి ..

లిమిటెడ్ ,విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, పరదీప్ పోర్ట్ అథారిటీ, దీండయాళ్ పోర్ట్ అథారిటీ (కాండ్లా) జవహర్లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ (నవా శేవా)లతో కూడిన కన్సార్టియం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోచిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (సిఎస్–ఎల్) లో నిర్మించబడిన తమ తాజా నౌక డ్రెడ్జ్ గోదావరిని ఘనంగా ఆవిష్కరించింది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త చైర్ పర్సన్ డా అంగముత్తు కొచ్చిన్ పోర్ట్ చైర్మన్ తో కలిసి డ్రెజ్జర్ ను శనివారం కొచ్చిన్ షిప్ యార్డ్ లో లాంఛనంగా ప్రారంభించారు. "డ్రెడ్జ్ గోదావరి" ప్రపంచంలోనే తొలి 12,000 ఘన మీటర్ల సామర్థ్యం కలిగిన బీగల్ సిరీస్ డ్రెడ్జర్, ఇది ప్రపంచ డ్రెడ్జింగ్ రంగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. అత్యాధునిక సాంకేతికత ఆధునిక ఇంజినీరింగ్‌తో రూపొందించబడిన ఈ నౌక, అధిక సామర్థ్యం, ఖచ్చితత్వం మరియు పర్యావరణ హితను కలగలిపిన తదుపరి తరం డ్రెడ్జర్‌గా నిలుస్తోంది. అంతర్జాతీయ డిజైన్ సాంకేతిక భాగస్వాములతో కలిసి కోచిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మించిన డ్రెడ్జ్ గోదావరి, అధునాతన ఆటోమేషన్ సిస్టమ్స్, అత్యంత సమర్థవంతమైన డ్రెడ్జింగ్ మెకానిజంలు మెరుగైన భద్రతా – పర్యావరణ వ్యవస్థలతో భారత నౌకా నిర్మాణ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తోంది. పోర్ట్ చైర్ పర్సన్ డా అంగముత్తు మాట్లాడుతూ "డ్రెడ్జ్ గోదావరి ప్రారంభం డీసీఐఎల్‌కు మాత్రమే కాకుండా భారత సముద్ర రంగానికి కూడా గర్వకారణమైన ఘట్టమని వెల్లడించారు. ఈ మైలురాయి మన దేశీయ డ్రెడ్జింగ్ సామర్థ్యాలను అభివృద్ధి చేసే దిశలో, ఆవిష్కరణను ప్రోత్సహించే దిశలో, భారత్‌ను ప్రపంచ సముద్ర శక్తిగా తీర్చిదిద్దే దిశలో మన అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రస్తుతం డీసీఐఎల్ దేశ వ్యాప్తంగా సుమారు 120 మిలియన్ ఘన మీటర్ల డ్రెడ్జింగ్ పనిలో 60 మిలియన్ ఘన మీటర్లను నిర్వహిస్తోంది. "డ్రెడ్జ్ గోదావరి" చేరికతో ఈ సామర్థ్యం 80 మిలియన్ ఘన మీటర్లకు పెరగనుంది అని చెప్పారు. ఇది డీసీఐఎల్ "మేక్ ఇన్ ఇండియా" "ఆత్మనిర్భర్ భారత్" కార్యక్రమాలకు అనుగుణంగా, దేశంలో డ్రెడ్జింగ్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, పోర్ట్ ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించడం మరియు స్థిరమైన సముద్రాభివృద్ధికి దోహద పడే లక్ష్యాన్ని మరింత బలపరుస్తోందని చైర్ పర్సన్ తెలియజేశారు. ఇక డీసీఐఎల్ గురించి చెప్పాలంటే భారతదేశంలోని ప్రముఖ డ్రెడ్జింగ్ సంస్థ. ప్రధాన చిన్న పోర్టులు, భారత నౌకాదళం ఇతర సముద్ర సంస్థలకు డ్రెడ్జింగ్ అనుబంధ సేవలను అంది స్తోంది అన్నారు. విశాఖపట్నం, పరదీప్, దీండయాళ్ (కాండ్లా) జవహర్లాల్ నెహ్రూ పోర్టులతో కూడిన కన్సార్టియం ఆధ్వర్యంలో పనిచేస్తున్న డీసీఐఎల్, దేశ నావిగేషన్ మార్గాలను సంరక్షించడంలో బ్లూ ఎకానమీ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోంది అని తెలిపారు. కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ పోర్ట్స్, షిప్పింగ్ వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖకు చెందిన కోచిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ భారత దేశంలో అగ్రగామి నౌకా నిర్మాణ, మరమ్మత్తు సంస్థ అని అన్నారు. దేశంలోని అత్యాధునిక నౌకలను విజయవంతంగా నిర్మిం చి, భారతనౌకా నిర్మాణ సామర్థ్యాన్ని అంతర్జాతీయ సముద్ర స్థాయిని పెంపొందించడంలో సిఎస్ఎల్‌ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'జనవాణి'

9వ పేజీ తరువాయి ..

పలు సమస్యలు అక్కడికక్కడే అధికారుల సమక్షంలో కొన్ని వినతులు పరిష్కారం కాగా, మరికొన్ని వినతులను తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల వద్దకు తానే స్వయంగా వెళ్లి సమస్యలను పరిష్కరిస్తుండడం.. ఎమ్మెల్యేగా ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో ఎవరికైనా ఇటువంటి సమస్యలు ఉన్న తమను సంప్రదించాలని తెలిపారు. నియోజకవర్గం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కూటమి పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని గుర్తు చేశారు. సీఎం నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, నియోజకవర్గ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్ సాదిక్, ఇతర కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, కూటమి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధిపతులు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నియోజవర్గంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా అందజేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా..

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం హైస్కూల్ రోడ్డు, గౌరీ పరమేశ్వరుల గుడి వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంను నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ప్రారంభించారు. వార్డు కార్పొరేటర్లకు, వార్డు అధ్యక్షులకు సంతకాల సేకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం 67వ వార్డు అధ్యక్షులు పల్లా సురేష్ ఆధ్వర్యంలో వార్డుల వారీగా సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు ఇన్‌ఛార్జీలు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## రాయగడ ,దువ్వాడ రైల్వే స్టేషన్లలో అమృత్ సంవాద్

విశాఖపట్నం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

భారతీయ రైల్వేలు సమగ్ర అభివృద్ధి తోపాటు ప్రయాణీకుల అభిప్రాయం విస్తరణ చొరవ అయిన అమృత్ సంవాద్ – వాల్టెయిర్ డివిజన్‌లోని రాయగడ, దువ్వాడ రైల్వే స్టేషన్లలో శనివారం నిర్వహించారు. అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క అమృత్ కాల్ దార్శనికత కింద పౌరుల భాగస్వామ్యం పెరుగుతున్న అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. దువ్వాడలో, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (దక్షిణ) నవీన్ రాజు ప్రయాణీకులతో సెషన్‌కు నాయకత్వం వహించారు, ప్రధానమంత్రి "పంచ్ ప్రాణ్" దార్శనికత యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. దేశ నిర్మాణంలో పౌరులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. స్టేషన్ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడానికి అర్థవంతమైన ప్రయాణీకుల–కేంద్రీకృత మెరుగుదలలను ప్రవేశపెట్టడానికి అమృత్ సంవాద్ ఒక డైనమిక్ వేదికగా పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. రాయగడలో జరిగిన ఈ సమావేశానికి సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (నార్త్) ఎం.వి. రమణ నాయకత్వం వహించారు, రైల్వేలు విలువైన ప్రయాణీకుల మధ్య కమ్యూనికేషన్‌ను బలోపేతం చేయడానికి అమృత్ సంవాద్ కీలకమైన వారధి అని చెప్పారు. హాజరైన వారు నిర్మాణాత్మక అభిప్రాయాన్ని పంచుకోవాలని ఆయన ప్రోత్సహించారు, ప్రశంసలు సూచనలు రెండూ నిరంతర సేవా మెరుగుదలకు దోహదపడతాయని చెప్పారు.

## సోషల్ మీడియాలో రైల్వే పై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

విశాఖపట్నం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

రైల్వేలకు సంబంధించిన తప్పుదారి పట్టించే వీడియోలను షేర్ చేసే సోషల్ మీడియా హ్యాండిల్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైల్వే నిర్ణయించింది. ఈ పండుగ సీజన్‌లో, కొన్ని సోషల్ మీడియా హ్యాండిల్లు పాత లేదా తప్పుదారి పట్టించే వీడియోలను ప్రసారం చేస్తున్నాయి, దీనివల్ల ప్రయాణికుల్లో గందరగోళం నెలకొంది. ఇలాంటి 20 కి పైగా సోషల్ మీడియా హ్యాండిల్లను గుర్తించామని, ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేసే ప్రక్రియ ప్రారంభించామని రైల్వే అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. ఇటువంటి సంఘవిద్రోహ శక్తులపై నిఘా ఉంచడానికి 24ఐ7 సోషల్ మీడియా పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. స్టేషన్లలో జనసమూహం లేదా ఇతర సంఘటనల వీడియోలను వాస్తవాలను ధృవీకరించకుండా షేర్ చేయవద్దని రైల్వేలు అన్ని సోషల్ మీడియా వినియోగదారులకు విజ్ఞప్తి చేసింది. ప్రామాణిక సమాచారం కోసం ప్రయాణికులు అధికారిక రైల్వే నోటిఫికేషన్‌లు రైల్వే మంత్రిత్వ శాఖ ధృవీకరించబడిన సోషల్ మీడియా హ్యాండిల్లు ఆధారపడాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు..

9వ పేజీ తరువాయి ..

పోటీలకు ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారు. శనివారం కొవ్వూరులో జరిగిన క్విజ్ పోటీలో పాల్గొన్న ఈ విద్యార్థులు మరలా ప్రథమ స్థానం దక్కించుకొని, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ఇంతింతై వటుడింతై అనే లా తమ ప్రతిభను చాటు కున్నారు. అత్యంత ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకుని నవంబర్ 15న హైదరాబాదులో జరగబోయే రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక కావడం గర్వించదగిన విషయం. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ శ్రీ చిట్టూరి వాసు ప్రకాష్ అభినందించారు. పాఠశాల చదువు, ఆటపాటలతో పాటు ప్రపంచ జ్ఞానాన్ని కూడా విద్యార్థులకు అందిస్తుందని తన విజయాన్ని మరొక్కసారి చాటి చెప్పింది శ్రీప్రకాష్ విద్యా నికేతన్.

## కాంట్రాక్టు కార్మికుడు ఆత్మహత్య

గాజువాక,అక్టోబర్ 18,ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులవలన మనస్తాపానికి గురైన కాంట్రాక్టు కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి ప్రకాష్ నగర్ గవర వీధి లో శుక్రవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.... బీహార్ రాష్ట్రానికి చెందిన రవికుమార్(22) హెచ్ పి సి ఎల్‌లో కాంట్రాక్టు లేబర్గా పనిచేస్తు మల్కాపురం ప్రకాష్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో పాటు కడుపు నొప్పి సమస్య వేదించడంతో సీలింగ్ ఫ్యాన్ హుక్కునకు కాటన్ టవల్తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దింతో సమాచారం అందుకున్న మల్కాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కెజి హెచ్ కు తరలించారు. తండ్రి రాజేష్ కుమార్ జా ఫిర్యాదు మేరకు మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎఎస్ఐ నరసింగ రావు తెలిపారు.

## 27వ వార్డులో పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



27వ వార్డు పరిధి దొండపర్తిలో రూ.18 లక్షలతో ఆధునీకరించిన జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. గత కొన్ని నెలల క్రితం 27వ వార్డు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ దొండపర్తి జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. దీనిలో భాగంగా స్కూల్ భవనం చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉండడం గమనించారు. తక్షణం పాఠశాలను ఆధునీకరించాలని ఆయన చేసిన ఆదేశానుసారం... స్థానిక కార్పొరేటర్ గొలగాని వీరారావు (బుజ్జి) సూచనలతో భవనాన్ని ఆధునికరించారు. ఆధునికరించిన భవనాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతులుమీదుగా ప్రారంభించారు. కూటమి నేతలు ప్రకాష్ రెడ్డి, గుండు సురేష్ బాబు (చంటి), సత్యనారాయణ రెడ్డి, మహేష్ రెడ్డి, శివ, సతీష, రాజేష్, లలిత , పెద రాజు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎంఈఓ హెచ్ఎం నిర్మల, స్కూల్ కమిటీ చైర్మన్ రాములమ్మ టీచర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ పరిసరాలను పరిశీలించిన మేయర్ పీలా

### బీచ్‌లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయనందున ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం

విశాఖపట్నం ,అక్టోబర్ 18, ప్రభాతవార్త



విశాఖ నగర సముద్ర ప్రాంతంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలుమార్లు ఆదేశించినప్పటికీ వాటిని ఏర్పాటు చేయనందున ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్‌వినరేష్ కుమార్‌తో కలిసి ఆర్కే బీచ్ పరిసరాలను, పరిశుభ్రతను పరిశీలించారు. ఈ పరిశీలనలో నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ సాగర తీరానికి అధిక సంఖ్యలో సందర్శకులు, విహారయాత్రికులు, ప్రజలు ఎక్కువగా సందర్శిస్తున్నారని, వారాంతరాలలో మరింత సందర్శకులు బీచ్ పరిసరాల్లో విహరిస్తున్నందున రాత్రి పూట ఎక్కువ కాంతివంతమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని గత మూడు నెలల క్రితమే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించడమైనదన్నారు. ఇప్పటికీ కూడా విద్యుత్తు లైట్లను మార్పు చేయడం, కొత్తవి ఏర్పాటు చేయడంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ అన్నమనాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్లు,వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SHOPIA ANTOINETTE STEVENSON, W/O DOMINIC STEVENSON previously called SOPHIA STEVENSON, Resident of Plot 189, SATYASAI RESIDENCY-3, HPCL LAYOUT, PM PALEM, VISAKHAPATNAM, ANDHRA PRADESH-530041, Now changed my name from SOPHIA STEVENSON to SHOPIA ANTOINETTE STEVENSON, Hence forth I will be called as SHOPIA ANTOINETTE STEVENSON for all purpose.
(Ro.No.26734)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003. మొబైల్: 98312 00669, 96409 33383

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :
నెట్టిమి కోటేశ్వరరావు, తండ్రి : నెట్టిమి మౌళిధర రావు, డి.నెం.38-34-16/3, శ్రీ హర్ష నగర్, మర్రిపాలెం, విశాఖపట్నం - 530018. నెట్టిమి కోటేశ్వరరావు, ప్రొప్రయిటర్ : అనిల్ రోడ్ క్యారియర్స్, ఎన్‌హెచ్-5, అక్కిరెడ్డిపాలెం, వార్డు నెం.65, సుజుకీ షోరూమ్ దగ్గర, విశాఖపట్నం - 530012.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు జారీ చేసిన 20.01.2025 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది.28.03.2025న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది.28.03.2025 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

సెక్యూరిటీల వివరములు

శ్రీ నెట్టిమి కోటేశ్వరరావు గారి పేరున గల ఆస్తి : విశాఖపట్నం – 530018, విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, జివిఎమ్‌సి పరిధిలో, కర్నాల వీధి, అల్లిపురం వార్డు, టి.ఎస్.నెం.739 లోని మొత్తం 210.83 చ॥గ॥లు లేదా 176.28 చ॥మీ॥ల విస్తీర్ణంలో 20 చ॥గ॥లు లేదా 16.72 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో ఆర్‌కె రెసిడెన్సీ, క్రింది అంతస్తు నందు పాత అసెస్మెంట్ నెం.100001/30262, కొత్త అసెస్మెంట్ నెం.1086193649, డోర్ నెం.33-10-1తో, 560 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా)తో గల ఫ్లాట్ నెం.1. హద్దులు : తూర్పు: మెట్లు & కె. త్రినాధరావు గారికి చెందిన ఆస్తి, దక్షిణం : 5 అ॥ల దారి ఆ తరువాత డా॥ సన్యాసి గారికి చెందిన ఆస్తి, పడమర: కె. జగన్నాథరావు గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : పార్కింగ్ ప్రదేశం & రోడ్డు.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా చెల్లించవలసిన రూ.58,40,799.13 పై (అక్షరాల యాభై ఎనిమిది లక్షల నలభై వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయల పదమూడు పైసలు మాత్రమే) (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 17-10-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## వెల్లంకి సర్వీస్ రోడ్డులో వర్షపు నీరు పరిష్కారానికి చర్యలు

ఆనందపురం, అక్టోబర్18, ప్రభాతవార్త



తగరపువలస- ఆనందపురం జాతీయ రహదారిలో వెల్లంకి వద్ద సర్వీస్ రోడ్లో వర్షం నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర సమస్యను ఎదు ర్కొంటున్నారు. ఈ విషయమై వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకర సురేష్ కుమార్ భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు తన యుడు యువ నేత గంటా రవితేజ దృష్టికి తీసుకొని వెళ్లారు. దీనిపై తక్షణం స్పందించిన రవితేజ ఎన్హెచ్ 5 అధికారులతో మాట్లాడి సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే వెల్లంకి గ్రామం నుంచి వచ్చే వాహనాలు సర్వీస్ రోడ్డుపైకి చేరుకొనే సరికి ప్రమాదాలకు గురవుతున్నాయని ఎన్హెచ్ఏఐ సర్వీస్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు కూడా వేయాలని కోరారు. వెంటనే అధికారులు సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని రవితేజ అధికారులను కోరారు.

## జిఎస్టిపై అవగాహన ర్యాలీ

సింహాచలం, అక్టోబర్18, ప్రభాతవార్త



సింహాచలం తొలి పావంచ వద్ద ఆర్టీవో ఎమ్.గోవిందరావు,కె. పార్వతి ఆధ్వర్యంలో జీఎస్టీపై అవగాహన చేస్తూ ద్విచక్ర వాహనాలతో గోసాల వరకు ర్యాలీ నిర్వహించారు. కుటుమీ ప్రభు త్వంలో జిఎస్టి తగ్గిన ధరలపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేసారు. అనంతరం ఆర్టీవో గోవిందరావు మాట్లాడుతూ గతంలో వాహనాలపై 28 శాతం జీఎస్టీ ఉండగా ప్రస్తుతం18 శాతం కాగా, ఇన్సూరెన్స్ గతంలో 15 శాతం నుండి 5 శాతం, స్పేర్ పార్ట్స్ పై 15శాతం నుండి 5 శాతం, రిపేర్ వర్క్స్ లక్ష రూపాయలు దాటినా వాహనాలపై 10 శాతం తగ్గింపు ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా డి.టి.ఓ జె.మాదవి, గోపాలపట్నం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ సూరిబాబు పాల్గొన్నారు.

## వైద్యకళాశాల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ "కోటి సంతకాల స్వీకరణ

గాజువాక,అక్టోబర్ 18,ప్రభాతవార్త



గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రారంభించిన 17 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే యత్నం చేస్తున్న నేపథ్యంలో గాజువాక వైకాపా ఆధ్వర్యంలో శనివారం వైద్యకళాశాల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ "కోటి సంతకాల స్వీకరణ చేపట్టారు. గాజువాక వంటిల్లు దగ్గర ఉన్న శివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా పరిశీలకులు తైనాల విజయ్ కుమార్, టిప్పల దేవన్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్ పాల్గొని మాట్లాడుతూ అమలు కానీ హామీలతో గద్దె నెక్కిన కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 17 వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేస్తే పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఇందులో భాగంగానే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలని లేని యెడల ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు

మాధవధార, అక్టోబర్ 18,ప్రభాతవార్త



ఏపీఈపిడిఎల్ జోన్ -2 పరిధిలో శాంతి నగర్‌లో గల ఓ ఒక కళ్యాణమండపంలో శనివారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. జోన్ -2 ఎలక్ట్రికల్ ఏఈ,జోన్ -5 జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పాల్గొన్నారు జిఎస్టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట కలిగిందన్నారు. జిఎస్టి సంస్కరణల ద్వారా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తెలిపారు.ప్రజలు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తగ్గిన జీఎస్టీ ధరలతో వస్తువులు కొనుగోలు చేసుకువాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఉన్నారు.

## పప్పు రాజారావు ఆధ్వర్యంలో 71వ వార్డ్‌లో శ్రమదానం

గాజువాక,అక్టోబర్ 18,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం 71 వ వార్డ్ శ్రీరామ్ నగర్ ,దిబ్బపాలెం గల సచివాలయలు,అంగన్వాడీ కేంద్రాలలో శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు,వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో చెత్తను,పిచ్చి మొక్కలను తొలగించి శుభ్ర పరిచారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ ఏపుగా పెరిగిన మొక్కలు వలన విష పురుగులు చేరి దాని వలన స్థానికులు పలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. రాత్రి సమయములో కొంత మంది మద్యం సేవించడం, ఆ కాలి సీసాలను గ్రౌండ్ లోనే పడేయడంతో స్థానికులు ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. అలాగే మౌలిక సదుపాయాల లేమితో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని సచివాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణం సరైనది లేక,గేటు లేక పశువులు, పందులు తిరుగుతూ ఉన్నాయి.తక్షణమే అధికారులు స్పందించి ఈ ప్రాంగణం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పోలీసు నిఘ ఏర్పాటు చేయాలని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,శ్రీరామ్ నగర్, దిబ్బపాలెం సచివాలయం, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు భారం కాదు...ఒక వరం

### అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



బాలికలు భారం కాదని ప్రతి ఒక కుటుంబానికి ఒక వరమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక 5వ వార్డ్ తోటగరువు హైస్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడబిడ్డలు బంగారం లాంటి వాళ్ళని, ప్రతి ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయిగా ఉత్తీర్ణత సాధిస్తున్నారని వారి యొక్క అభివృద్ధే మన రాష్ట్రానికి ఒక వరమని తెలిపారు. ప్రతి పాఠశాలలో బాలికల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తప్పుడు ఆలోచనలు ను తొలగించి చదువుపై శ్రద్ధ వహించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో గాని, పాఠశాల బయట గాని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఉపాధ్యాయులకు తెలియ జేయాలని, అత్యవసర సమయంలో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి రక్షణ పొందాలని తెలిపారు. అనంతరం వివిధ ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైకాపాది రాజారెడ్డి రాజ్యాంగమని నిరూపించిన ఘనత టీడీపి న్యాయ విభాగానిదే

### -ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక,అక్టోబర్ 18,ప్రభాతవార్త



జగన్మోహన్ రెడ్డి తాత రాజా రెడ్డి రాజ్యాంగంతో ప్రజలను ప్రతిపక్షాలను భయభ్రాంతులను చేస్తే అంబేద్కర్ రాజ్యాంగంతో తిప్పి కొట్టారు ప్రజలను ఎలాగ చేసిన ఘనత టీడీపి లీగల్ కు దక్కుతుందని గాజువాక నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నూతనంగా నియమించబడ్డ గాజువాక టీడీపి లీగల్ సెల్ కార్యవర్గం మొట్టమొదట సమావేశం జరిగింది. సీనియర్ న్యాయవాది టీడీపి లీగల్ సెల్ నాయకులు వెన్నెల ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ....రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వ్యతిరేకంగా పోరాడి రద్దు చేసిన ఘనత టీడీపి న్యాయవిభాగానికి దక్కుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో న్యాయవాదులకు ఇచ్చిన అన్ని హామీలను పరిష్కారం అవుతాయని తెలియజేశారు. అనంతరం కార్యవర్గాన్ని ప్రసాదుల శ్రీను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ వెన్నెల ఈశ్వర్రావు,పి. రాంబాబు, ఎం శాంతి, లీగల్ సెల్ ప్రెసిడెంట్ మంద నరేంద్ర జనరల్ సెక్రెటరీ దుగ్గు చిరంజీవి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కేఎన్ఆర్



గాజువాక,అక్టోబర్ 18,ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెంకి చెందిన బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావును ఇటీవలే రాష్ట్ర అధ్యక్షులు వీవీఎన్ మాధవ్ రాష్ట్ర మీడియా పేనలిస్టుగా నియమించారు. ఈ సందర్భంగా నరసింగరావు శనివారం విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నానని తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు అని అన్నారు.

## టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు

ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

దీపావళి పండుగ రోజున టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల లో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో కంటి వైద్య నిపుణులు డాక్టర్ అర్పితా రెడ్డి, డాక్టర్ నికితా దాస్ మాట్లాడుతూ భద్రతతో కూడిన దీపావళిని సురక్షితంగా జరుపుకోవాలని, ఈ పండుగ అత్యంత ఆనందంతో పాటు ప్రమాదం కూడా పొంచి ఉందని, టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదవశాత్తు కంటికి గాయం అయితే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అదే విధంగా చేయకూడని పనులు గురించి క్లుప్తంగా వివరించారు. పిల్లలు టపాకాయలు కాల్చేటప్పుడు పెద్దలు పర్యవేక్ష తప్పనిసరిగా ఉండాలని, బాణాసంచాల బహిరంగ ప్రదేశాలలో మాత్రమే దూరంగా ఉండి కాల్చాలనన్నారు. కళ్ళకు కళ్ళజోడు ధరించటం లూజుగా ఉండే సిల్క్ వస్త్రాలు ధరించకపోవడం మంచిదని, పేలిన టపాకాయ మీదకు వొంగి ఊద వద్దని, కొవ్వొత్తులు, దీపపు ప్రమిదలు వగేరాకు బాణాసంచాను దూరంగా ఉంచాలని తెలిపారు. దీపావళిని సురక్షితంగా ఆనందదాయకంగా జరుపుకోవాలని ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యులు తెలిపారు.

## పద్మనాభంలో ఘనంగా స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర

పద్మనాభం, అక్టోబరు 18, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి ఆధ్వర్యంలో శనివారం అధికారులు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనంపై అధికారులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ చేసారు. అలాగే పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేసారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎఈ జగన్మోహన్ మాట్లాడుతూ సౌరవిద్యుత్ ఉత్పాదకపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు బి వి రమణ,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## యలకల బాబురావుకు జాతీయ నంది అవార్డు పురస్కారం

ఆరిలోవ,అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆరిలోవ శ్రీహరి నగర్ కు చెందిన యలకల బాబురావుకు జాతీయ విశ్వ కళ భూషణ్ పురస్కారం లభించింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా హైదరాబాదులో నిర్వహించిన త్యాగరాయగాన సభలో డివోషనల్ భజన, మధుర గాయకులుగా, భజన పాటల రచయితిగా తనకు ఈ పురస్కారం అందించినట్లు బాబురావు తెలిపారు. ఈ పురస్కారం అందడంతో తోటి కళాకారులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు.

## నవంబర్ మొదటి వారంలో డాక్ యార్డ్ బ్రిడ్జి ప్రారంభం : ఎమ్మెల్యే గణబాబు

గాజువాక,అక్టోబర్ 18,ప్రభాతవార్త



నవంబర్ మొదటి వారంలో డాక్ యార్డ్ బ్రిడ్జి (సర్దార్ వల్లభాయ్ పటేల్ )ప్రారంభం అవుతుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి గణబాబు తెలిపారు. శనివారం ఆయన బ్రిడ్జ్ వద్ద కు చేరుకొని పరిశీలించారు. మరో 70 సంవత్సరాలు పాటు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండేలా సుమారు 30కోట్ల తో బ్రిడ్జి నిర్మాణం పోర్టు యాజమాన్యం చేపట్టిందని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. డాక్ యార్డ్ బ్రిడ్జి మూసివేత వల్ల ప్రజలు ఇబ్బందులు గురయ్యా రన్నారు. ఈ సమస్య మరో పది,15 రోజుల్లో పరిష్కారం కానుందని వెల్లడించారు. రాకపోకలకు అనుమతిస్తారని భారీ వాహనాలు సైతం అనుమతి ఉంటుందని ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. ఆయన వెంట కూటమి నేతలు తదితరులు ఉన్నారు.

## పద్మనాభం మండలంలో కోటి సంతకాల సేకరణను ప్రారంభించిన ఎంపిపీ

పద్మనాభం, అక్టోబరు 18, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను శనివారం మండలంలో మద్దిగ్రామంలో మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎంపీపీ కె.రంబాబు ప్రారంభించారు.అయితే మండలానికి ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించి సంతకాలను సేకరించినట్లు ఆయన అన్నారు. సుమారు ఆరువేల పైబడి సంతకాలను సేకరించినట్లు అన్నారు.అలాగే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు కనకల అప్పలరాజు, పైడిరాజు, అప్పలనాయుడు, రాజు, బంగారునాయుడు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు తప్పనిసరి: సీఐ సన్యాసినాయుడు

గోపాలపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



బాణాసంచా విక్రయాలలో ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించడంతోపాటు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు వహించాలని గోపాలపట్నం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ లంక సన్యాసినాయుడు సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక పెట్రోల్ బంక్ ప్రాంతంలో మందు గుండు విక్రయిదారులకు అమ్మకాలలో దిశా నిర్దేశాన్ని చేశారు. ప్రతి స్టాల్ వద్ద తప్పనిసరిగా రెండు డ్రమ్ముల నీటిని నిల్వ ఉంచాలని, ఇసుక, ఫైర్ రెసిస్టెన్స్ తదితర సామాగ్రిలను ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అలాగే స్టాల్స్ లో పనిచేసిన సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ ధూమపానం చేయరాదని, కొనుగోలుదారులు కూడా స్టాల్స్ సమీపంలో ధూమపానం చేయకుండా నియంత్రించేలా విక్రయ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆయనతోపాటు ఎస్సై అప్పలనాయుడు కూడా విక్రయిదారులకు పలు సూచనలు సలహాలను సూచించారు.

## వెల్లంకిలో పథకాలపై అవగాహన సదస్సు




ఆనందపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వివిధ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో వి.జానకి ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు అద్యక్షతన స్వచ్ఛ-ఆంద్ర, స్వచ్ఛ- దివస్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. నిర్దేశించిన ప్రదేశాలలో చెత్తా చెదారాలను వేసి గ్రామాలను పరిశు భ్రంగా ఉంచాలన్నారు. మండల విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ ఎం.అప్పలనాయుడు మాట్లాడుతూ సూపర్ జిఎస్టీ అమలు వలన సోలార్ ఎనర్జీ ప్యానల్ ను తక్కువ ధరకే అమర్చు తున్నామని ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి జిఎవి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## అయినాడ గ్రామంలో హెల్త్ చెకప్ వైద్య శిబిరానికి విశేష స్పందన

పద్మనాభం, అక్టోబరు 18, ప్రభాతవార్త




మండలంలో అయినాడ గ్రామ రామమందిరం వద్ద శనివారం రాష్ట్ర కాపుకార్పోరేషన డైరెక్టర్ కె లీలావతి ఆధ్వర్యంలో హైదరాబాదు హ్యూమన్ కేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన హెల్త్ చెకప్ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా బ్లడ్ శాంపిల్ తీయకుండా నాడీ యంత్రం ద్వారా బాడీ స్కానింగ్ చేసి రిపోర్ట్స్ ఇవ్వడమే కాకుండా వాటిని బట్టి కౌన్సిలింగ్ ఇవ్వడం గర్వించదగ్గ విషయమని అన్నారు. వైద్యలు చిన్నారావు, వెంకటేశ్వరులు, గంగరాజు సుమారు నూట ఏబై మందికి వైద్య చికిత్సలు చేసారు

## డేటాప్రో జాబ్ డ్రైవ్‌తో యువతకి ఉపాధి అవకాశాలు

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఉద్యోగ ప్రాధాన్య టెక్నికల్ మరియు ప్రొఫెషనల్ నైపుణ్యాల బోధనలో 35 ఏళ్ల అనుభవం కలిగిన ప్రముఖ శిక్షణ సంస్థ డేటాప్రో ద్వారకానగర్ సెంటర్‌లో శనివారంన జాబ్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ డ్రైవ్‌లో 300 మందికి పైగా అభ్యర్థులు పాల్గొనగా, వారిలో 55 మంది తదుపరి రౌండ్‌కు ఎంపికయ్యారు. కార్యక్రమానికి డైరెక్టర్ రంగినేని సాయి ప్రసాద్, డైరెక్టర్ శ్రీ సిద్దవరపు ప్రసాద్, సెంటర్ మేనేజర్ సునీల్ కుమార్ నాయకత్వం వహించారు. అడ్‌నెటిక్స్, డిజిటైడ్, ఎన్ఐవి ట్రెంట్, ఎక్స్ టి గ్లోబల్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ డ్రైవ్‌లో పాల్గొని వివిధ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, యువతకు ఉద్యోగావకాశాల కోసం అవసరమైన టెక్నికల్, ప్రొఫెషనల్ నైపుణ్యాలను అందించడంలో డేటాప్రో గత మూడున్నర దశాబ్దాలుగా ముందంజలో ఉందని తెలిపారు. ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు.

## నవజాత శిశువుల ఆత్మీయ, ఆరోగ్య సమ్మేళనం



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

గత 18 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తల్లీ, పిల్లల వైద్య విభాగంలో లోటస్ హాస్పిటల్స్ అందిస్తున్న విశేష సేవలు అభినందనీయమని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ వాణి ప్రశంసించారు. శనివారం విశాఖలో లోటస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నవజాత శిశువుల ఆత్మీయ, ఆరోగ్య సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ ఐ వాణి హాజరై తల్లీ, పిల్లల వైద్య విభాగంలో లోటస్ హాస్పిటల్స్ చేస్తున్న సేవలను కొనియాడారు.లోటస్ హాస్పిటల్స్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్ధన్ మాట్లాడుతూ విశాఖపట్నంలో గత 10 సంవత్సరాల నుండి రెండు ఆసుపత్రులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, గత సంవత్సర కాలంలో నూతన నవజాతి శిశువుల (అప్పుడే పుట్టిన పిల్లలు) విభాగంలో సుమారు 150 మందికి పైన చిన్నారులకు విజయవంతంగా వైద్య సేవలు అందించి సురక్షితంగా మరియు ఆరోగ్యవంతంగా వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అతి తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులు సుమారు 500 గ్రాములు కూడా సరిగా లేని మరియు నెలలు నిండకుండా పుట్టిన చిన్నారులను కూడా ఆరోగ్యవంతంగా ఉంచినట్లు ఆయన తెలిపారు. నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ విభాగాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి నియోనాటాలజీ విభాగంలో డీఎం అర్హత సాధించి 25 సంవత్సరాల అనుభవం కలిగిన డాక్టర్ శేషగిరి ఎండీ (పీడియాట్రిక్స్ ), డిఎం (నియోనాటాలజీ ) ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీనివాస రెడ్డి ఎండీ (పీడియాట్రిక్స్ ) విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాలకు కూడా మంచి వైద్య ప్రమాణాలతో విస్తరిస్తున్నట్లు తెలిపారు.డాక్టర్ కె శేషగిరి మాట్లాడుతూ అతి తక్కువ బరువుతో పుట్టిన చిన్నారుల విషయంలో సాధారణంగా సగటున 50 శాతం మంది మృత్యుబారిన పడుతుంటారని, లోటస్ హాస్పిటల్ అలాంటి మరణాల శాతాన్ని పూర్తిగా నిర్మూలించాలనే దృక్పథంతో అధునాతన పరికరాలు మరియు అత్యున్నత అర్హత పొందిన వైద్యులను సమకూర్చి, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.లోటస్ హాస్పిటల్స్ పై నమ్మకంతో సుమారు 60 రోజుల నుండి 90 రోజుల వరకు నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ విభాగంలో వైద్య సేవలు పొంది సురక్షితంగా తిరిగి వెళ్లిన చిన్నారుల తల్లిదండ్రులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లల పట్ల శ్రద్ధ, ఆసక్తి మరియు నిస్వార్థంతో సేవలు అందించి పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగస్వాములుగా నిలిచిన నర్సులను డాక్టర్ కె శేషగిరి బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ ఎం.శ్రీనివాస్,డాక్టర్ సిహెచ్. మాధురి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు


ఆనందపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వాహిస్తున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. శనివారం అండర్-14 బాలికల విభాగంలో కబడ్డీ, వాలీబాల్, త్రో బాల్, ఖో-ఖో, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ప్రసాద్ బుజ్జి, ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, భాస్కరరావు, ముత్యాల నాయుడు, శంకర్రావు లు పోటీలను పర్యవేక్షించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు అక్టోబర్ 21 నుండి 24 వరకు నిర్వహించే డివిజన్ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గెలుపొందిన క్రీడాకారులను ఆనందపురం పిఎసిఎస్ అధ్యక్షుడు పాండ్రింకి అప్పలరాజు, ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, స్థానిక నాయకులు కొట్టాడ సత్యమూర్తి, మద్ది శేఖర్, ఉపాధ్యాయులు భాస్కరరావు, ప్రేమానందరావు, ముత్యాల నాయుడు, శంకర్రావు, భీష్మ నారాయణ అభినందించారు.

## భక్తి శ్రద్ధలతో అనంతపద్మనాభస్వామికి పవిత్రాల సమర్పణ కార్యక్రమం

పద్మనాభం, అక్టోబరు 18, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతుని సన్నిదిలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న స్వామివారి పవిత్రోత్సవాల కార్యక్రమంలో బాగంగా శనివారం మూడవరోజు అనంతపద్మనాభ స్వామికి పవిత్రాల సమర్పణ కార్యక్రమంను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాం జనేయస్వామి వైధిక బృందం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం అనంతరం స్వామివారికి వేదంత్రాలు, సన్నాయి మేళాల మద్య పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామికి, లక్ష్మీదేవికి, కొండపైన ఉన్న అనంతునికి, ఉత్సవ విగ్రహాలకు పవిత్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకి స్వామివారి దర్శనం కల్పించారు. సాయంత్రం నిత్యహోమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాలాడ పాప, ఎంపీటీసి కె.లక్ష్మి, నాయకులు పద్దు, ఎర్రినాయుడు,పైడిరాజు, బుగతరాము పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మందుగుండు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### - పి.ఎం.పాలెం పి.ఎస్. సిఐ గేదెల బాలకృష్ణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



దీపావళి సామాగ్రి అనుమతులు తీసుకోకుండా ఎవరైనా అమ్మినా, నిబంధనలు పాటించకపోయిన వారిపై చర్యలు తీసుకోకతప్పదని పి.ఎం.పాలెం పి.ఎస్. సిఐ గేదెల బాలకృష్ణ హెచ్చరించారు.ఈసందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ మందుగుండు సామగ్రి బాణాసంచా విక్రయాలుచేసే వ్యాపారస్తులు పోలీస్, అగ్నిమాపకశాఖ, జీవీఎంసీ,నుంచి తప్పసరిగా అనుమతులు తీసుకోవాలని ఎట్టిపరిస్థితులలోనూ అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి అమ్మకాలు నిర్వహించరాదని, పరిమితి మించి స్టాక్ ఉంచుకోకూడదని, పి.ఎం.పాలెం పి.ఎస్ పరిధిలో ఇప్పటివరకు 36 స్టాల్స్ కు అనుముతుల కోసం దరఖాస్తులు వచ్చాయని, లైసెన్సులు పొందిన వారు జీవీఎంసీ 5వ వార్డు పరిధి మధురవాడ, ఓజోన్ వ్యాలీ రోడ్డులో మరియు అనుమతి పొందిన ప్రాంతాలలో.. మాత్రమే స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి స్టాల్ వద్ద నీరు, ఇసుక, ఆక్సిజన్, వంటివి ఉండాలని తెలిపారు. బాణాసంచా విక్రయాలుచేసే వ్యాపారస్తులు తప్పసరిగా అనుమతులు పొందాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని సీ.ఐ. జి. బాలకృష్ణ హెచ్చరించారు.

## బాణా సంచా నిల్వ దారులపై దాడులు

గాజువాక,అక్టోబర్ 18,ప్రభాతవార్త




ఎటువంటి అనుమతులు లేకుండా బాణా సంచా నిల్వలు కల్గిన వ్యక్తులపై మల్కాపురం పోలీసులు దాడులు నిర్వహించి వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేసారు. శనివారం కార్డన్ అండ్ సెర్చ్ చేసి అందులో భాగంగా మల్కాపురం పోలిస్టేషన్ సి ఐ గొలగాని అప్పారావు తన సిబ్బందితో మల్కాపురం మార్కెట్ ఏరియాలో దాడులు నిర్వహించారు. అనుమతి లేని బాణా సంచా సామాగ్రి కల్గిన పిల్లా ప్రసాద్ , మరుపల్లి శశి కుమార్ లను అదుపులోకి తతీసుకున్నారు. స్టోర్ చేయబడిన మందు గుండు సామగ్రి ను సీజ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసారు.మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు మాట్లాడుతూ ఎవరైనా అనధికారికంగా మందు గుండు సామాగ్రి నిలవ ఉంచినా, తయారుచేసినా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/18/2025 11:32 PM Page 1






# అక్రమంగా తరలిస్తున్న 45కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులు

**- రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం**

**ముంచంగిపుట్టు, అక్టోబరు 18, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు జంక్షన్ సమీపంలో శనివారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ముంచంగిపుట్టు పోలీసులు పట్టుకున్నారు. రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించి ఎస్ఐ జె.రామక్రిష్ణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముందస్తు సమాచారంతో లబ్బూరు సమీపంలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. ఒడిశా వైపు నుంచి రెండు ద్విచక్ర వాహనాలపై ఇటుగా వస్తున్న వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో చాకచక్యంగా వ్యవహరించి నలుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని. వారి వద్ద ఉన్న రెండు బస్తాలను తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించామని. ఆ గంజాయిని రెవెన్యూ, పంచాయతీ అధికారుల సమక్షం లో తూనిక వేయగా 45 కేజీల 470 గ్రాములు ఉన్నట్లు తేలిందన్నారు. పట్టుబడిన గంజాయి స్మగ్లర్లు ఒడిశా రాష్ట్రం మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ పంపర్లమెట్ట పంచాయతీ ను వడోలింబా గ్రామానికి చెందిన కంటెరి జలంధర్, దామా హంతల్, చింతలారి గ్రామానికి చెందిన పట్టి భారా. కొరాపుట్టు జిల్లా గంజైపాదర్ గ్రామానికి చెందిన గెన్ను హంతల్ గా విచారణలో నిర్ధారణ అయిందని. వారి నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు, గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. ఆ నలుగురుపై కేసు నమోదు చేసి కోర్టుకు. తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు పంట కోత ప్రయోగాలపై శిక్షణ

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి.ఎం.ఎఫ్.బి.వై) పథకంలో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పంటవేసిన రైతులకి భీమా ప్రయోజనం పొందాలంటే ఈపంట కోత ప్రయోగాలు ఆధారంగా వారికి ప్రకృతి వైపరీత్యాలు వల్ల ఎలాంటి నష్టం వాటిల్లిన వారికి ఈ ప్రయోగాలు అవసరం ఉంటుందని, అందుచేత రైతులందరూ ఈపంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హెచ్.అన్నాజీ రావు, సహాయ గణాంక అధికారి కే.శివ గణేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పచ్చని వనాలు మన ఆరోగ్యానికి సోపానాలు..

**- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్**

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



మనం ఆరోగ్యానికి ప్రతీ ఇంటా ఒక మొక్కను నాటాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్. యం. ఆదిలక్ష్మి అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఇంటా ఒక మొక్క వంతున నాటి సంరక్షణ చేస్తే భవిష్యత్తు తరాలకు ఒక వనం తయారు అయ్యి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. ప్రతీ నెలా మూడో శనివారం ఒక మొక్కను నాటుదామని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని జడ్పీటీసీ వడుగుల జ్యోతి, టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. ఆది లక్ష్మీ, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం. ఇ. ఓలు కె. వి. వి సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, సి.ఆర్పీ శ్రీనివాస్, సి. డి. పి. ఓ సుజాత, ఉపాధ్యాయులు తీగల బొజ్జయ్య, మఠం ఉదయ్ మనోహర్, శివకృష్ణ, పాల్ బాబు, రేష్మ, కొండబాబు, అంగన్వాడీ వర్కర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వాల్మీకి సంఘం సహాయం అందజేత

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



తాళ్లపాలెం గ్రామానికి చెందిన బోండ్ల. ఏడుకొండలు కుమార్తె ఈనెల 12వ తేదీన మరణించడం జరిగింది. ఈమె జిల్లా వాల్మీకి సభ్యత్వం తీసుకోవడం వలన వారి కుటుంబ సభ్యులకు జిల్లా కమిటీ ద్వారా రూ.5,000 లు ఆర్థిక సహాయాన్ని జిల్లా సెక్రటరీ రాళ్లగడ్డ అర్జున్ అందించారు. అందించిన సహాయాన్ని పేదలు, నిరుపేద కుటుంబాల అవసరాలకు ఉపయోగించమని ఏడుకొండలు మండల గౌరవ అధ్యక్షులు వజ్రపు అప్పారావుకు తిరిగి ఇవ్వడం జరిగింది. బోండ్ల ఏడుకొండలు కుటుంబానికి మండల కమిటీ ద్వారా ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘ జనరల్ సెక్రటరీ రాళ్ళగడ్డ అర్జున్, స్టీరింగ్ కమిటీ సభ్యులు వాసా సత్యనారాయణ, మండల గౌరవ అధ్యక్షులు వజ్రపు అప్పారావు, మండల జాయింట్ సెక్రటరీ దూలి. పురుషోత్తం, బిత్తరి సంతోష్ పాల్గొన్నారు.

## వేగంగా త్రాగునీటి సమస్య పరిస్కార పనులు

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



తంటికొండ పంచాయితీ గింజర్తి, వట్టిగడ్డ గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్య పరిస్కారానికి శనివారం సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో పనులు పూర్తి చేశారు. గింజర్తి గ్రామంలో రెండు చేతి పంపులను మరమ్మత్తులను చేయించారు. వట్టిగడ్డ గ్రామంలో 60 అడుగులు త్రాగునీటి పైపు లైన్ వేసి గెట్ వాల్ కూడా ఏర్పాటు చేశారు. రెండు గ్రామాల్లో 300 కుటుంబాలకు త్రాగునీటి సమస్య పరిస్కారం చేయడం జరిగిందని సర్పంచ్ సుబ్బలక్ష్మీ అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాలురెడ్డి, టిడిపి నాయకులు ఊటా చిన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు 4,250 మంది హాజరు

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలో శనివారం జరిగిన చెకుముకి టాలెంట్ పరీక్షలకు రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్ లు కలిపి 87 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో 8,9,10 తరగతుల 4, 250 మంది విద్యార్థిని టాలెంట్ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో అల్లూరి జిల్లాశాఖ చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు తీగల బొజ్జయ్య తెలిపారు. ఈటాలెంట్ టెస్ట్ లో (విన్నర్స్) టాపర్స్ ను 1నవంబర్ 2025 న మండలస్థాయిలో జరిగే చె కుముకి సైన్స్ సంబరాలకు అర్హత సాధిస్తారన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి పెంచడానికి తోడ్పడుతుందని తెలియజేశారు. అలాగే సమాజంలో ఉన్న మూఢవిశ్వాసాలను, మూఢనమ్మకాలను విడనాడాలని, అన్నారు. జన విజ్ఞాన వేదిక అల్లూరి ( రంపచోడవరం) జిల్లా అధ్యక్షులు తీగల బొజ్జియ్య ప్రధాన కార్యదర్శి కన్నా రావు, గౌరవ అధ్యక్షులు విశ్వరాజ్ , కోశాధికారి వెంకటరమణ, సభ్యులు శారపు చిన్న బాబుదొర, రాములమ్మ తెలియజేశారు.

## వెనుకబడిన విద్యార్థుల పట్ల దృష్టి సారించాలి

**- యం.ఇ.ఓ.కె.వి. వి సత్యనారాయణదొర**

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో. శనివారం కాంప్లెక్స్ సమావేశం హెచ్ఎం సుబ్రమణ్యేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా యం. ఇ. ఓ. మాట్లాడుతూ సమ్మిట్. 2 పరీక్షల్లో సి. డి. గ్రేడ్ విద్యార్థులు మెరుగైన స్థాయి చేరుకోవాలన్నారు. టీచర్స్ హేండ్ బుక్స్, డైరీలను వినియోగించా లన్నారు. వీరగాధలకు సంభందించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించాలన్నారు. మెగా డిఎస్సీ లో ఎంపిక అయ్యి వచ్చి విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈసమావేశంలో యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, యు. టి. ఎఫ్ ప్రధాన కార్యదర్శి కానెం శ్రీనివాస్, హెచ్. యం. లు సుబ్రమణ్యేశ్వరి, వారాతి శైలజ, జడ్డంగి జడ్పీపాఠశాల హెచ్. యం.పి. డి. కే. వి. పి. కుమారి, సిఆర్పీ విష్ణు వర్ధన్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన 3వ తరగతి విద్యార్థిని జీవన్ తానియాకు ఏడాది పాటు ఉచిత విద్య :అభినందించిన శారదానికేతన్ యాజమాన్యం

**అరకులోయ, ఆగస్టు 18, ప్రభాతవార్త**



విశాఖపట్నం లోని గీతం యూనివర్సిటీ లో ఈనెల 12వ తేదీన జరిగిన 10 కి మీ మారథాన్ పరుగు పందెంలో భంగారు పతకం సాధించిన అరకులోయ శారదా నికేతన్ పాఠశాల లో 3 వ తరగతి విద్యార్థిని కొర్ర జీవన్ తానియ కు పాఠశాల యాజమాన్యం ఏడాది పాటు ఉచిత విద్య అందించాలని ప్రకటించింది. ఈ మేరకు శనివారం శారదానికేతన్ యాజమాన్యం ప్రకటన చేస్తూ బంగారు పతకం సాధించిన విద్యార్థిని ని ఘనంగా సన్మానించి, అభినందించింది. అరకులోయ మండలం శారద నికేతన్ స్కూల్ లో మూడవ తరగతి సదువుతున్న కొర్ర జీవన్ తానియ( 8) విశాఖలో ఇటీవల జరిగిన 10 కి.మీ మారథాన్ పరుగుపందేంలో బంగార పతాకం సాధించింది. ఈ సందర్భంగా శారదానికేతన్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ చిరంజీవి అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కిల్లోసురేంద్ర మాట్లాడుతూ 10 కి.మీ మారథాన్ పరుగు పందెంలో భంగారు పథకం సాధించిన కొర్రా జీవన్ తానియా ను అభినందించారు. శారద నికేతన్ స్కూల్ తరపున ధన్యవాదాలు తెలుపుతూ.. స్కూలు యాజమాన్యం నుండి ఏడాదిపాటు ఉచితంగా ఫీజు లేకుండా చదువు కునేందుకు అవకాశం కల్పించినట్లు తెలియజేశారు. అతి చిన్న వయసులోనే జీవన్ తానియా 10 కి.మీ పరుగు పందెంలో బంగారు పతకం సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం ఇలాంటి విద్యార్థినులును ప్రోత్సహించాలని, ఆర్థిక సహాయం అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే దిశగా సహాయ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయిలో పతకాలు పొందే విధంగా తల్లి దండ్రులు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు వి ఉమామహేశ్వరరావు, విద్యార్థిని తండ్రి కె. బాబురావు పాల్గొన్నారు.

## గుత్తులపుట్టులో జిల్లాస్థాయి అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**పాడేరు,అక్టోబరు18, ప్రభాతవార్త**




పాడేరు మండలం గుత్తులపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అంతర్జాతీయ బాలికల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి.డి.పి.ఓ శారదాదేవి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ప్రథమ ప్రాధాన్యత ఉందని తమ ప్రసంగంలో పేర్కొన్నారు. బాల్య వివాహాలు, డ్రాప్ అవుట్స్ గురించి క్లుప్తంగా వివరించారు. స్కూల్ ప్రదాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని మరియు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు, డి.సి.పి.ఓ మాట్లాడుతూ విద్యారంగంలో బాలికలే ముందు వరుసలో ఉన్నారని అవకాశాలను అందిపుచ్చుకుని చదువులో ప్రతిభ చూపాలని మరియు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. సీడ్ సెక్రెటరీ మాట్లాడుతూ చీకటి నుంచి వెలుగుల వైపు ప్రయాణం ఎలా సాగిందో, ఎందరు మహనీయులు కృషిచేశారో నేటి యువత తెలుసుకోవాలని సూచించారు. మరియు 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం సూపర్ 50 విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐ.సి.డి.ఎస్, శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారిణి,జి. శారదాదేవి, ప్రధానోపాధ్యాయురాలు సీదరి సింహాచలం, సీడ్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ బి. రాజు, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధికారులు టి. సద్దు, కె. రాజ శేఖర్, ఎస్. అశోక్ కుమార్, జిల్లా బాలల సంరక్షణ విభాగపు సిబ్బంది మరియు సూపర్వైజర్ లక్ష్మి, ఐసీడీఎస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, మరియు సూపర్ 50 బ్యాచ్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## 300 అర్డిఎస్ కిట్స్ తయారీ: రైతులకు పంపిణీ

**పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు మండలం లోని డి.గొందురు రాములు పుట్టు గ్రామాల్లో, రైతు సాధికార సంస్థ గౌరవ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్ వి జె రామమోహనరావు మార్గదర్శకత్వంలో 300 సీడ్ కిట్స్ తయారీ చేపట్టబడింది. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ, అర్ డి ఎస్ విధానం భూమి ఆరోగ్యాన్ని పెంచడమే కాకుండా, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించే పంటలు మనిషి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అదేవిధంగా, బహుళ పంటల సాగు రైతులకు సంవత్సరం పొడవునా నిరంతర ఆదాయాన్ని అందిస్తుంది" అని తెలిపారు. తరువాత డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ గారు స్వయంగా రైతులకు అర్ డి ఎస్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సమాఖ్య సభ్యులు, విఓ ప్రతినిధులు, ట్రాన్స్ఫర్మేషన్ వినీతి కే.బాబాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గ్రామాలకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 18, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ బందవీధి గ్రామంలో గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గ్రామాల రైతులకు వ్యవసాయం పనిముట్లు (కస్టమర్ హీరింగ్ సెంటర్)అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి చేతులమీదుగా రైతులకు అందజేయడం జరిగింది. ప్రకృతి పరంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు పంటలల్లో మెళుకువలను తెలియజేస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ శంకర్, గిరిజన వికాస్ స్టాఫ్ పి.సి యమునా, జి.ప. ఎల్.సి జి.పోతురాజు, ఎఫ్.ఏ మగ్రి.సత్యనారాయణ, పూజారి.బాలరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

## జి. సి సి కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సహకార సంస్థ కార్యాలయం వద్ద శనివారం బ్రాంచ్ మేనేజర్ గౌరమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేశారు. అకౌండెంట్ మాతయ్యమ్మ, సేల్స్ ఉమేన్లు కలిసి కార్యాలయం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి దూరంగా తరలించారు. చెత్తను కాల్చి వేశారు..ఈకార్యక్రమంలో జి. సి. సి మేనేజర్ గౌరమ్మ, అకౌండెంట్ డి. మాతయ్యమ్మ, సేల్స్ ఉమెన్లు లక్ష్మీ,ఎన్. సుభాషిణి, ఎల్ చిన్నయ్య, సిబ్బంది జ్యోతి పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకోవాలి

**: ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ**

**పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త**




స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పరిశుభ్రమైన గాలి అనే అంశంపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలని వాయు కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకోవాలని ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఈసారి పరిశుభ్రమైన గాలి అనే అంశంపై దృష్టి సారించింది. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎం పి డి ఓ కార్యాలయం నుండి ఐటిడిఎ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడంతో పాటు పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ పరిశుభ్రమైన గాలి మాత్రమే కాదు.. పర్యావరణ శుద్ధి ముఖ్యం అని ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని ఒక నిర్దిష్ట ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్నామన్నారు.ఈసారి పరిశుభ్రమైన గాలి కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్ళమని, ముఖ్యంగా మనం పీల్చే గాలి, తాగే నీరు స్వచ్ఛంగా ఉండాలనే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమాలు కేవలం నిర్వహణకే పరిమితం కాకుండా ఆచరణలో కూడా ఉండెలా అందరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ డి వో ఎ్న.వి.ఎస్. లోకేశ్వర రావు, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, డిఆర్డిఏ పిడి వి .మురళీ, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్. కుమార్, ఎన్ సి సి జిల్లా నోడల్ అధికారి జి.గౌరీ శంకర్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**- జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత**

**పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త**



మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగంగా శనివారం ఉదయం అల్లూరి జిల్లా పాడేరు కలెక్టరెట్ కార్యాలయ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రమైన గాలి అనే అంశంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మాలత పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత మాట్లాడుతూ గాలి స్వచ్ఛత కరువైతే, భవిష్యత్తులో మనం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాలిథిన్ కవర్స్ వాడటం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. దీనివల్ల మన చుట్టూ ఉన్న గాలి చెడిపోతుందిని, దయచేసి ఎవరూ కూడా ప్లాస్టిక్ కవర్స్‌ని వాడొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుకారులతో మొక్కలు నాటి అందరూ కలసి పరిశుభ్రమైన గాలి కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరెట్ పరిపాలనా అధికారి కె ప్రసాద్, సూపరిడెంట్ డి లక్ష్మయ్య, రెవిన్యూ సిబ్బంది వివిధశాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## పిహెచ్సి ఆకస్మికంగా తనిఖీ చేసిన డియంహెచ్ఓ డా. డి కృష్ణమూర్తి నాయక్

**- విధులకు గైర్హాజరు అయిన ఇద్దరు పర్యవేక్షణ సిబ్బందికి ఒక స్టాఫ్ నర్స్ కు షోకాజ్ నోటిసు జారీ**

**పాడేరు, అక్టోబర్ 18, ప్రభాతవార**



అల్లూరి జిల్లా పాడేరు మండలం పరిధి మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో అకస్మికంగా తనిఖి చేసినట్టు అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. శనివారం మినుములూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ముందుగా అటెండెన్స్ ను మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. వైద్యం కొరకు వచ్చిన రోగులను పరీక్షించి చికిత్సలు అందించారు. పి.హెచ్.సి కి వచ్చిన రోగులతో మాట్లాడుతూ గ్రామాలలో అధికంగా ప్రబలుతున్న రోగాలపై అయన వివరించారు. గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటి సందర్శనలు గూర్చి, అందిస్తున్న వైద్య సేవల గూర్చి రోగులకు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో ఉన్న అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటంతో సంబందిత సిబ్బందిపై అసహనం వ్యక్తం చేసారు. కేటాయించిన బాధ్యతలు విధిగా నిర్వర్తించాలని విధులపై నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వ్యర్థాలను మరియు కాలం చెల్లిన మందులను కేటాయించిన ప్రదేశంలోనే ఖననం చేయాలని అన్నారు. సమయానికి విధులకు హాజరుకాని ఇద్దరు పర్యవేక్షణ సిబ్బంది మరియు ఒక స్టాఫ్ నర్స్ కు షోకాజ్ నోటిసు జారీచేయడం జరిగింది. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి రోజువారిగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా రోగులకు అందించిన చికిత్స గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని రికార్డులను పరిశీలించారు. జ్వర లక్షణములతో వచ్చే రోగులకు జరుపు మలేరియా నిర్ధారణ రక్తపూతల నమోదు రికార్డును (యం.ఎఫ్ 2) సక్రమంగా నిర్వహించని ల్యాబ్ టెక్నీషియన్స్ ను మందలించడం జరిగింది. పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు మలేరియా, డయేరియా మరియు ఇతర వ్యాధుల అత్యవసర మందులు, అన్నిరకాల వ్యాక్సిన్ లు కుక్కకాటు, పాముకాటు వ్యాక్సిన్ లను ముందస్తు ఇండేంట్లను పంపి సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసిస్ట్ కు సూచించారు. అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న 64 పి.హెచ్.సిలను త్వరలో సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటానని అందుకు పరిధి వైద్యాధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నారు. ఈ కార్యాక్రమంలో పి.హెచ్.సి మినుములూరు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధికి స్థలాలను పి.ఓ పరిశీలన

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గంలో జాతీయ రహదారికి ఇరుప్రక్కల పర్యాటకులకు అవసరమైన నివాస వసతులు స్థలాలను పరిశీలన చేస్తున్నట్లు రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ప్రభాతవార్తకు తెలిపారు. ఆహ్లాద వాతావరణ ప్రాంతాలను చూసారు. శనివారం మండలంలో చెరుకుం పాలెం, జడ్డంగి, సింగంపల్లి, తంటికొండ, దూసరపాము ప్రాంతాలను చూసారు. రంపచోడవరం, గంగవరం మండలాల్లో కూడా ఆయన చూశారు. మండలంలో స్థలం వివరాలను మ్యాప్ ద్వారా తహసీల్దార్ ఏ. సత్యనారాయణ పి. ఓ స్మరణ్ రాజ్ కు వివరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు అల్లు సత్యనారాయణ, వీఆర్వోలు సీతారపు నానాజీ, గొర్లె సూర్యాకాంతం, అన్నిక శ్రీనివాస్, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, దుర్గాదేవి, పంచాయితీ కార్యదర్శి వరప్రసాద్ పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/18/2025 11:31 PM Page 1






# ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామీణ రహదాల అభివృద్ధికి పెద్ద పీట

- రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత
- రూ 5.25 కోట్లతో పలు గ్రామీణ రహదారులకు శంకుస్థాపనలు
- మంత్రి అనితకు అడుగడుగునా ఘన స్వాగతం పలికిన నియోజకవర్గవాసులు

**పాయకరావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్ద పీట వేయనున్నట్లు రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు.నియోజకవర్గంలోని పాయకరావుపేట, కోటవురట్ల మండలాలలో శనివారం ఆమె టిడిపి కూటమి పార్టీల నాయకులతో కలిసి రూ.5.25 కోట్ల జాతీయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) నిధులతో చేపట్టను న్నపలు గ్రామీణ రహదారులకు పలుచోట్ల శంకు స్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన అనితకు మండలంలోని రాజగోపాలపురం, వెంకటనగరం, గుంటపల్లి, కోటవురట్ల మండలంలోని లింగాపురం, ఎండపల్లి తదితరు గ్రామాలలో కూటమి పార్టీల శ్రేణులు అభిమానులు పలువురు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఆమె మండలంలోని రాజ గోపాలపురం నుండి కందిపూడి రహదారి వరకు రూ.60 లక్షలు, పెంటకోట నుండి పాయకరావుపేట వరకు రూ.1 కోటి, 16 నెంబర్ జాతీయ రహదారి నుండి వడ్డి మెట్టనుంచి గుంటపల్లి కి రూ. 85 లక్షలు,కోటవురట్ల మండలం లింగాపురం నుండి నీలిగుంట వరకు రహదారికి 1.45 కోట్లు, అలాగే ఎండపల్లి నుండి వేములపూడి మీదుగా అన్నవరం వరకు రూ.1.35 కోట్ల నాబార్డు నిధులతో శంకు స్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రైలు ప్రమాదంలో మరణించిన పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామానికి చెందిన హేమన్ రాజు కుటుంబాన్ని మంత్రి అనిత టిడిపి కూటమి పార్టీల నేతలతో కలిసి పరామర్శించారు. హేమన్ రాజు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన మంత్రి అనిత బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, మండల టిడిపి అధ్యక్షులు చించలపు పదీప్ (పద్దు), పట్టణశాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ ఎం.రమాకుమారి, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, శ్రీరాంపురం పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాస రావు, మజ్జూరి నారాయణ రావు,తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరరావు సహా పలు విభాగాల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు సమన్వయం పాటించాలి : జనసేన రాష్ట్ర నేత బోడపాటి

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



రాజయ్యపేట మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత సంపూర్ణ ప్రణాళిక తో శ్రీకారం చుడుతున్నారని, సమన్యాయం పాటించాలని ఎవరికీ కూటమి ప్రభుత్వంలో అన్యాయం జరగదని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర వాలంటీర్ కమిటీ చైర్మన్ బోడపాటి శివ దత్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజయ్యపేట గ్రామ ప్రజలు ప్రభుత్వానికి సమయం ఇవ్వాలి అని ఇప్పటికే బల్క్ పార్క్ విషయమై మత్స్యకారులు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఒక కమిటీగా ఏర్పడి ముందుకు వస్తే నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి లవద్దకు తీసుకెళ్తానని చెప్పారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సమన్వయం పాటించి సమస్య పరిష్కారం ఏ విధంగా చేసుకోగలమనేది ఆలోచన దిశగా వెళ్లాలని కోరారు. కొంతమంది పక్కదారి పట్టించాలని ఆలోచనతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలనే ప్రయత్నాలు ప్రారంభించారని, అటువంటి పరిస్థితులను గమనించాలని శివ దత్ సూచించారు. ఉప్పాడలో మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 100 రోజుల సమయం అడిగిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కళ్యాణ్ , హోం మంత్రి వంగలపూడి అనితమ్మ రాజయ్యపేట మత్స్యకారుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నారని శివదత్ తెలిపారు. సమావేశంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, రాజయ్యపేట జనసేన పార్టీ నాయకులు , జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేషన్ సభ్యులు పిక్కి స్వామి, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, బత్తిన శ్రీనివాస్, బత్తిన గోవింద్, మేరుగ మహేష్, బొంది మహేష్, ఆర్జిలి శ్రీను, రాజు బంగారి, ఒమ్మి మురళీకృష్ణ, సుంకర సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడాకారుల ఎంపికలు

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా రెండు రోజుల నుంచి జరుగుతున్నటువంటి బాల బాలికల క్రీడా ఎంపికలు శనివారంతో పూర్తయినట్లు మండల కోఆర్డినేటర్ కుందూరు రాజు తెలియజేశారు. కబడ్డీ,ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగా,చెస్, అథ్లెటిక్స్ మొదలైన క్రీడల్లో బాల బాలికల మండల స్థాయి ఎంపికలు పూర్తయినట్లు తెలియ జేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు,కిషోర్ కుమార్, మూర్తి,నానాజీ,సూర్యప్రకాష్,ఇందిరా రాణి,విజయ,శిరీష పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైన బాలురు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అండర్ 14 , 17 బాలురు విభాగంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని గొడిచర్ల లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన మండల స్థాయి పోటీలలో కబడ్డీ పోటీల్లో అండర్ 14 , అండర్ 17 విభాగాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నక్కపల్లి విద్యార్థులు విజేతలు గా నిలిచి డివిజన్ స్థాయి కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయ, ఉపాధ్యాయులు టి. వి. రమణ, డి. శ్రీనివాస్, పి. వరలక్ష్మి,పి. శ్రీనివాస్, ఎం. సత్యనారాయణ, టి. రాజారావు, పీడీ లు నీరజ, ధనలక్ష్మి లు విద్యార్థులు కు అభినందనలు తెలియజేసి డివిజన్ స్థాయి లో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్ సేవలు ఎనలేనివి

: స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బాలాజీ

**నక్కపల్లి,ప్రభాతవార్త**



రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్ తరఫున గత కొంతకాలంగా నిర్వహిస్తున్న సేవలో ఎనలేనివి అని కాంప్లెక్స్ చైర్మన్ వి బాలాజీ పేర్కొన్నారు. శనివారం చిన్న దొడ్డి గల్లు హైస్కూల్లో నిర్వహించిన క్లస్టర్ స్థాయి ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్ హ్యాండ్ రైటింగ్ హ్యాండ్ రైటింగ్, పొయెమ్స్ రెసిటేషన్, రీడింగ్ తదితర 12 రకముల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్ నిర్వాహకులు ..వెంకటరమణ మాట్లాడుతూ ఆంగ్ల భాషలో పోటీలో నిర్వహించడం వలన విద్యార్థులలో ఆంగ్ల భాష పట్ల ఆసక్తి పెంపొందించడమే ఈ పోటీలు దోహదపడతాయని ఆయన అన్నారు. గత కొంతకాలంగా రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్ తరఫున వివిధ పోటీలను నిర్వహిస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు పలు పాఠశాలల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు వివిధ పాఠశాలల నుండి ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. గెలుపొందిన విజేతలకు స్థానిక మండల అదనపు విద్యాశాఖ అధికారి ఆర్. నాగన్న దొర , కాంప్లెక్స్ చైర్మన్ వి. బాలాజీ, పెద్ద బోదుగల్లం హై స్కూల్ హెచ్ఎం. జయశ్రీ, రమణయ్య పేట హెచ్ఎం .చిన్నతల్లి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు . ఆయన సొంత నిధులతో బహుమతులు అందజేయడం అభినందించదగిన విషయంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ,ఎస్. పాల్గుణరావు , నానాజీ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగించుకోవాలి

: అదనపు ఎంఈఓ "నాగన్నదొర"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రతీనెలా మూడవశనివారం మండలంలో నక్కపల్లి, వేంపాడు, చినదొడ్డిగల్లు,గొడిచర్ల హైస్కూల్ కేంద్రాలుగా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సక్రమమైన రీతిలో ఉపయోగించుకోవాలని అందుకు సంబంధించి చేసుకోవాలని అదనపు మండలవిద్యాశాఖాధికారి రుత్తల నాగన్నదొర పిలుపునిచ్చారు.శనివారం చినదొడ్డిగల్లు హైస్కూల్ లో జరిగిన తరగతులను ఆయన పరిశీలించారు.అకడమిక్ క్యాలండరుపై దృష్టి సారించాలన్నారు.ఉత్సాహపూరితమైన వాతావరణంలో బోధన చేసి సత్ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.వ్రాతపూర్వకమైన అంశాలను అభ్యాసంచేయించాలన్నారు. దీనిలో భాగంగా తెలుగు కాంప్లెక్స్ ను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.జయశ్రీ, చినతల్లి లతో పాటు తెలుగు రిసోర్స్ పర్సన్ ఎన్.వి.ఎస్.ఆచార్యులు, హిందీ సుజనరంజని హాజరయ్యారు.

## కౌన్సిలర్లకు వార్డుపై పూర్తి అవగాహన ఉండాలి

- మున్సిపల్ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి అధ్యక్ష తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు విధులు సమంగా నిర్వహించడం లేదని గ్రామాలలో రోడ్డు దగ్గరగా గృహాలు నిర్మిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నిసార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదంటూ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకురాగా, దీనిపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్లానింగ్ విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్టిన వాటిని తక్షణమే తొలగించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి పట్టణంలోని ప్రజా ఆరోగ్య శాఖలోని సిబ్బంది సరిపోవటం లేదని, సిబ్బందిని పెంచాలని తెలుపగా ఇప్పుడు ఎంతమంది ఉన్నారు అని గుప్తాని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి జోక్యం చేసుకొని శానిటేషన్ సిబ్బందిని చెత్త సేకరించడానికి కాకుండా వారిని చాలా విధాలుగా వాడుకుంటున్నామని చెప్పగా నేను గుప్తా అడిగిన దానికి సమాధానం చెబుతున్నానని మీరు మధ్యలో మాట్లాడవద్దన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కమిషనర్ ప్రసాద్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, వార్డ్ కౌన్సిలర్లు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీపై ర్యాలీ నిర్వహించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం నుండి ఎల్ఐసి జంక్షన్ వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రధానంగా గృహ వినియోగదారుల ప్రధానమంత్రి సూర్య ఘర్ ల లాభాల గురించి రికార్డులు ప్రదర్శన నిర్వహించారు. సోలార్ రూఫ్ టాప్ వలన కలిగే లాభాలను, కరెంట్ బిల్లును కూడా తగ్గించుకునే అవకాశం ఉందని కూడా ఈ ర్యాలీలో ప్రజలకు అవగాహన కల్పించారు. రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడం వల్ల విద్యుత్ బిల్లు తగ్గించుకోవడమే కాకుండా ఈ పథకం ప్రధానమంత్రి సూర్య గర్ యువజన పథకం గృహ వినియోదాలకు మాత్రమే వర్తిస్తుందని తెలియజేశారు. ఒక్కసారి పెట్టుబడితో వినియోగదారుడు 20 సంవత్సరంల వరకు ఇంటికి అవసరమయ్యే విద్యుత్ వినియోగించుకోవడంతోపాటు, వినియోగించుకోగా మిగిలిన అతను విద్యుత్తును విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా తిరిగి ఆదాయాన్ని కూడా పొందవచ్చునని తెలిపారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ కూడా వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ సూర్య ప్రకాష్, ఏఈ కనకరాజు, గోపి, లైన్ ఇన్స్పెక్టర్ రాజు పెంటయ్య, చిరంజీవి, లైన్ మాన్ చిరంజీవి, ఆదినారాయణ, విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం: ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, అక్టోబర్ 18 ,ప్రభాతవార్త**




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్నారు. శనివారం పట్టణంలోని రాళ్లచెరువు వద్ద స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన, పరిశుభ్రమైన గాలి తద్వారా ఆరోగ్యకరమైన జీవితానికి తమ వంతు సహకారం మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని ఎదుగుదల సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు,కౌన్సిలర్లు, కూటమి నాయకులు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, ఊట కూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, ఏ ఈ నానాజీ, ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలాధ్యక్షుడు పై నెగ్గిన అవిశ్వాసం..

- వైసీపీకి చెందిన ఎంపీపీ బోదుపు గోవిందుపై జనసేన పార్టీ అవిశ్వాసం

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



ఎలమంచిలి మండల పరిషత్ అధ్యక్షులు వైయస్సార్ పార్టీకి చెందిన ఎంపీపీ బోదుపు గోవిందు పై జనసేన పార్టీ చెందిన నలుగురు ఎంపీటీసీ సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అనకాపల్లి ఆర్డీవో ఆయేషా అధ్యక్షతన ఎంపీటీసీ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గత నెల 24వ తేదీన ఎంపీపీ గోవింద పై జనసేన పార్టీకి చెందిన జనసేన పార్టీ వైస్ ఎంపీపీ రాజన శేషు, ఎస్ ఉమా, ఎంపీటీసీలు నాగిరెడ్డి అమ్మాజీ, బర్రె శివలక్ష్మి లు సంతకాలు చేసి ఆర్డిఓ స్థానిక ఎంపీడీవో లకు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేశారు. ఈ అవిశ్వాస తీర్మానం నోటీసు పై శనివారం ఆర్డీవో సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ వైస్ ఎంపీపీ రాజన శేషు, ఎస్ ఉమా, ఎంపీటీసీలు నాగిరెడ్డి అమ్మాజీ, బర్రె శివలక్ష్మి ఈ అవిశ్వాస తీర్మానంపై మెజార్టీ ఎంపీటీసీలు చేతులు ఎత్తడం ద్వారా అవిశ్వాస తీర్మానం ఎంపిటిసిలు అయిందని ఆర్డీవో ఆయేషా తెలిపారు. మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలు గాను ఎటుకోపాక 2 ఎంపీటీసీ నగి రెడ్డి దేవుడమ్మ గతంలో మృతి చెందారు. దీంతో 6 ఎంపిటిసి స్థానాలు గాను మెజార్టీ ఎంపిటిసి సభ్యులు నలుగురు అవిశ్వాస తీర్మానం చేతులెత్తి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. జిల్లా అధికారులు ఆదేశానుసారం తదుపరి ప్రక్రియ తేదీ ఖరారు చేసి వెల్లడిస్తామని ఆర్డిఓ తెలిపారు. ఎంపీపీ గోవింద పై పెట్టిన అవిశ్వాసం నెగడంతో జనసేన పార్టీ శ్రేణులు ముఖ్యంగా రాజాన శేషు కు అభినందనలు తెలిపారు.

## అనుమతి లేకుండా బాణసంచా తయారీ, నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణసంచాను అనుమతి లేకుండా తయారు చేయడం, నిల్వ ఉంచడం లేదా విక్రయించడం చట్టపరంగా నేరం అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్నిప్రమాదాల నివారణ కోసం స్పష్టమైన నిబంధనలు నిర్దేశించిందని, ప్రజల భద్రత కోసం అందరూ వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. లైసెన్స్ ఉన్న దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలి. లైసెన్స్ లేని వారు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణసంచా విక్రయం/తయారీకి అనుమతి ఉన్న షాపులు అగ్నిప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. తాత్కాలిక లైసెన్స్ కలిగిన వారు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల ప్రకారం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విక్రయదారుడు తమ షాపులో నీరు, ఇసుక, అగ్ని మాపక పరికరాలు వంటి సాధనాలు సిద్ధంగా ఉంచుకోవాలి, మైనర్లను బాణసంచా తయారీ లేదా విక్రయ పనుల్లో పెట్టకూడదని అన్నారు. లైసెన్స్ కలిగి ఉన్నవారు లైసెన్స్ లేని వారికి బాణసంచా విక్రయిస్తే, దాంతో సంభవించే ప్రమాదాలపై పూర్తి బాధ్యత వారిదే అవుతుందని హెచ్చరించారు. అలాగే ఏవైనా అవాంఛనీయ సంఘటనలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైన వ్పుడు వెంటనే ఫైర్ స్టేషన్‌కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ నిల్వలు లేదా విక్రయాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీభరోసా ఇచ్చారు.

## అమర్..ఫేక్ ప్రచారాలు మానుకోవాలి

**అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



గూగుల్ రావడంతో విశాఖపట్నం కి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఏర్పాటు పడుతుంటే మాజీ కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, ఫేక్ ప్రచారాలు మానుకోవాలని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ రావడంతో జాతీయ అంతర్జాతీయగా మారు మోగుతుందని, దేశంలో అన్ని ప్రముఖ చానల్స్ లో, జాతీయ పత్రికల్లో విస్తృతంగా ప్రచారం చేశాయని, ఇతర రాష్ట్రాల్లో ప్రజలు విద్యార్థులు మేధావులు మన రాష్ట్రంలో ఎందుకు రావలేదనే ఒత్తిడి తీసుకు వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏకో సిస్టం ఏర్పడేందుకు ఇదొక వేదికని పారిశ్రామిక వ్యాఖ్యలు పరుగులు తీస్తున్నారని, అమరావతి సైతం పెట్టుబడులు ఆకర్షించడంలో దూసుకుపోతుందని, అమరావతి నగరం ఐటీ విద్య రంగములో వందల కోట్లు ఆకర్షిస్తుందని, ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారని, వాల్ స్ట్రీట్ జనరల్ లాంటి పత్రికలో గూగుల్ తో ఒప్పందంపై కథనాలు ప్రచురించాయని అన్నారు. గత అసెంబ్లీలో వైసీపీ సాధించిన పరిశ్రమలు చేపల మార్కెట్, తాండ్ర పరిశ్రమ, అప్పడాలు వంటి వాటికి పరిమితం అయ్యారని, ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 మాసాల్లో అటు అభివృద్ధి ఇటు సంక్షేమంతో పాటు పెట్టుబడిపై దృష్టి సారించిందని, దీనికి అంతటికి కారణం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తన యొక్క ప్రతిభ పాఠవాలు కారణమన్నారు.

## బాణా సంచా తయారీ, విక్రయాలలో జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



బాణాసంచా దుకాణాలకు నిబంధనల మేరకు వెంటనే లైసెన్సులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయం నుండి రెవిన్యూ, పోలీసు, వైద్యఆరోగ్య,అగ్నిమాపక,పంచాయతీ మరియు మునిసిపాలిటీ అధికారులతో బాణాసంచాతయారీ కేంద్రాలు తనిఖీ, తాత్కాలిక విక్రయ దుకాణాలు అనుమతులు, నిబంధనలు అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ బాణాసంచా విక్రయ కేంద్రాలకు తాత్కాలిక అనుమతులు నిబంధనలను అనుసరించి వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. లెసెన్సు మంజూరు చేసిన తరువాత దుకాణాలు ఏర్పాటుకు అనుసరించవలసిన నిబంధనలు కఠినంగా అమలు చేసేలా పర్యవేక్షించాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బాణాసంచా దుకాణాలు ఏర్పాటుచేసిన ప్రదేశాలకు ప్రవేశం, నిష్క్రమణ ద్వారాలు విడిగా ఉండాలని తెలిపారు. ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు, ఇసుక బకెట్ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా మాట్లాడుతూ దుకాణాలు ఏర్పాటులో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా పర్యవేక్షణచేయాలన్నారు. దుకాణ సమదాయాలకు బయటకు పోయేమార్గం విశాలంగా ఉండేలా ఏర్పాటుచేయాలని తెలిపారు. బాణాసంచా అనధికార విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారుదుకాణాలలో లైటింగు ఏర్పాటుకు నాణ్యమైన ఎలక్ట్రికల్ పరికరాలు వినియోగించాలని, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## 24 మందికి చెక్కులు పంపిణీ చేసిన ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , నియోజవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు చేతుల మీదుగా 13,54,051 రూపాయలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్ కొలుకులూరు విజయరామరాజు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, పెంటకోట విజయ్, పీల తులసీరాము, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ స్రవంతి, రాజాన నారాయణమ్మ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/18/2025 11:33 PM Page 1



## 35వ రోజుకు చేరిన మత్స్యకారుల ఆందోళన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ పార్క్ ఏర్పాట్లు వ్యతిరేకిస్తూ మండలంలోని రాజయ్యపేట కేంద్రంగా నిర్వహిస్తున్న మత్స్యకారుల శాంతియుత ఆందోళన శనివారం నాటికి 35 రోజులకు చేరింది. ఈ సందర్భంగా మత్స్యకారులు మా ప్రాణాలు రక్షించండి అంటూ బల్క్ పార్క్ వద్దు రాజయ్యపేట ముద్దు అంటూ నినాదాలు చేశారు. వీరికి మద్దతు తెలుపుతున్న పలు రాజకీయ పార్టీ నాయకులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ స్పై అవగాహన కార్యక్రమం

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు , రాష్ట్రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు , రాష్ట్ర కార్యదర్శి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ధూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమక్క పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగా జీఎస్టీ లో సంస్కరణలు చేసి పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సంస్కరణల వలన మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీనియర్ నాయకులు లాలం సత్య ప్రసాద్ , జిల్లా ఉపాధ్యక్షులు కొలుకూలూరి విజయరామరాజు, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, పీల తులసీరామ్, పెంటకోట విజయ్, మాధవి కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం, ఆడారి ఆది మూర్తి, ఐ టి డిపి ఇన్చార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, క్లస్టర్ ఇన్చార్జులు బొద్దపు శ్రీనివాసరావు, సేనాపతి నాగేశ్వర రావు, చొచ్చపట్ల చిన్న, ఉలింగల గోవిందా, యాంత్ర అప్పలనాయుడు, కోవిరి బంగారయ్య,లాలం రాజు,లాలం సురేష్, దాడి శివ, ఆడారి జగన్నాథరావు, రాయి శ్రీను, పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి దృష్టికి బల్క్ డ్రగ్స్ పార్క్ సమస్య.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని శనివారం విశాఖపట్నం వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసరావు కి రాజయ్య పేట బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు విశాఖపట్నం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు ఆధ్వర్యంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనువాసరావు మాట్లాడుతూ మీరు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మత్స్యకారుల ఉద్యమాన్ని పరిగణనలోకి తీసుకుని భేషజాలకు పోకుండా బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,ఆర్.శంకరరావు జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్ బాబు, సోమేష్,మాధవ, వెంకటేష్,కాశీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా దీపావళి మందు గుండు అమ్మితే కఠిన చర్యలు: సీఐ

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ ధనుంజయరావు శనివారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయ రావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమంగా దీపావళి మందు గుండు సామాన్లు అమ్మిన నిల్వచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైతే షాపులకు అనుమతి పొంది మందు గుండు సామాన్లు అమ్ముతున్నారు ఆ యజమానులు ప్రభుత్వం అధికారులు నిర్దేశించిన నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఎవరైనా నియమాలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తామంటే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు అనుగుణంగా సర్కిల్ పరిధిలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోని రూరల్ ఎస్సై ఉపేంద్ర పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి
- అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి ప్రారంభం

**అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



సూపర్ జీఎస్టీ తగ్గింపులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై మండలాలు, గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి పిలుపునిచ్చారు."సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పట్టణంలోని జీఎన్టీ రోడ్ వద్ద జీవిఎంసి జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన"అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ అవగాహన కార్యక్రమాన్ని" జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తాజాగా తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, వినియోగదారులలో సరైన అవగాహన కల్పించడం, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు గృహాల కోసం లభించే పొదుపులపై స్పష్టతనివ్వడం ఈ ప్రచార లక్ష్యమని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జీఎస్టీ రేట్లు తగ్గింపుతో వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని, ముఖ్యంగా చిన్న వ్యాపారులు, వినియోగదారులు ఇద్దరికీ లాభదాయకమని పేర్కొన్నారు. ఫెస్టివల్ లో వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, తగ్గింపులు, అవగాహన స్టాల్స్, వినోద కార్యక్రమాలు, కస్టమర్ కౌన్సిలింగ్ బూత్ లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీఓ షేక్ ఆయిషా, జీవిఎంసి జోనల్ కమిషనర్ చక్రవర్తి, జిల్లా మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలిసికట్టుగా అభివృద్ధికి బాటలు వేద్దాం :ఎంపీడీవో దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు అందరూ కలిసికట్టుగా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరిస్తే గ్రామాలు ఉన్నతమైన స్థితిలోకి తీసుకువెళ్ళే కాకుండా ప్రజలకు మంచి అభివృద్ధిని చూపించిన వాళ్లం అవుతామని ఎంపీడీవో దెందుకూరు సీతారామారాజు పిలుపునిచ్చారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఓ ఎస్ ఆర్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, కార్యదర్శులు నరసింహారావు, చిన్నమునాయుడు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి ,కార్యదర్శులు పివిపి రాజశేఖర్ ,మజ్జి శ్రీనివాసరావు ,నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## ఆక్వా చెరువులు పరిశీలన.. ఆక్వా రైతులతో ముఖాముఖి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గునుపూడి ప్రాంతంలో ఉన్న రొయ్యలు చేపల చెరువులను జిల్లా మత్స్యశాఖ అధికారి నక్కపల్లి మండలం ప్రత్యేక అధికారి విజయ పరిశీలించారు. ఎంపీ డీవో దెందుకూరు సీతారామారాజు ఆధ్వర్యంలో శనివారం రొయ్యలు చేపల చెరువులను పరిశీలించి చెరువులు ఎదుగుదల ఏ విధంగా ఉందని నేరుగా నెట్ వేసి పరిశీలించారు. అనంతరం రొయ్యల చెరువు యజమానులతో ముఖాముఖిగా మాట్లాడారు. రొయ్యలకు, చేపలకు ఎటువంటి వ్యాధులు సోకకుండా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది మత్స్య శాఖ అధికారి విజయ సూచించారు. ఆతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు,సిబ్బంది,కార్యదర్శి ఉన్నారు.

## 24న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ఈనెల 24న గురువారం నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఏసుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు ,ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలని కోరారు.

## ప్రోటోకాల్ ప్రకారమే టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడుని పిలిచాం

### - తప్పుడు ప్రచారం మానుకోవాలని 14 గ్రామ ప్రజలు ఖండన

**పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగి పంచాయితీ 14 గ్రామ ప్రజలు కలిసి ప్రోటోకాల్ ప్రకారమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటక శాఖ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడుని పిలవడం జరిగిందని పాడేరు మండల పిసా అధ్యక్షులు వంజంగి రాజు, వంజంగి పంచాయతీ 14 గ్రామ ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రమేష్ నాయుడు ఎదుగుదలని, ప్రజా ధారణ చూసి ఓర్వలేక లగిసపల్లి పంచాయతీ సర్పంచ్ లకే పార్వతమ్మ, పీసా కమిటీ అధ్యక్షులు లకే అబ్బాయి దొర, డిప్పల వెంకటరమణ దుష్ప్రచారాలు చేస్తున్నారని వారన్నారు. వంజంగి ప్రాంతం పర్యాటక ప్రాంతం కావడంతో పర్యటక శాఖ సభ్యులు రమేష్ నాయుడు కాబట్టి అధికారికంగా ఆయన్ని ఆహ్వానించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారన్నారు. అతను వాటాల కోసం రాలేదని హెచ్చరించారు. తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా వారు చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 5లక్షలతో సిసిరోడ్ల నిర్మాణపనులు ప్రారంభం

**కొయ్యూరు,అక్టోబర్18, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంచాయతీల అభివృద్ధి పనులలో భాగంగా శనివారం మండలకేంద్రమైన రాజేంద్ర పాలెంలో రూ.5 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులను టిడిపి నేత,జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి.ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీటా సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ,టిడిపి నేతలు కాకర చిన్నారావు, వాసా రాము, బి.రాము, వైసీపీనేత గోకిరి చిన్నారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాగ సుధ, వీఆర్పి గుమ్మ చిన్నారావు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన అరకుతోనే పర్యాటక ఆకర్ష ఏపీఎస్ఆర్టీసీ

### - విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర

**అరకు రూరల్, అక్టోబర్ 18; ప్రభాత వార్త**



అరకు స్వచ్ఛంగానూ, పరిశుభ్రంగానూ ఉంటేనే పర్యాటకులను ఆకర్షించుకోగలుగుతామని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెలలో ప్రతి మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అరకులోయ లో స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవనం పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసర ప్రాంతాలలో చెత్తను ఏరి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం దొన్ను దొర మాట్లాడుతూ అరకు కు ప్రపంచ స్థాయిలో బ్రాండ్ ను క్రియేట్ చేసిన సి ఎం చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకలను ఆకర్షించేలా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఈ పేరును కాపాడుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అరకును పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచగలిగితే ప్రపంచవ్యాప్త పర్యాటకులను మరింత ఆకట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం పర్యాటకానికి అధిక ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో హోం స్టే లు ఏర్పాటు చేస్తున్న ఈ తరుణంలో మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా ఉంటుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగం పంచుకోవాలన్నారు. మన దేహం ఎంత పరిశుభ్రంగా ఉండాలని ఆలోచిస్తున్నామో మన పరిసరాలు, సమాజం పరిశుభ్రంగా ఉండాలని తపన పడాలన్నారు. నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కోసం ప్రత్యేక ప్రణాళికల సిద్ధం చేస్తే ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర గా నామకరణ చేసి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం కూడా ఒక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## దీపావళివేళ భద్రతా నియమాలు పాటించాలి: ఎస్పీ అమిత్ బర్ధర్

**పాడేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



దీపావళి పండగ వేళ సాంప్రదాయంగా బాణాసంచా కాల్చే సమయంలో ప్రజలు భద్రతా నియమాలు విధిగా పాటించాలని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఒక ప్రకటనలో సూచించారు. అనూహ్య సంఘటనలకు, అత్యవసర సందర్భాలలో పోలీస్ సాయం కొరకు 112 అలాగే 9281442977 హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. అగ్ని ప్రమాదాల వైద్య అవసరాలకు 101, రెవెన్యూ సంబంధిత సమస్యలకొరకు 9494147918, 9390630081 నెంబర్లను సంప్రదించా లన్నారు. నిర్ధారించిన ప్రదేశాలలోనే బాణాసంచా కాల్చాలన్నారు. పెద్దలు సమక్షంలోని పిల్లలు మందుగూడు సామాగ్రి కాల్చాలన్నారు. ఇళ్ల నుండి దూరంగా విశాలమైన ప్రదేశాలలో బాణాసంచాను కాల్చాలన్నారు. బాణాసంచా కాల్చే సమయంలో విద్యుత్ వైర్లు, పెట్రోలు, డీజిల్, కిరోసిన్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో బాణాసంచా కాల్చడం మంచిది కాదన్నారు.

## 90 శాతం రాయితీపై రైతులకు విత్తనాల పంపిణీ

**కూనవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



కూనవరం మండలంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 90 శాతం రాయితీపై మినుములు, పెసలు విత్తనాల పంపిణీ కార్యక్రమం శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి సిహెచ్ దేవి మాట్లాడారు. మండలానికి 190 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీకి రావడం జరిగిందని, రైతుల సౌకర్యార్థం సమీప రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచడం జరిగిందని ఆమె అన్నారు. ముందుగా కోండ్రాజుపేట గ్రామానికి చెందిన రైతులకు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మాజీ ఎంపీపీ అధ్యక్షులు పొడియం అప్పారావు, జనసేన నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండారు సాంబశివరావు, జనసేన మండల నాయకులు దాసరి నరేంద్ర, పీసా సభ్యులు కారం కన్నారావు, మరియు రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర... స్వర్ణాంధ్ర లో స్వచ్ఛమైన గాలి

**గొలుగొండ అక్టోబర్ 18,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో స్వచ్ఛమైన గాలి.. ఆరోగ్యవంతమైన జీవనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు నెలలో ప్రతి మూడో శనివారం మండల కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి సత్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన, పరిశుభ్రమైన గాలి ద్వారా సమతుల్యమైన ఆరోగ్యకరమైన జీవితానికి తమ వంతు కృషిగా మొక్కలు నాటాలన్నారు. మొక్కలునాటి వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, ఏపీఎం కరుణానిధి, ఉపాధిహామీ పథకం వీఆర్పీలు, వెలుగు సీసీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని రెండవ అంతస్తులోని కౌన్సిల్ సమావేశ మందిరం నిర్మాణం కొరకు శనివారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామాకుమారి శంకుస్థాపన చేశారు. స్టేట్ ఫైనాన్స్ నిధులు 50 లక్షలు వ్యయంతో ఈ నిర్మాణం చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త కౌన్సిలర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జోగంపేట విద్యార్థుల ప్రతిభ - జోనల్ స్థాయికి ఎంపిక

**గొలుగొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

మండలంలో ఎఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) అండర్ 14, 17 మండల స్థాయి ఎంపిక పోటీల్లో జోగంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు ఆటల్లో ప్రతిభ కనబరచి, జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.

## నాలుగు గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాట్లు

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త**



లోదొడ్డి పంచాయితీ వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు సర్పంచ్ లోతా రామారావు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ పర్యవేక్షణలో జరిగాయి. లోదొడ్డి, పూదేడు,కొత్త పూదేడు, పాకవెల్తీ గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్తంబాలకు లైట్లు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ, జర్తా రాజు, పొత్తూరి సత్యనారాయణ, ముర్ల లక్ష్మణరావు, మనుగుల. రాజబాబు, వెలుచూరి సత్యనారాయణ పాల్గొన్నారు..

## ఆ గ్రామానికి రోడ్డు మంజూరు చేయండి

**గూడెం కొత్తవీధి అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని దేవరాపల్లి పంచాయతీ గుణాలంక గ్రామానికి రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న గ్రామస్తులు విన్నపం మేరకు గునాలలంక గ్రామానికి రోడ్డు సమస్య తీర్చడంటూ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి గిడ్డి.ఈశ్వరి కి వినతిపత్రంనీ గ్రామస్తులతో జి.కే విధి మండల మాజీ జనరల్ కార్యదర్శి మామిడి నాగేంద్ర అందజేశారు. ప్రజల సమస్యలను వివరిస్తూ సమస్యలను తీర్చాలంటూ గిడ్డి.ఈశ్వరీ నీ కోరారు.ఈ కార్యక్రమంలో గుణాలంక గ్రామస్తులు సంతోష్ కుమార్, సిరిబల రామకృష్ణ,పిప్పాడా లోకేష్,సిరిబాల కృష్ణ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ గృహ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ కె.రామకృష్ణ

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 18 ప్రభాతవార్త**



గుడం కొత్తవిది మండలం దామనాపల్లి పంచాయతీ నల్లబెల్లి గ్రామంలో సీఎం జన్మన్ గృహ నిర్మాణ పనులను పరిశీలించిన దామనాపల్లి పంచాయతీ సర్పంచ్ కె.రామకృష్ణ. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గృహ నిర్మాణం పనులను డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలని చేసుకోలేని పరిస్థితిలో తదుపరి బిల్లులు రావని ప్రభుత్వం ప్రకటనలు చేస్తుండడం వలన లబ్ధిదారులందరూ ప్రతి ఒక్కరూ వేగంగా గృహ నిర్మాణ పనులు చేసుకోవాలని అన్నారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో గృహం నిర్మాణాల పనులు లేట్ అవుతున్నాయని, కాబట్టి ప్రభుత్వ నుండి బిల్లులు త్వరగా వచ్చే విధంగా చేయాలని కోరారు. గ్రామస్తులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని సర్పంచ్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసా సెక్రటరీ సిదేరి కర్రయ్య, గ్రామ పెద్దలు సింగరాజు, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాడేరు ఆర్టీసీ ..కమర్షియల్ సైట్ ప్రాబ్లం..పరిస్కరిస్తా

### : పీఓ తిరుమణి శ్రీ పూజ హామీ

**పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర అనే కార్యక్రమానికి పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజా, అడిషనల్ కలెక్టర్ సాహిత్ హాజరై బస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసరావు పాడేరు బస్ స్టేషన్ గల ..కమర్షియల్ సైట్ ప్రాబ్లం..ను పీఓ దృష్టికి తీసుకువెళ్ళారు.దీనికి పీ ఓ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తానని పిఓ హామీ ఇచ్చినట్టు డిఎం శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ పీ ఎస్ కుమార్,పలువురు అధికారులు,ఆర్టీసీ ఉద్యోగులు,ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు దుర్వినియోగమనే తప్పుడు ప్రచారం తగదు

**గూడెం కొత్తవీధి,అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండలంలోని సంకట పంచాయతీ నిధుల దుర్వినియోగమని ప్రచారం పూర్తిగా అవస్తవమని గ్రామ సభలో పూర్తి నిధులపై వివరాలు క్లుప్తంగా తెలియజేసిన అవి అర్థం చేసుకోకుండా అనవసరమైన తప్పుడు ప్రచారాలు చేయడం తగదని సంకాడ పంచాయతీ సర్పంచ్ దేశగిరి నాగులమ్మ తీవ్రంగా ఖండించారు. నిండు సభలో ఏం బుక్కులు మొత్తం ప్రజలకు కూటమి నాయకులకు,అధికారులకు వివరించామని అప్పుడు సరే అని ఇలా తప్పుడు ప్రచారాలు భావ్యం కాదని ఆమె ఆవేదన చెందారు. తప్పుడు ప్రచారాలతో ప్రజల మన్ననలు పొందలేరని నిజా నిజాలు తెలుసుకొని యువ నాయకుడు ప్రవర్తించాలని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ టిఆర్, నాలా చట్టాల్ని అతిక్రమించామనడం అవాస్తవం..!

### - మండల బిజెపి నేత మేడిబోయిన చక్రరావు వివర

**కొయ్యూరు,అక్టోబర్18, ప్రభాతవార్త**



తమ తండ్రి మేడిబోయిన భద్రరావు, అలాగే తను, తన అన్న మేడిబోయిన సత్యనారాయణ కలిసి ఎల్ టి ఆర్, నాలా చట్టాలను అతిక్రమించామని భారత్ ఆదివాసి పార్టీ, ఆదివాసి జేఏసీ నేతలు ఆరోపించడంలో వాస్తవం లేదన్నారు. భారత్ ఆదివాసి పార్టీ, ఆదివాసి జేఏసీ పోరాటాలపై తమకు ఎప్పుడూ గౌరవం ఉందన్నారు. అయితే తమ కుటుంబం గిరిజన చట్టాలను అతిక్రమించామనడంలో మాత్రం నిజం లేదన్నారు. తన తండ్రికి భూమి విక్రయించిన వేప సత్యనారాయణ వడ్రంగి కాదని, బ్రాహ్మణుడని, అతని నుండి తమ తండ్రి భద్రరావు భూమి 1970కి ముందు కొనుగోలు చేసుకుని, సాగు చేసే సమయంలో తమ తాత పేరు చక్రారావు కావడంతో ఆ భూమిని చక్రమాన్యం అని పిలవడం వాడుక అయిందన్నారు. రెవెన్యూ రికార్డులలో కూడా చక్రమాన్యం అని లేదని వివరించారు. అటుపై తాము ఆ భూమిని పసుపు కుంకుమ గా గిరిజనుడైన తమ బావమరిది ఉల్లి నాగరాజుకు ఇవ్వడం జరిగిందన్నారు. తమ బామ్మర్దిని ఉద్దేశించి కులం కాని కులం అంటూ తాము వివాదాస్పద వ్యాఖ్యలు చేశామనడంలోనూ నిజం లేదన్నారు. భవిష్యత్తులో కూడా తాము గిరిజనుల చట్టాలను అతిక్రమించబోమని, ఆ చట్టాలపై తమకు గౌరవం ఉందని వివరించారు.

## జానపదకళలు అకాడమీ చైర్మన్ తో జనసేన కోర్ కమిటీ భేటీ

**కొయ్యూరు,అక్టోబర్18, ప్రభాతవార్త**



శనివారం పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇంచార్జి,రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమి చైర్మన్ డా. గంగులయ్యతో మండల జనసేన కోరు కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న స్థానికసంస్థలు, పంచాయితీ ఎన్నికలకు సంబంధించి పోటీ పడుతున్న పార్టీ అభ్యర్థుల ఎంపిక, స్థానికంగా రాజకీయ సమీకరణాలు పరిశీలించి తుది నివేదిక తనకు అందించాలని, అలాగే పోటీ చేసే అభ్యర్థులు ఖచ్చితంగా క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండాలని చైర్మన్ డా. గంగులయ్య మండల కోర్ కమిటీ నేతలకు సూచించారు.అలాగే ఈ నెల 28 నుండి పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా ప్రారంభం కానున్నదని తెలిపారు. మండల కోర్ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఖచ్చితంగా మండలం లో స్థానిక ఎన్నికలకు వేగంగా పార్టీ అభ్యర్థులను గెలుపు గుర్రాలను బరిలో దించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని తుది నివేదిక అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడెం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జి బాబు, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు శేషుబాబు, మండల ఉపాధ్యక్షుడు పొట్టిక రాంప్రసాద్, నేతలు కొర్రారాజబాబు, తుర్రే సంజీవ్, కూడాదేవుడు , సుమర్ల రవణమూర్తి, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అధికారులు సహకరిస్తే హత్యలు చేసుకోవచ్చా..???

### చీపురుపల్లి పోలీసులపై మృతుని కుటుంబీకుల ఆరోపణ...




చీపురుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త

డబ్బు పలుకుబడితోపాటు పోలీస్ అధికారుల సహకారం ఉంటే ఎన్ని హత్యలైనా చేసుకోవచ్చా అంటూ చీపురుపల్లి మండలంలోని పీకే పాలవలస గ్రామస్తులు బాధిత కుటుంబాలు శనివారం నాడు ఆరోపించారు.. చీపురుపల్లి మండలంలో ఇటీవల పురేయవలస గ్రామ సమీపంలో నేల నీటి బావిలో శవమై తేలిన ఎలకల రాము (26) అనే యువకుడి మృతి పట్ల పోలీస్ అధికారులు చాకచక్యంగా దోషులను తప్పించుటకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారంటూ మృతుని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు చీపురుపల్లి లోని పాత్రికేయుల సమావేశ భవనంలో వివరించారు. మృతుడు పనిచేసిన కర్మాగారం వద్ద సంబంధిత యజమాని సన్యాసిరావు తన భార్యతో భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అని అనుమానంతో హత్య చేసి నేలనూతిలో పడేసారంటూ మృతుడి తల్లిదండ్రులు బంధువులు పాత్రికేయులకు వివరించారు. ఈ సంఘటనకు సంబంధించి బహిరంగ ఆరోపణలు చేస్తున్నప్పటికీ పోలీసు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ బాధితులు ప్రశ్నించారు. ఇప్పటికైనా చీపురుపల్లి పోలీస్ అధికారులు స్పందించి ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మృతుడు రాము సెల్ ఫోన్ కాల్ రిజిస్టర్ తో పాటు యజమాని సన్యాసిరావు ఫోన్ కాల్ తాలూకా లిస్టును బాధిత కుటుంబాల వద్ద బహిర్గతం చేయాలని వారు కోరారు.చీ ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు తమ కుమారుడి మృతుపట్ల ఇష్టమైన పరిశీలన జరిపి దోశలను శిక్షించాలంటూ కుటుంబ సభ్యులు కోరారు. కుటుంబ సభ్యులతో పాటు పలువురు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో ప్రజా నిరసన తెలపాలి.. మాజీ ఎంపీ బెల్లాన..



చీపురుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణతో ప్రజల నిరసనను ప్రభుత్వానికి తెలియ చేయాలని విజయనగరం జిల్లా మాజీ ఎంపీ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. శనివారం చీపురుపల్లి మండలంలోని ఆకులపేట పిల్ల పేట గ్రామాలలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ యువజన విభాగం నాయకులు వంశీ, చీపురుపల్లి పట్టణ ఎంపీటీసీలు ప్రతినిధులు గిరిడి రాందాస్, ముల్లు పైడిరాజు, కోసిరెడ్డి రమణ, స్థానిక వార్డు మెంబర్లు మీసాల సాయి, బురద మహేష్, తల్లచిట్ల రాము , కర్నపు ఆదినారాయన, స్థానిక సీనియర్ నాయకులు ఇజ్జురోతు రమణ, అప్పల నాయుడు మాస్టరు, సతివాడ అప్పారావు, సతివాడ ఆదికృష్ణ, మీసాల గౌరీ, రాజేష్. పండు,, రమేష్, శాంతారావు తదితర కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కర్లాంలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర..



చీపురుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం కర్లాం పంచాయతీ ప్రధాన కేంద్రంలో శనివారం నాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఎంపీడీఓ సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వర్ణంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యమానికి స్కూల్ పిల్లలతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం,జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు,ఎంపీడీఓ సురేష్, ఏవో ప్రవీణ్, సర్పంచ్ బాణాన శ్రీనివాసరావు,ఎంపీటీసీ బాణాన రమణ, మాజీ సర్పంచ్ బాణాన రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కెల్ల రామారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## ఫోర్ట్ సిటీ పాఠశాలలో ఘనంగా దీపావళి సంబరాలు



విజయనగరం,అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

నగరంలోని పోర్ట్ సిటీ పాఠశాలలో దీపావళి పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు దీపావళి ప్రాముఖ్యతను, దీపావళి జరుపు కునే విధానాన్ని వివరించారు. కొంతమంది విద్యార్థులు దీపావళి ప్రత్యేకతను తెలయజేసే విధంగా నృత్యాలను, కోలాటం ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ) మాట్లాడుతూ దీపావళి హిందువుల అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటని అన్నారు.దీన్ని దీపాల పండుగ అనికూడా అంటారని, ఈ రోజున ప్రతి ఇంటిముందు నూనె దీపాలు వెలిగిస్తారని, దీపావళిని నరకాసురుని వధ చేసిన రోజుగా కొన్ని ప్రాంతాలవారు జరుపు కుంటారని, శ్రీరాముడు, లంకను జయించి అయోధ్యకు చేరిన రోజుగా మరికొందరు జరుపుకుంటారని వివరించారు. వాతావరణాన్ని మందుగుండు సామాన్లు ఉపయోగించి కాలుష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రొయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## పరిసరాల ప్రాంతాల్లో పరిశుభ్రత ప్రాంతాల్లో పాటించాలి: ప్రత్యేక అధికారి



పాచిపెంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కళాశాల మన ఇంటి కంటే గొప్పదని ప్రతిరోజు కళాశాల ఆవరణలో కొంత సమయం కేటాయించి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల దశాబ్దాలు కాలంగా నిర్మించిన భవనాలను పరిశీలించారు. అనంతరం, స్వచ్ఛత కార్య క్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆం ధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని, ఈరోజు పరిశుభ్రత గురిం చి మనం వేసిన ఈ ముందడుగు ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈరోజు నుండి మనందరం తోటి వారికి కూడా "వాహన కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట మరియు విరివిగా మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్ వినియోగం" వంటి పద్ధతులపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నించాలని అన్నారు. మన ఆం ధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుటకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈయన వెంట ఎంపీడీవో బి.వి.జె . పాత్రో ఈవోపీఆర్డి మల్లేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో స్వచ్ఛాంద్ర స్వర్ణాంధ్ర ను బహిష్కరిస్తున్నాం : ఫ్యాప్టో



రామభద్రపురంఐ అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చినపిలుపు మేరకు పాఠశాలలో 3వ శనివారం నిర్వహించే స్వచాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పాఠశాలల్లో భహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు జె సి రాజు తెలియచేసారు. శనివారం సాయంత్రం రామభద్రపురం ఉనత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలియచేసారు. అత్యవసరమైన 6 డిమాండ్లను పిఆర్‌సి, ఐఆర్‌డిఏలు, యాప్‌ల సమస్య తదితర డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించే వరకు దశలవారిపోరాటాలను చేస్తామన్నారు. మండల నాయకులు బొప్పే రవికుమార్, సుధాకర్ లు మాట్లాడుతూ స్వచాంద్ర..స్వర్ణాంధ్ర కార్యక్రమం కానీ ఫోటోలు ఆన్ లైన్ లో పంపించడం కానీ చేయమన్నారు.అందుకు సంబంధించిన గూగుల్ పత్రాలను కూడా పంపించమని ,అలాగే మరుగుదొడ్ల పరిశీలన పత్రాన్ని కూడా పంపించమని తెలిపారు ప్రధానోపాధ్యాయులు ఫ్యాప్టో పిలుపుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులు కర్రి శ్రీనివాసరావు, కృష్ణం నాయుడు లక్ష్మణరావు, వేణు ,వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ ఆలయంలో కుంకుమ పూజ



మక్కువ అక్టోబర్ 18 ప్రభాత వార్త:

మక్కువ మండలం శంబర గ్రామములో వున్న ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో నేడు సాయంత్రం 6-00 గంటల కు శ్రీ ధనలక్ష్మి (మహాలక్ష్మి) కుంకుమ పూజ ప్రముఖ ఋత్విక్కులచే శాస్త్రోక్తముగా జరిపించబడును. భక్తులు యావన్మంది విచ్చేసి ధనలక్ష్మి పూజా కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందవలసినదిగా ఆలయ కార్య నిర్వాహక అధికారి బీ శ్రీనివాస రావు తెలిపారు.

## నేర పరిశోధనలో డిఎన్ఏ కీలకం



నెల్లిమర్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త

సాధారణంగా ప్రకృతి విపత్తులు లేదా వివిధ సంక్లిష్ట నేరాలలో మానవ దేహాలను గుర్తించేందుకు డిఎన్ఏ ఆధారం చాలా కీలకమని హైదరాబాద్‌లోని బ్రిక్ -సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (సిడిఎఫ్ డి) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. మదుసూదనరెడ్డి అన్నారు. శనివారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఇన్నోవేషన్స్ ఇన్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచంలో ఎంత మంది ఉన్నా డిఎన్ఏ ప్రతి మనిషికి మనిషికి వేర్వేరుగా ఉంటుందన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ హైరాక్ దాస్, విభాగాధిపతి డాక్టర్ నాగ జోగయ్య, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతో ఆరోగ్యకర సమాజం : ఎంపీడీవో కళ్యాణి



గజపతినగరం, అక్టోబర్ 18 (ప్రభాతవార్త)

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకర సమాజం సాధ్యమవుతుందని ఎంపీడీవో బి.కళ్యాణి అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర బి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి మెంటాడ రోడ్డు వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. అలాగే పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. తద్వారా ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఎంఈఓబి2 సాయి చక్రధర్, ప్రధానోపాధ్యాయులు సి. హెచ్.రమేష్ కుమార్, వివిధ అధికారులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మజ్జి వెంకటేష్



పార్వతీపురం, అక్టోబర్18, ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని పట్టణ ప్రధాన కార్యదర్శి మజ్జి వెంకటేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర ఆదేశానుసారం మజ్జి వెంకటేష్ 4వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్మార్ట్ కార్డు వల్ల లబ్ధిదారులు ఎక్కడైనా తమ రేషన్ బియ్యాన్ని విడిపించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్డు వలన రేషన్ బియ్యం నల్లబదారులకు తరలి వెళ్లడాన్ని అరికట్టవచ్చని అన్నారు. సచివాలయ వీఆర్వో, రేషన్ డీలర్ , తెలుగుదేశం పార్టీ బూత్ మరియు వార్డు నాయకులు పాల్గొన్నారు.

## వరి పంటలో దోమపోటు నివారణకు డ్రోను ఎంతో దోహదపడుతుంది.



పాచిపెంట, అక్టోబర్18, ప్రభాతవార్త:

ప్రస్తుతం వరి పంటలో దోమపోటు ఆశించిందని పిల్ల పురుగుల దశలోనే దోమపోటును సమర్థవంతంగా నివారించుకోవాలని లేనియెడల పంట నష్టం చాలా ఎక్కువగా ఉంటుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. డ్రోన్ సహాయంతో దోమపోటు మరియు అగ్గి తెగులు వంటి తెగుళ్లను సమర్థవంతం గా నివారించవచ్చని వీటి వ్యాప్తి చాలా జోరుగా ఉంటుందని వ్యాపించిన తొలి దశలోనే నివారణ చర్యలు చేపట్టాలని మామూలు చేతి పంపులతో మందుల పిచికారి చేయడం ద్వారా ఎక్కువ సమయం తీసుకోవడం వలన ఈ తెగుళ్ళ ఉధృతి పెరిగే అవకాశం ఉంది కాబట్టి డ్రోన్ల సహాయంతో తెగులు ఆశించిన వెంటనే పిచికారి చేయడం ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ఏఈఓ నాగమణి వీ ఎ ఏ లావణ్య పాల్గొన్నారు.

## ఆకస్మికంగా అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేసిన ఎంపిడివో -రత్నం



రామభద్రపురం, అక్టోబర్18, ప్రభాతవార్త:

ఎంపిడివో ఆకస్మికంగా శనివారం ఆరికతోట అంగన్వాడి కేంద్రాలు తనిఖీ చేయడం జరిగినది. ఈ విజిట్ లో ఐసీడీఎస్ పి ఓ, ఎమ్ ఇ ఓ తిరుమల ప్రసాద్ రావు పాల్గొన్నారు. పిల్లలకి ఏ విధంగా వర్క్ షీట్ని ఫిల్ చేస్తున్నారు, ఫుడ్ మెనూ, బాలింతలు మరియు గర్భిణీల స్త్రీల యొక్క రేషన్ చెక్ చేయడం జరిగినది. పిల్లలకి వర్క్ షీట్ ఏ విధంగా నింపాలి, ఏ విధంగా వాళ్ళ జ్ఞాపకశక్తి పెంచాలని సలహాలు సూచనలు ఇచ్చారు.

## సమస్యలు పరిష్కారం కాని గ్రీవిన్స్ ఎందుకు : ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట,అక్టోబర్18,ప్రభాతవార్త..

సమస్యలు పరిష్కారం కానీ గ్రీవిన్స్ ఎందుకు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.శనివారం మండలంలోని ముషిడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన జనరల్ రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమావేశం ఏర్పాటు చేసుకోవడం మంచిదని అయితే గ్రామ ప్రజలు ఇచ్చిన పిర్యాదులు స్వీకరించి అధికారులు వాటి పరిష్కార మార్గం చూపాలని తెలిపారు.మాభూములను తీసుకుని జిందాల్ సంస్థ మమ్మల్ని మోసం చేసిందని రైతులకు మేలు చేసేలా చూడాలని పలువురు నిర్వాసితులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, ఏపీ టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి,ఏఓ రవీంద్ర, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా 'స్వచ్ఛమైన గాలి - ఆరోగ్యమైన జీవనం'



నెల్లిమర్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ప్రతినెల మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో కమిషనర్ టి. జయరాం ఆధ్వర్యంలో "స్వచ్ఛమైన గాలి - ఆరోగ్యమైన జీవనం" కార్యక్రమం జరిగింది. మొయిద జంక్షన్ మెయిన్ రోడ్డు ఏరియాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. తర్వాత థామస్ పేట ఫుట్ బాల్ గ్రౌండ్ లో శ్రమదానం చేశారు.అనంతరం మానవహారం నిర్వహించి స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజినీ, నగర పంచాయతీ కమిషనరు శటి.జయరాం, టిడిపి సీనియర్ నాయకుడు లెంక అప్పలనాయుడు, ప్రసాద్, మజ్జి ఆదినారాయణ, ముడిమంచి లక్ష్మణ రావు, బంగారు శంకర రావు, జనసేన నాయకుడు జనా ప్రసాద్, మెప్మా సిఎంఎం గేదల రాము, మెప్మా సిబ్బంది, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజ్యలక్ష్మి,సచివాలయ సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే విజయ్ చంద్ర




పార్వతీపురం, అక్టోబర్18, ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ప్రజా వేదిక కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో పట్టణం ప్రజలు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ప్రజల అండతో నియోజకవర్గ అభివృద్ధి కూడా తన వంతు కృషి చేస్తున్నానని అన్నారు. పార్వతీపురానికి రాష్ట్రంలో ఒక గుర్తింపు తేవాలని తన ధ్యేయమని ఆ విధంగా తాను ముందడుగు వేస్తున్నానని అన్నారు.

## తారాజువ్వలు పరస్పరం విసురుకుంటే చర్యలు తప్పవు: ఎస్ఐ గణేష్ హెచ్చరిక



నెల్లిమర్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త

దీపావళి వేడుకలలో భాగంగా తారా జువ్వల పోటీల ముసుగులో సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నెల్లిమర్ల ఎస్సై గణేష్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దీపావళి సందర్భంగా మండలంలో గల జరజాపుపేట, రామతీర్థం జంక్షన్, మోయిద జంక్షన్నె, నెల్లిమర్ల టౌన్ లో కొన్ని ప్రాంతాల్లో ఆకతాయిలు తారా జువ్వల పోటీల పేరుతో వాటిని ఒకరిపై ఒకరు విసురుకొని అలాగే ఆ వీధుల్లో గల సామాన్య ప్రజలకు కూడా తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారి పైన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అలాగే ఏదైనా ప్రమాదం జరిగితే జైలుకు కూడా పోయే పరిస్థితి ఏర్పడవచ్చు అని ఆయన తెలిపారు. ప్రజల భద్రత పోలీసులకు ముఖ్యమని, అవసరం అయితే ప్రజల భద్రత కోసం ఇలాంటి ఆకతాయి చర్యలు చేసి సామాన్యులని ఇబ్బందులకు గురి చేసే వారిపై లాఠీ కూడా వాడవలసి ఉంటుందని ఎస్ ఐ గణేష్ స్పష్టం చేశారు.

## ఘనంగా ముందస్తు దీపావళి..




శృంగవరపుకోట,అక్టోబర్18,ప్రభాతవార్త

ఎస్.కోట కౌముది గ్లోబల్ స్కూల్లో ముందస్తుగా శనివారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ శాంతి మోహంతి ఆధ్వర్యంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ముఖ్య అతిధిగా ఎంఈఓ లక్ష్మీ పాల్గొన్నారు. పర్యావరణానికి చేటు లేకుండా దీపావళి వేడుకలు ప్రతీ ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెజిస్ట్రేట్



గజపతినగరం, అక్టోబర్ 18 (ప్రభాత వార్త)


గజపతినగరం పట్టణంలో గల బిసి బాలుర, బాలికల వసతి గృహాలను, అలాగే బాలల సదన%శీ% వసతి గ్రహాన్ని కూడా స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ .విజయ్ రాజ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో రికార్డులను , రిజిస్టర్లను పరిశీలించారు అలాగే విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకుని, మెనూ అమలు చేస్తున్నది? లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లను కూడా తనిఖీ చేశారు. వసతి గృహాల వార్డెన్లకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

## పర్యావరణ హితంగా దీపావళి -మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.చెడు పై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకొనే దీపావళి వెలుగు, సంతోషం, ఐక్యత, ఆనందం నింపే పండుగ అని, ప్రతీ ఇంటిలో వెలుగు, ఆనందం, సుఖ శాంతులు నిండాలని ఆశిస్తూ పటాకులు భద్రతగా, పర్యావరణ హితంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎం.రావివలసలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



మెరకముడిదాం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మెరకముడిదాం మండలం ఎం.రావివలస గ్రామంలో ఎంపిడిఓ జి.బాస్కర రావు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. 'స్వచ్ఛమైన గాలి' నేపథ్యం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రజలు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి, తమ వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కృషిచేయాలని పరిశుభ్రత గురించి ప్రతి ఒక్కరు వేసిన ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని తెలిపారు. మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, మహాత్మాగాంధీ ఉపాధిహామి పథక జెఈ నరేంద్ర కుమార్, సిహెచ్.ఓ. ఆర్. రామారావు, హౌసింగ్ ఏఈ మురళీ, సచివాలయ, ఆరోగ్య, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## వార్త ప్రభావం

## సాంకేతిక ఇబ్బందులను అధిగమిస్తాం...

విజయనగరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

ఎక్కడి గొంగళిఅక్కడే అనే శీర్షిక పేరిట 'వార్త'లో ప్రచురితమైన వార్తకి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందించారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న ఆయన స్థానిక విషయాలు ప్రస్తావిస్తూ పార్టీ కార్యాలయ నిర్మాణ విషయంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. త్వరలోనే వాటిని ఆధిగమిస్తామని చెప్పుకొచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షుడి విషయం లో కూడా అధిష్టానం త్వరలోనే విధాన పరమైన నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీనివాస్ చెప్పారు.

## పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్



కొత్తవలస, అక్టోబర్ 18, ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక విజయనగరం జిల్లా ఆధ్వర్యం లో పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను కొత్తవలస మండలం లోని 6 ప్రభుత్వ హైస్కూల్,4 ప్రైవేట్ స్కూల్స్ 8,9,10 క్లాస్ విద్యార్థులు నిర్వహించిరు. సైన్స్ పట్ల అవగాహన, శాస్త్రీయ దృక్పథం, మూఢ నమ్మకాలను, పర్యావరణం పరిరక్షణ, వాతావారణం కాలుష్యం, క్రియేటివిటీ వంటి విషయాలపై విద్యార్థులకి అవేర్నెస్ పెంచడంలో ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు ఎల్.సత్యారావు తెలిపారు. ఓ.పి. జిందాల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.వి.ఎస్ ఎస్. విశ్వనాథం, డా "బి.ఆర్ అంబేద్కర్ బాలికలు గురుకులం, ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎస్. లక్ష్మీ, వి.ఎం.పేట హైస్కూల్ హెచ్.ఏం.గోవిందరాజులు, జెడ్ పి.హైస్కూల్ హెచ్.ఎం.ఈశ్వరరావు, అమరావతి స్కూల్ ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయకుమారి, సూర్యోదయ డిఫెన్స్ కాసేపటికే స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, దేందేరు హై స్కూల్ హెచ్.ఎం. పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కురుపాం, అక్టోబర్18ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం కుమార్ స్వామి విద్యార్థులకు తెలియజేశారు. శనివారం కళాశాలలో జరిగిన ప్రార్థన సమయంలో విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించాలని, విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఎన్ఎస్ఎస్ పిఓ ఏ రామ్మోహన్ రావు, ఎం రమేష్ కుమార్ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గున్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు1200 మంది విద్యార్థులు హాజరు



గరివిడి అక్టోబర్,18 ప్రభాత వార్త

మండలం లోని 10 ఉన్నత పాఠశాల కు చెందిన 1200 మంది విద్యార్థులు శనివారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో పాల్గొన్నారు. ఆయా పాఠశాల ల్లో విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షలు రాసి తమ ప్రతిభను చాటుకున్నారు. జన విజ్ఞాన వేదిక ,యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన పేపర్లను గరివిడి ఉన్నతపాఠశాల వద్ద హెచ్ ఎం.నిర్మల,ఉపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్, బంగారాజు అలాగే కొండపాలెం ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు డి.రాము ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులకు కొలతలు



దత్తరాజేరు అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని పెదకాద మరియు మజ్జిపేట గ్రామాలుకు వెళ్ళే రహదారి కొరకు బ్రిడ్జి నిర్మాణ పనులుకు ప్రాజెక్ట్ అధికారులు శనివారం అంచనా కొలతలు కొలిచారు సుమారు 210 మీటర్లు పొడవు 105 మీటర్లు వెడల్పు బ్రిడ్జి నిర్మాణానికి కొలతలు వేశారు ముందుగా ఎస్టిమేట్లు వేసి వర్క్ శాంక్షన్ అయిన తర్వాత పనులు చేపట్టడం జరుగుతుందని జే. ఈ అప్పారావు తెలిపారు మంత్రి ఆదేశాల మేరకు బ్రిడ్జి నిర్మాణ పనులును కొలతలు అంచనా వేయడానికి గ్రామానికి గ్రామానికివచ్చామన్నారు ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శీను గ్రామ పెద్దలు ఈశ్వరరావు. ఎంపిటిసి సత్యం పాల్గొన్నారు.

## తహాశీల్దార్ ఆఫీస్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర



కొత్తవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు కొత్తవలస తహాశీల్దార్ కార్యాలయం లో నివారం స్వాచ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం తహాశీల్దార్ పి.అప్పల రాజు అద్వర్యోమోలో జరిగింది..ఈ సందర్భముగా కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించితిరి..ఈ సందర్బంగా తహాశీల్దార్ మాట్లుడుతు..పర్యవరణనుకు అందరు కలిసి పని చేయవలసి ఉందని కోరరు..ఈ కార్యక్రమములో ఉప తహాశీల్దార్,మరియు శిబ్బంధి పాల్గోనిరి...

## ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త.


ప్రధానమంత్రి సూర్యధర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామారావు మాట్లాడారు. సూర్య ఘర్ పథకానికి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీ ఇస్తున్నదని సూర్య కాంతి ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అన్నారు. ఈ పథకం వల్ల ప్రాజెక్టు ఖర్చు తగ్గడంతో పాటు, విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందని ఆయన అన్నారు. తక్షణమే ఈ పథకానికి ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మన ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో మనం వినియోగించగా మిగిలిన విద్యుత్తును తిరిగి మన వద్ద ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తద్వారా మనకు ప్రతి నెల ఆదాయం లభిస్తుందని రామారావు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.ఈ పిచ్చయ్య, టిడిపి నాయకుడు లెంక అప్పలనాయుడు, వానపల్లి వీరభద్రరావు, జనసేన నాయకులు ఎం ఎం నాయుడు, అవనాపు మురళీకృష్ణ, కాళ్ల మహేష్, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## నేర పరిశోధనలో డిఎన్ఏ కీలకం

నెల్లిమర్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త

సాధారణంగా ప్రకృతి విపత్తులు లేదా వివిధ సంక్లిష్ట నేరాలలో మానవ దేహాలను గుర్తించేందుకు డిఎన్ఏ ఆధారం చాలా కీలకమని హైదరాబాద్‌లోని బ్రిక్ -సెంటర్ ఫర్ డిఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (సిడిఎఫ్ డి) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. మదుసూదనరెడ్డి అన్నారు. శనివారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఇన్నోవేషన్స్ ఇన్ డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచంలో ఎంత మంది ఉన్నా డిఎన్ఏ ప్రతి మనిషికి మనిషికి వేర్వేరుగా ఉంటుందన్నారు. వీటిలె ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలపై వివరించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి ఆయనకు శాలువతో సత్కరించారు. ఫోరెన్సిక్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ హైరాక్ దాస్, విభాగాధిపతి డాక్టర్ నాగ జోగయ్య, పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే నా ధ్యేయం : ఎంఎల్ఏ లోకం నాగ మాధవి



నెల్లిమర్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే తన ద్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎంఎల్ఏ లోకం నాగ మాధవి అన్నారు. 'మన ప్రజలతో మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు, మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. వీధుల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. తల్లి కి వందనం, వృద్ధాప్య పింఛన్లు, అన్నదాత సుఖీభవ వంటి పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను స్థానికులు ఆమెకు వివరించారు. అదనంగా గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి వంటి అంశాలపై కూడా ప్రజలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల అభ్యర్థులకు స్పందించిన ఎమ్మెల్యే నాగమాధవి పలు సమస్యలు పరిష్కారానికి అధికారులతో మాట్లాడి వాస్తవ పరిస్థితుల ను తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కారానికి తగు ఆదేశాలు జారీ చేశారు. టిడిపి నాయకులు బి. ఆది నారాయణ, సారిపల్లి బాబురావు, వెంకటరావు, గోపాలమూర్తి, జనసేన పార్టీ నాయకులు మజ్జి రామారావు (రాంబాబు), కరుమజ్జి గోవిందరావు, అంబల్ల అప్పలనాయుడు, జనసేన కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కోటబొమ్మాళిలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



కోటబొమ్మాళి మండలంలో ధనత్రయోదశిని పురస్కరించుకొని శనివారం నాయీబ్రహ్మణలు ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల నాయీబ్రహ్మణ కమ్యూనిటీ భవనంలో నాయీబ్రహ్మణ జిల్లా ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు అద్వర్యంలో ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాయీబ్రహ్మణుల కులదైవమైన భగవన్ ధన్వంతరి జన్మదిన వేడుకలు గత పది సంవత్సరాలుగా వేడుకలు నిర్వహిస్తున్నామని, పురాణాల ప్రకారం దేవతలు, రాక్షసులు క్షీరసాగర మధనం చేస్తున్నప్పుడు ధనత్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారంలో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడని పురాణాలు చెబుతున్నాయని అందుకే అదే రోజున ధన్వంతరి పుట్టినరోజుగా భావిస్తారన్నారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి జరుపుకొని, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఈశాన్య దిశలో ధన్వంతరి విగ్రహం ఉంచి ప్రార్థిస్తే దీర్ఘాయువు లభిస్తుందని చాలా మంది నమ్ముతారన్నారు. ఆరోగ్యానికి ఆదిదేవత అయిన ధన్వంతరిని సకాల రోగాల విముక్తికై ఈ ధన్వంతరి పూజా ధ్యానం చేస్తుంటారని నాగరాజు పేర్కొన్నారు. వారణాశి సంస్కృతి మ్యూజియంలో, తమిళనాడు శ్రీరంగం రంగనాథస్వామి ఆలయంలో, కేరళలో రెండు దగ్గరల, తస్సూర్‌లో, కాళికట్‌లో, ఏపీలో తూర్పు గోదావరి జిల్లాలో చింతలూరులో ధన్వంతరి ఆలయాలు ఉన్నాయని ఇక్కడ నిత్యపూజలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నౌగాపు సుశీల, చిగురువలస శోభారాణి, లక్ష్మి, కనకరాజు, వీరాస్వామి, ఆర్మీ శ్రీనివాస్, జనసేన నాయకులు ప్రసాద్, సందీప్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు అవగాహన సదస్సు

*కవిటి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



కపాసుకుద్ధి గ్రామంలో కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ఆధ్వర్యంలో మత్స్యకారులకు తీర ప్రాంత పరిరక్షణ మరియు మత్స్యకార భద్రతపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. సీఐ మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఐ రమేష్, ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ కోదండరావు, హెచ్‌సి ఉమా, సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది మత్స్యకార డిపార్ట్‌మెంట్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రణస్థలంను స్వచ్ఛత పంచాయతీగా నిలుపుతాం..

రణస్థలం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



రణస్థలంను స్వచ్ఛత పంచాయతీగా నిలుపుతామని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీనాయుడు పేర్కొన్నారు. రణస్థలం గ్రామంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడం చాలా అవసరమని భావితరల వారికి మనం అందించే అపురూపమైన కనుక కావాలని అన్నారు. మరియు డ్రైనేజీ నుంచి చెత్త సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ, సెక్రటరీ జీవన్ కుమార్, సచివాలయం సిబ్బంది గొర్లె హరి, కేలం వెంకట రమణ, కెల్ల లక్ష్మినాయుడు. గుళివిందల శంకర్, సురేష్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, పారిశుద్ధ్య కార్మికులు, పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధిని మర్చిపోయాం :కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



నరసన్నపేట నియోజకవర్గంలో శనివారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సుడిగాలి పర్యటన చేశారు. సారవకోట, జలుమూరు, నరసన్నపేట మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి పాల్గొన్నారు. సారవకోట మండలంలోని సవరమాలువ దగ్గర ఏభై లక్షలతో సీసీ రోడ్డు, సవర కురిడింగి వద్ద 65లక్షలతో బీటీ రోడ్డు, కిడిమి కూడలి వద్ద పద్మాపురంకు వెళ్లేందుకు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు, వడ్డివలస వద్ద ఏభై లక్షలతో సీసీ రోడ్డు, కుమ్మరి గుంట గ్రామంలో నలభై లక్షల రూపాయలతో సచివాలయం, జలుమూరు మండలం అల్లాడ వద్ద 3కోట్ల ఇరవై లక్షలతో బీటీ రోడ్డు, నరసన్నపేట మండలం పారసెల్లి వద్ద 35లక్షలతో సీసీ రోడ్డులను, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. చిల్డ్రన్ పార్క్‌కి శంకుస్థాపన చేశారు. సారవకోట మండలం నౌతల కూడలిలో చిన్నారులు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అనుకోని అతిథిగా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.సారవకోట మండలం కుమ్మరిగుంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్న రామ్మోహన్ నాయుడు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి కుంటుపడిందని గతంలో నిర్మాణ దశలో ఆగిపోయిన వాటన్నిటిని పూర్తి స్థాయి నిధులు కేటాయించి చేసి నిర్మాణ దశను పూర్తి చేసి కూటమి సర్కారు ఘనంగా ప్రారంభిస్తోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ నరసన్నపేట నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన కేంద్ర మంత్రి కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ దేవతల ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు.

## బోధనా పరికరాలు పంపిణీ



కంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

జెడ్పీహెచ్ఎస్ డీజీపురం క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలకు టీఎంఎఫ్ పాఠశాలలకు అవసరమైన బోధనా విభాగం మెటీరియల్‌ను మండల విద్యాశాఖ అధికారి ఎస్.శివరాం ప్రసాద్, క్లస్టర్ చైర్మన్లు శనివారం పంపిణీ చేశారు.

## మెళియాపుట్టిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

మెళియాపుట్టి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెళియాపుట్టి మండలం మెళియాపుట్టి పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం ప్లాస్టిక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో పండా, ఏపీఓ రవి ఎంఈఓ దేవేంద్ర, మండల తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు బసవ పరమేశ్వర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ భాస్కర్, ఏవో దానకర్నుడు, టీచర్స్, అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

సీతంపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఐటిడిఏ ఇన్‌చార్జ్ ఏపీవో వెంకట గణేష్ స్పష్టం చేశారు. స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో శనివారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా ప్రతి గ్రామం పరిశుభ్రతతో ఉండుకోవాలి. మొక్కలు నాటాలి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీహరి, అప్పారావు, జాకబ్ దయానంద్, సునీల్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సెమినార్‌కు కత్తుల కవిటి విద్యార్థి

వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



మండలంలోని కత్తుల కవిటి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న జి.చైతన్యకు క్వాంటం యుగం ప్రారంభం అవకాశాల పరిమితులు అనే అంశంపై శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థికి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా చైతన్యకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైల సుధారాణి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెమినార్లు నిర్వహించడం వల్ల ఎంతో ప్రయోజనకరంగా ఉండడమే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీస్తుందని ఆమె అన్నారు. సంప్రదాయ ఫిజిక్స్ నుండి క్వాంటం ఫిజిక్స్ కు మారుతున్న తరుణంలో అంతే వేగంతో అభివృద్ధి జరిగి వాటి ఫలాలు అందరికీ అందే అవకాశం ఉంటుందని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలోనే తమ పాఠశాల పేరును మారుమోగించే విధంగా కృషి చేసిన గైడ్ టీచర్ జేమ్స్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులందరికీ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని మండల విద్యాశాఖ అధికారులు గౌరు నాయుడు, ఆనందరావులతో పాటు పలువురు విద్యావేత్తలు అభినందనలతో ముంచెత్తారు.

## చెకుముకి సైన్స్ పరీక్షలు విద్యార్థుల మెదడుకు పదును

సంతబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



చెకుముకి సైన్స్ పరీక్షలతో విద్యార్థులు మెదడుకు మరింత పదును చేకూరుతుందని సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలగ వెంకటరావు అన్నారు. ప్రజలు కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదంతో శనివారం పాఠశాలలో గల విద్యార్థులకు చెకుముకి సైన్స్‌పై ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సైన్స్ చెకుముకి సంబరాలు 2025 నిర్వహిస్తున్నట్లు చెకుముకి పరీక్షల ఇన్‌చార్జ్ జోగారావు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరాధారణమైన ఆరోపణలు తగదు : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, అక్టోబర్ 18, ప్రభాతవార్త



కొన్ని పత్రికలలో ప్రచురించబడిన ఇటీవల వార్త కథనంలో ఒక నిర్దిష్ట సంఘటనకు సంబంధించి నా పేరును ప్రస్తావించారని ఈ విషయం నా దృష్టికి వచ్చిందని ఇలాంటి నిరాధారణమైన వార్తను ప్రచురించడం తగదని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌టివి ఛానల్ జిల్లా విలేఖరి బివిఎస్ నాయుడు (ఆర్‌టివి నాయుడు) బాధితులను పురిగొలిపి, రెచ్చగొట్టి నాపై వ్యక్తిగత కక్షతో, దురుద్దేశంతో తన స్వలాభం కోసం నాపై తప్పుడు ఆరోపణలు చేయించారని, నాపై తప్పుగా మాట్లాడించడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. నా నియోజకవర్గ ప్రజలు మరియు జిల్లా ప్రజలు, వారి సంక్షేమం మరియు అభివృద్ధికి మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకు వెళ్లడం ఇదే నా ప్రథమ కర్తవ్యం అని అన్నారు.ఈ సంఘటన నిజంగా జరిగి ఉంటే బాధితురాలు మరియు ఆమె కుటుంబం పట్ల నా సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. మరియు బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నాను. బాధితురాలు ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేయాలని, సంబంధిత వ్యక్తులపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరుచున్నానని తెలిపారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తూ బాధితురాలకు చట్టపరంగా, న్యాయపరంగా సహకరించడానికి ఎల్లప్పుడూ నేను బాధితులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆమదాలవలస నియోజకవర్గం లో ఎవరైనా భూకబ్జాదారులు, రౌడీ గ్యాంగులు చేస్తే అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతానని, అలాగే ఎటువంటి ఆధారాలు లేని నిరాధారణమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## అనుమతి లేని బాణసంచా విక్రయాలపై చట్టరీత్యా చర్యలు

సరుబుజ్జిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



అనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలు జరిపిన, బాణసంచాను తయారుచేసిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై బి.హైమావతి చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని అన్నారు. బానసంచారాన్ని వినియోగించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరికైనా ఇబ్బందికరంగా బాణ సంచాను పేల్చితే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. బాణ సంచాను ముడి సరుకులు పెట్రోలియం, డీజిల్ వద్ద వినియోగించరాదని, ఎండు గడ్డివాముల దగ్గర, అలాగే వాహనంల కింద వినియోగించరాదని తెలిపారు. ముందు జాగ్రత్తగా అగ్ని నిరోధక సామాగ్రిని దగ్గరలో ఉంచుకోమన్నారు. అలాగే ప్రజలందరూ దీపావళిని అతి జాగ్రత్తగా జరుపుకోవాలన్నారు.

## అల్లినలో 82 ఆవులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు



బూర్జ, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం అల్లెన గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పశుగణాభివృద్ధి సంస్థ పశు వైద్యులు డా.శరత్ చంద్ర మాట్లాడుతూ గర్భకోశవ్యాధుల పట్ల ఖచ్చితమైన అవగాహన పశుపోషకులందరికీ ఉండాలని సూచించారు. సంతానోత్పత్తికి ఉపయోగపడని పాడి పశువులను పశు వైద్యుల సూచనలు, సలహాలతో వైద్యం చేయించుకుని సంతానానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పాడి పశువుల కొనుగోలు రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల, పశువుల కొనుగోలు చేయడం కష్టమని, అందువలన తమ దగ్గర ఉన్న పశువులనే సంతానానికి పనికి వచ్చే పశువులుగా మార్చుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడదూడల ఉత్పత్తి పథకాన్ని పాడి రైతులందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథకం ప్రకారం ఎద ఇంజక్షన్ ఖరీదు 300 రూపాయలు అయినప్పటికీ సబ్సిడీపై 150 రూపాయలకే అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకంలో 90 ఆడదూడలు పుట్టే అవకాశం ఉందని, అందువలన ప్రతి పాడి రైతు ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. బూర్జ పశు వైద్యులు డా.అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పశుగ్రాస పెంపకం, పశు దాణా పథకం, మినీ గోకులం పథకాలను పశు పోషకలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 82 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికితలు అందించారు. 17 వేలు విలువచేసే మందులను పశుపోషకులందరికి పంపిణీ చేశారు. సర్పంచ్ జడ్డు మహేశ్వరారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వావిలపల్లి సీతారాం బాబు (రాంజీ), కొల్లివలస, గుత్తవల్లి వైద్యులు హేమ, సతీష్‌లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణభారతిలో ముందస్తు దీపావళి వేడుకలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ప్రాంగణంలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి బాణాసంచా కాల్చి దీపావళి సంబరాలు జరిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చాట్ల మహేశ్వరిరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ లీలాలక్ష్మి, కోఆర్డినేటర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



కవిటి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్ మరియు ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ బాబు తన క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టుగలో కవిటి మండల తహసిల్దార్ మరియు విఆర్వోలతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చిన గ్రీవ్స్‌ను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, వీఆర్వోలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి : సిఐ

రాజాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



దీపావళి పండుగ సందర్భంగా మందు గుండు సామాగ్రి ప్రభుత్వ అనుమతి లేకుండా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో, అలాగే వీధుల్లో గాని ఇండ్లలో, తోపుడు బండ్లపై సామాగ్రి అమ్మడం నిషేధమని చెప్పారు. అలాగే ప్రభుత్వం లోబడి ఉన్న గోడౌన్‌లో తప్ప మరి ఎక్కడ సొంత స్థలంలో గాని, బహిరంగ ప్రదేశాల్లో గాని మందు గుండు సామాగ్రి నిల్వలు ఉంచరాదు. ప్రతి ఒక్కరూ కూడా ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా దీపావళి పండగను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ తెలిపారు. శనివారం కొత్తపేటలోని సాయికోమలి ఆసుపత్రిలో శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో గుండెకు సంబందించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరానికి 102 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరీక్షలు జరిపి మందుల పంపిణీ చేసేందుకు గాను ఎస్ఐ అభినందించారు. ఈ శిభిరంలో గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ కెల్లి సతీస్, డాక్టర్ ప్రభు, నిర్వాహకులు పట్నాన షణ్ముఖరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఐటీఐ ఏర్పాటు చేయండి..

ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఐటీఐ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. అధిక శాతం యువత ఉపాధి కోసం విదేశాలకు వలస వెళ్తున్నారని సాంకేతికంగా శిక్షణ ఇస్తే స్థానికంగా ఉపాధి లభిస్తుందని ఐటీఐ ఏర్పాటు చేసి నియోజకవర్గ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డిన కేశవరావు, కొనతాల మోహనరావు, బర్రు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మందుగుండ సామాగ్రి దుకాణాలపై కేసులు నమోదు

కంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కంచిలి మండలంలో ఏర్పాటు చేసిన మందు గుండ సామాగ్రి దుకాణాలపై దాడులు చేసి అధికంగా నిల్వ ఉంచిన మందు గుండు సరుకుపై కేసులు నమోదు చేసినట్లు కంచిలి ఎస్సై పి.పారినాయుడు తెలిపారు. శుక్రవారం రాత్రి మండలంలో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌కు దగ్గరలో జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన టి.వైకుంతరావు షాపు నుంచి 2,69,470రూపాయలు, వైష్ణవి దాబా హోటల్ పక్కన సుంకర మణికంత మందుగుండ సామాగ్రి దుకాణం నుండి 1,71000, జాడపూడి గ్రామం వద్ద ధూపాన సునీల్షాపు నుండి 1,16,497, అలాగే దగ్గర్లో ధూపాన శ్రీనివాసరెడ్డి షాపు నుండి ఒక లక్ష 15,300 రూపాయల దొంగ నిల్వ ఉంచిన సరుకును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు, నిల్వలు చేస్తే కఠిన చర్యలు



శ్రీకాకుళం, అక్టోబరు 18 ప్రభాతవార్త:

పోలీస్ శాఖతో పాటు, సంబంధిత శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు పొందిన తరువాత మాత్రమే బాణాసంచాలను అమ్మకాలు చేయాలని, బాణాసంచా షాపులను మైదానం లేదా ప్రజల నివాస ప్రదేశంనకు దూరంగా ఉన్న బహిరంగ ప్రదేశంలో మాత్రమే ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహే శ్వరరెడ్డి అన్నారు.బాణాసంచాను అక్రమముగా తయారు చేయడం, నిలువ ఉంచడం, అమ్మడం, కొనడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరము. అట్టి చర్యలుకు పాల్పడినవారిపై చట్టప్రకారము చర్యలు తీసుకొంటామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోను బాణాసంచాను ఇంటి వద్ద తయారు చేయకూడదని, అలా చేసినట్టయినా వాటిని సరిగా ఉపయోగించడం తెలియనందున పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. గుర్తింపు పొందిన, నాణ్యమైన బాణాసంచాను అమ్ముతున్న షాప్ వద్దనే కొనడం శ్రేయస్కరం.జిల్లా ఎస్పీ సందేశానుసారం దీపావళి పండుగను ఆనందంగా, జాగ్రత్తగా జరుపుకోండి. మీ భద్రత, ఇతరుల భద్రత కాపాడటం మనందరి బాధ్యత అని జిల్లా ప్రజలు అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వచ్ఛాంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమం

కవిటి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయంలో మరియు రైతు సేవ కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందరూ విధిగా పరిశుధ్యం పాటించాలని, వాతావరణ కాలుష్యం తగ్గించటానికి మన వంతు కృషి చెయ్యాలని, సోలార్‌ని వాడుకను కోసం ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, మండల పరిషత్ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించిన హెచ్ఎం, ఎంఈఓలు



కంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

కంచిలి మండలం చోట్రాయిపురం స్కూల్‌ను సందర్శనలో భాగంగా విచ్చేసిన ఎంఈఓ సప్పతి శివరామ ప్రసాద్‌కు పాములు పట్టుకొనుటకు వెళుతున్న రాఘవ అనే బడి ఈడు విద్యార్థిని గుర్తుంచిన ప్రధానోపాధ్యాయులు మద్దు తిరుపతిరావు ఎంఈఓ దృష్టిలో పెట్టగా, వెంటనే వారి తల్లిదండ్రులు గురించి వాకబు చేసి, అక్కడ సమీపంలో కొండ పైన నివసిస్తూ పాములు పట్టుకొని జీవనోపాధి సాగిస్తున్న సెరుకూరి రమేష్, లక్ష్మి కుటుంబం వద్దకు వెళ్ళి, ఇంటి వద్ద ఖాళీగా ఉన్న వారి పిల్లలు రాఘవ, దీప్తిలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించమని చెప్పి, ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు గురించి మండల విద్యాశాఖాధికారి సప్పతి శివరామప్రసాద్ వివరించగా వారి ఇద్దరు పిల్లలను మా స్కూలులో మరియు అంగన్వాడి సెంటర్లో చేర్పించడానికి అంగీకరించారు. వెంటనే ఆ విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ చల్ల లింగమూర్తి మాస్టర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యారాడి దీనబంధు,బడ్డీ బాలరాజు, చల్ల లింగమూర్తి మాస్టర్ పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టండి

వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టి వారికి ప్రత్యేకంగా తరగతులను నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి డి.గౌరునాయుడు సూచించారు. శనివారం మండలంలోని కంబరవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రైమరీ, సెకండరీ క్లస్టర్ సమావేశాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడారు, లాంగ్ ఆబ్సెంటీస్‌ను గుర్తించి విద్యార్థులు రోజు పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి, ఎఫ్ఎ 2 పేపర్స్ వాల్యూషన్ పూర్తి చేసి మార్కులు నమోదు చేయాలని అన్నారు. అలాగే పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ టి ఏ ఆర్ ఎల్ టి ఎల్ ఎం ను ఉపయోగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో చైర్మన్ బి.రామారావు,అబ్జర్వర్ ఎం.ఈశ్వరరావు, సెక్రెటరీ ఎం.పైడిరాజు, ఎస్.సింహాచలం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మలగాం పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్యం

సంతబొమ్మాళి, అక్టోబర్ 18,ప్రభాతవార్త

మండలంలోని తీర ప్రాంతానికి అనుకుని ఉన్న మలగాం పంచాయతీ పరిధిలోని మలగాం, చెరువు గట్టుపేట గ్రామలలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి బలివాడ సాయి రంజిత్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో వీధులలో మురుగు కాలువలు శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగించారు. వీధులను శుభ్రపరిచి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా చెత్తను వీధులలో పార వేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## ఆధునిక యజమాన్య పద్ధతులతో ఆధిక లాభాలు

బూర్జ, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



ఆధునిక యజమాన్య పద్ధతులతో ఆధిక లాభాలు పొందవచ్చునని ఏపీ మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఆన్నెపు రామకృష్ణ నాయుడు అన్నారు. శనివారం బూర్జ మండలం గోపి దేవిపేట గ్రామంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యానవన శాఖ సహకారంతో ఆర్ట్స్ సంస్థ, నాబార్డ్ వనసహజ ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జీడి, మామిడి పంటల యాజమాన్య పద్ధతులను పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. అదివాసి రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జీడి, మామిడి పంటలు ఆదాయాన్ని రెట్టింపు చేసే పంటలు కావడంతో రైతులు వాటిలో ఆధునిక యాజమాన్య పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అన్ని విధాలుగా సహకరిస్తోందని, ఈ శిక్షణల్లో నేర్చుకున్న పద్ధతులను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నైరా కాలేజ్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ పి.సీతారాం, ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, ఉద్యాన శాఖ అధికారులు అవంతి, సచివాలయ సిబ్బంది వసంత, ఇతర సిబ్బంది, సంస్థ సిబ్బంది, మన్యం సహజ ఎఫ్‌పీవో సీఈఓ బి.శంకరరావు పాల్గొన్నారు.

## సుడిదోమ నివారణకు అవగాహన సదస్సు



సరుబుజ్జిలి, అక్టోబర్ 18 ప్రధాతవార్త

మండలంలో గల రొట్టవలస రైతు సేవా కేంద్రం పరిధిలో గల గ్రామాలలో శనివారం రైతులకు వరి పంటలో సుడి దోమ ఉధృతికి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామాలలోనూ వరి పంటలో సుమారుగా 30 నుండి 40 శాతం వరకు సుడి మరియు తెల్ల దోమ ఉద్రిక్తంగా ఉండడంతో అవగాహన లేక వరి పైరుకు దపాల వారీగా నివారణ మందులు పిచికారి చేయడంతో ఆహార ధాన్యాలు విష పూరితమవుతాయని అలాగే ఎండలు మెండుగా ఉండటంతో సుడిదోమ అభివృద్ధి చెందుతుందని దాని నివారణకు ఏ ఏ మందులు ఎంత పిచికారి చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రాజశేఖర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.